ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 10.11.2024 | సంపుటి : 11 సంచిక : 119 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## దేశంలో సమానత్వం ఉందట!

పితృస్వామ్యం లేదట
కేంద్రమంత్రి
నిర్మల కొత్త భాష్యం

బెంగళూరు(జనంసాక్షి):మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పితృస్వామ్యం మహిళ ఎదుగుదలను అడ్డుకుంటే ఇందిరా గాంధీ

మిగతా 2లో..



## యుద్ధాన్ని ఆపేందుకు కృషి చేస్తా..

పాలస్తీనా అధ్యక్షుడితో ఫోన్లో ట్రంప్ చర్చలు..!
జెలెన్‌స్కీతో సైతం భేటి
ఉక్రెయిన్‌లో ఉద్రిక్తతల తగ్గింపునకు హామీ

న్యూయార్(జనంసాక్షి): హమాస్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో గాజాలో అనేక మంది

# మోదీ.. అబద్ధాలు మానెయ్..

లేదంటే మేం వాస్తవాలు చెబుతూనే ఉంటాం..



తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలు చేశాం
ఆ వివరాలు కావాలంటే అందించేందుకు సిద్ధం

- గ్యారంటీలపై నిజాలు చెప్పేందుకే ఇక్కడికి వచ్చా..
- కాంగ్రెస్‌ది మాటంటే మాటే..
- మా హామీలపై ప్రధానిది అసత్యప్రచారం
- సామాజిక న్యాయం కోసం తెలంగాణలో కులగణన
- నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మోదీ మేలు చేయాలని చూశారు
- దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం
- ఆ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

ముంబై(జనంసాక్షి): మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం రేవంత్‌రెడ్డి ముంబయి వెళ్లారు. అక్కడి పీసీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణాలు మాఫీ చేశాం. 22 లక్షల మంది రైతులకు రూ.17,829 కోట్లు రుణ మాఫీ చేశాం. ఇందుకు సంబంధించి వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధం.తెలంగాణలో 10 నెలల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెబుతున్నారు. ఆయన అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని

మిగతా 2లో..

## నేడు పాలమూరులో సీఎం రేవంత్ పర్యటన

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వార్త 2లో

## 14 నుంచి ప్రజా విజయోత్సవాలు

నెహ్రూ జయంతి రోజున ప్రారంభం.. సోనియా జన్మదినం రోజున ముగింపు
డిసెంబర్ 9 వరకు ఊరూరా ఘనంగా నిర్వహణ
వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం
ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన
విధివిధానాల రూపకల్పనకు డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ భేటి



హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏడాదిగా చేసిన పనులను ప్రలజకు వివరించాలని నిర్ణయించారు. ప్రజా విజయోత్సవాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మిగతా 2లో..

## నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద తెలంగాణ,ఏపీ అధికారుల వాగ్వాదం

- కుడి కాలువ వాటర్ లెవల్స్ రీడింగ్ విషయంలో గొడవ
- ఇరు రాష్ట్రాల అధికారులకు సర్దిచెప్పిన కేఆర్ఎంబీ 2లో





## 'దళితబంధు' రసాభాస

3లో

లబ్ధిదారులతో కలిసి కౌశిక్‌రెడ్డి రాస్తారోకో
ఆందోళన ఉద్రిక్తం.. తోపులాటలో ఎమ్మెల్యేకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు

## అగ్నిపథ్‌పై అసత్య ప్రచారం చేస్తున్నారు

కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా 2లో

## సంపూర్ణ రుణమాఫీ చేసి తీరుతాం

ఎవరూ అధైర్యపడొద్దు : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి): రైతులు అధైర్యపడొద్దని, పంటలకు మద్దతు ధర ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ ఆఖరిలోపు పెండింగ్‌లో ఉన్న రూ.13 వేల కోట్ల రుణ మాఫీ చేస్తామన్నారు.రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. డిసెంబర్‌లో గ్రూప్-1 అభ్యర్థులకు నియామకపత్రాలు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని మంత్రి గుర్తు చేశారు.

మిగతా 2లో..

## భాజపా బీసీ వ్యతిరేక పార్టీ

- కుల గణనపై మీ వైఖరేంటి?
- దేశవ్యాప్తంగా ప్రక్రియ చేపట్టండి
- మంత్రి పొన్నం డిమాండ్



హైదరాబాద్(జనంసాక్షి):కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కుల గణనకు బీజేపీ అనుకూలమా కాదా అన్నది ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే

మిగతా 2లో..

## మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తాం

తెలంగాణ ప్రజలు కోరుటుంటున్నదీ ఇదే..
ఏం కోల్పోయారో వారికి ఇప్పుడు తెలిసొచ్చింది
అరెస్టులు చేస్తామంటే కుదరదు
పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సీఎం కేసీఆర్

గజ్వేల్(జనంసాక్షి): ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు.

మిగతా 2లో..



## బీజేపీ,ఆర్ఎస్ఎస్‌లతో రాజ్యాంగం ఖూనీ

దేశంలో సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది
రిజర్వేషన్లపై 50శాతం పరిమితిని ఎత్తివేస్తాం
జేఎంఎం నేతృత్వంలోని కూటమిని మళ్లీ ఆశీర్వదించండి
ఝార్ఖండ్‌లో ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ



రాంచీ(జనంసాక్షి): బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కానీ కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు రాజ్యాంగాన్ని రక్షిస్తూనే ఉంటాయని తెలిపారు. ప్రేమ, ఐక్యతతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించే ఇండియా కూటమి, ప్రజలను విభజించేవారితో యుద్ధం చేస్తోందని అన్నారు. ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పుర్‌లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో బీజేపీపై రాహుల్ తీవ్ర విమర్శలు గుప్పించారు."జేఎంఎం నేతృత్వంలోని కూటమిని మళ్లీ ఆశీర్వదించండి. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు నిరంతరం కృషి చేస్తాయి. దేశంలో సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకవైపు ఇండియా కూటమి, మరోవైపు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉన్నాయి. ఇండియా కూటమి ప్రేమ, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తుంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ దేశంలో హింస, కోపం, దురహంకారం, ద్వేషాన్ని పెంచుతాయి. ఝార్ఖండ్ ఎన్నికల్లో గెలిచిన వెంటనే, ఇండియా బ్లాక్ ప్రతినెలా మహిళల బ్యాంకు ఖాతాలోకి రూ.2,500 బదిలీ చేస్తుంది. బీజేపీ సర్కార్ ప్రస్తుతం బిలియనీర్లకు ఇస్తున్న డబ్బును, ఇకపై మహిళల ఖాతాల్లోకి జమ చేయాలని ఇండియా

మిగతా 10లో..



## ఆర్థిక ఇబ్బందులతో చేనేత దంపతుల ఆత్మహత్య

అనాథలైన ముగ్గురు పిల్లలు
రాజన్నసిరిసిల్ల జిల్లా వెంకంపేట్‌లో విషాదం 2లో

## తెలంగాణ ప్రాజెక్టుల్లో భారీగా అవినీతి

మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌లకు సీఎం రేవంత్ అండదలం
కౌశిక్ రెడ్డిపై దాడి అమానుషం
పోలీసుల తీరును తప్పుపట్టిన కేటీఆర్

2లో



## ముఖ్యమంత్రివి అన్ని అబద్ధాలే

మహారాష్ట్రలో ఆయన అసత్యాలు ప్రచారం చేస్తున్నారు
తక్షణమే విద్యా కమిషన్‌ను రద్దు చేయాలి: కేంద్ర మంత్రి బండి

కరీంనగర్ బ్యూరో, (జనంసాక్షి) :తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీల అమలు, రుణమాఫీ, 6 గ్యారంటీలపై తెలంగాణలో ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించి సభ్య

మిగతా 2లో..

## 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకంత మక్కువ?

దేశమంతా ఒక్కటిగా ఉండడం ఆ పార్టీకి ఇష్టం లేదు
అధిష్టానంకు ఏటిఎంలుగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు
మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



ముంబై(జనంసాక్షి):ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడుతోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యాంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు

మిగతా 2లో..

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



బోధన్, నవంబర్ 9 (జనంసాక్షి) : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం బోధన్ పట్టణం ఆచన్ పల్లి ఒకటో వార్డులో, బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామాలలో ప్రారంభమైన సర్వేను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే విధంగా సర్వే తోడ్పడుతుందని అందువల్ల ప్రజలు తమ సమాచారాన్ని ఎలాంటి భేదాలు లేకుండా అధికారులకు అందించాలన్నారు. కులగణనతో పాటు ప్రజల ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడం, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలకు సర్వే ఎంతగానో దోహదపడుతుందన్నారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. ఆయన వెంట బోధన్ పట్టణ కమిటీ అధ్యక్షులు పాషా, తలారి నవీన్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంధ్యా దాము, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపి లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### జనగణనలో కుల, మతరహిత

# మానవులనూ పరిగణించాలి

- పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్

గద్వాల, నవంబర్ 9 (జనంసాక్షి) : జనగణనలో కుల, మత రహిత మానవులనూ గుర్తించాలని, వారిని పరిగణనలోకి తీసుకోవాలని పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు ప్రొ. జి.హరగోపాల్, కన్వీనర్ ఎం. రాఘవాచారి డిమాండ్ చేశారు. కులాలకు, మతాలకు, అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు జరుగుతున్న ఈ కాలంలో జరుగుతున్న జనగణన కూడా చాలా నాగరికంగా ఉండాలని, కులం లేని మతం లేని మానవీయ ప్రజాస్వామిక సమాజం కావాలని అలా తమను నమోదు చేసుకునే అవకాశం కావాలని కొందరు కోర్టులను కూడా ఆశ్రయిస్తున్నారని తెలిపారు. చైతన్యవంతులైన యువకులు, కులాలు, మతాల ప్రాంతాల, దేశాల ఎల్లలు చెరిపివేస్తు ప్రేమ వివాహాలు చేసుకుంటున్నారని, కులాన్ని, మతాన్ని సంకేతించే పేర్లను తొలగించుకుంటున్నారకని గుర్తు చేశారు. ప్రభుత్వాలు కూడా కులాంతర ప్రేమ వివాహాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా ప్రకటించి అమలు చేయటం, చట్టపరమైన రక్షణ కల్పిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కులం, మతం, ఆర్థికం, సామాజిక జీవన స్థితిగతుల పరిశీలనకు జనగణన చేయటాన్ని స్వాగతిస్తున్నాము. అయితే ఎవరు ఎంతో ఆ స్థాయిలో వనరుల కేటాయింపులకు అవకాశం కల్పించటానికి ఈ గణన ఉపయోగపడాలని ఆకాంక్షించారు. వ్యక్తుల కన్నా ఇలాంటి చైతన్యంలో ప్రభుత్వం కొంతమందు నిలవడం ద్వారా సమాజాన్ని అనాగరిక కట్టుబాట్ల నుండి ముందుకు నడిపించాలని, ఎప్పటికైనా భారత ప్రజలు కులాల మతాల అడ్డుగోడలు, హింసలేని నాగరికత వైపు ముందుకు సాగుతారని ప్రభుత్వాలు అనాగరిక దశను దాటే దానికి అడ్డంకి కాకూడదని డిమాండ్ చేస్తు జనగణనలో నో క్యాస్ట్ నోరిజీయన్ వివరాలు అదర్స్ కాలమ్ లోనైనా సేకరించాల కోరారు.

### కెసిఆర్ రైతుల సీఎం అయితే

# రేవంత్ రెడ్డి బూతుల సీఎం

- ఎక్కడైతే మూసిలో ఇల్లు కూలగొట్టావో అక్కడి నుంచే పాదయాత్ర చేద్దాం రా
- రేవంత్ రెడ్డికి హరీష్ సవాల్



మెదక్ బ్యూరో, నవంబర్ 9 (జనం సాక్షి) : కెసిఆర్ రైతుల సీఎం అయితే రేవంత్ రెడ్డి బూతుల సీఎం... 66 ఏండ్ల కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పుణ్యమే మూసి కాలుష్యమని, ఎక్కడైతే మూసిలో ఇల్లు కూలగొట్టావో అక్కడి నుంచే పాదయాత్ర చేద్దాం... రా.! అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సవాలు విసిరారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కొల్చారంలో శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు గర్జన జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ రైతులకు నీటి తీరువ లేకుండా చేసింది కేసీఆర్ అని, అందుకే కెసిఆర్ ని రైతుల సీఎం అని కొనియాడారు. తెలంగాణలో ముప్పై శాతం వడ్లు దళారుల పాలయ్యాయని, ప్రభుత్వం ధాన్యాన్ని కొనే పరిస్థితి లేదని రైతులు దళారులకు 1700లకు అమ్ముకుంటున్నారన్నారు. రూ.2300 మద్దతు ధర, రూ.500 బోనస్ కలిపి రూ.2800 రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కానీ రేవంత్ రెడ్డి చేతగాని ప్రభుత్వం వల్ల వెయ్యి రూపాయలు రైతు నష్టపోతున్నాడు. మిగిలిన వడ్లనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కొని రైతులకు సకాలంలో డబ్బులు ఇవ్వాలి. కచ్చితంగా రైతు భరోసా వానకాలం యాసంగి కలిపి 15000 రూపాయలు ఇవ్వాల్సిందేనని, ఇచ్చేదాకా బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందన్నారు. అన్ని హామీలు ఎగపెట్టి తెలంగాణ ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి రైతు రుణమాఫీ చేస్తానని మోసం చేసింది రేవంత్ రెడ్డి అని, ఏడుపాయల అమ్మవారి మీద ఒట్టు పెట్టి మెదక్ చర్చి మీద ఒట్టు పెట్టి రైతులనే కాదు దేవుళ్లను కూడా మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చినంక గ్యారెంటీకి బాండ్ పేపర్ కు విలువ లేకుండా పోయిందని అన్నారు. పంద్రాగస్టు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని సవాలు చేసి పూర్తి రుణమాఫీ చేయకుండా పారిపోయిండు రేవంత్ రెడ్డి అన్నారు. వాయిదాల మీద వాయిదాలు పెట్టి వాయిదాల ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారిందన్నారు. మూసిల ఇండ్లు కూలగొట్టింది ఎక్కడ, నువ్వు పాదయాత్ర చేసింది ఎక్కడ? అని ప్రశ్నించారు. ఎక్కడైతే మూసిలో ఇల్లు కూలగొట్టావు అక్కడ నుంచి పాదయాత్ర చేద్దాం రా రేవంత్ రెడ్డి అని సవాల్ విసిరారు. 66 ఏండ్ల కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పుణ్యమే మూసి కాలుష్యమన్నారు. 'కెసిఆర్ రెండుసార్లు రైతుబంధు ఇస్తున్నాడు మూడుసార్లు రైతుబంధు చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మూసి మురికి కంటే రేవంత్ రెడ్డి మాటలే ఎక్కువ కంపు అని ఘాటు విమర్శలు చేశారు.మాటలు కాదు చేతలు చేసి చూపించు రేవంత్ రెడ్డి. సినిమాలకు సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికెట్ ఇచ్చినట్టు. రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే రాజకీయాల్లో కూడా ఏ సర్టిఫికెట్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజకీయ నాయకులకు కూడా సెన్సార్ బోర్డు ఏర్పాటు చేసే పరిస్థితి వచ్చింది' అని అన్నారు. ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్యరావు, ఎమ్మెల్సీలు షేర్ సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

- ధాన్యం తీసుకోకుండా మిల్లర్లు ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



బోయిన్ పల్లి నవంబర్ 09(జనం సాక్షి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రం తో పాటు తడగొండ గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను ఆకస్మికంగా తనిఖీ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంల నుండి వెళ్ళిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అని రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి అని అన్నారు.కొనుగోలు కేంద్రాల నుంచి వెళ్లిన ధాన్యాన్ని తీసుకోకుండా మిల్లర్లు ఇబ్బంది పెడుతున్నారని మా దృష్టికి వచ్చింది అని ధాన్యం తీసుకోకుండా రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు అని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వెళ్లి న ధాన్యాన్ని మిల్లర్లు వెంట వెంటనే తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలి ధాన్యం కొనుగోలు నిర్వాహకులు కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని, ధాన్యం అమ్మిన రైతుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి రైతుల ఖాతాలో ధాన్యం డబ్బులు పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలనీ అధికారులకు సూచించారు.రైతులు వరి ధాన్యం కొనుగోలు సమస్యల మీద తెలిపిన ఇబ్బందుల గురించి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ జిల్లా డి. సి. ఓ లతో ఫోన్ లో మాట్లాడి రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా వారి ధాన్యం కొనుగోలు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు

# మహిళలు సైన్స్ రంగంలో రాణించినప్పుడే దేశ ప్రగతి సాధ్యం

- తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ప్రతిభాలక్ష్మి



హైదరాబాద్, నవంబర్ 9 (జనంసాక్షి) : మహిళలు సైన్స్ రంగంలో రాణించినప్పుడే దేశప్రగతి సాధ్యమని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ప్రతిభాలక్ష్మి అన్నారు. ప్రఖ్యాత సైంటిస్ట్ మేడం క్యూరీ జయంతి సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో విజ్ఞానదర్శిని నాయకురాలు శోభారాణి అధ్యక్షతన జరిగిన సదస్సుకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ ప్రతిభ లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. ముఖ్యంగా దేశంలో సైన్స్ పరిశోధనా రంగంలో మహిళల భాగస్వామ్యం 14 శాతం మాత్రమే ఉండడం విచారకరం. మహిళల భాగస్వామ్యం చాల పెరగాల్సిన అవసరం ఉంది. విద్యార్థినులు సైన్స్ ను ప్రేమించి పరిశోధన రంగంలో విజయాలు సాధించాలి. నేడు భారతదేశంలో మహిళా సైంటిస్టులు అనేక రంగాల్లో దూసుకుపోతున్నారు. అనేక పరిశోధనలతో తమ ప్రతిభ సామర్థ్యాలను రోజూ ప్రదర్శిస్తున్నారు. మహిళలు మూఢనమ్మకాలను వదిలి వైజ్ఞానిక దృక్పథం పెంపొందించు కున్నప్పుడు సమాజం ఉన్నత ప్రగతివైపు పయనిస్తుంది మానవ ప్రగతికి మూఢనమ్మకాలు ఆటంకంగా పరిణమించాయి. వాటిని వదిలి వైజ్ఞానిక మానవులుగా మనం ఎదగాలి అని అన్నారు. సదస్సులో ప్రధానవక్తగా పాల్గొన్న విజ్ఞాన దర్శిని అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ సైన్స్ రంగంలో కూడా మగాధిపత్యం కొనసాగడం విచారకరం అన్నారు నేటికీ ప్రపంచవ్యాప్తంగా పరిశోధన రంగాల్లో మహిళల సంఖ్య తక్కువగా ఉండడం ఆందోళనకరం. మహిళలు పరిమిత సంఖ్యలో ఉన్నా పరిశోధన రంగంలో అనేక అద్భుతాలు సాధించారు. అయినా వారి కృషికి తగిన గుర్తింపు రావడం లేదు. అందుకే భారతదేశంలోని మహిళా సైంటిస్టులు తమ కృషిని తామే చెప్పుకోవాలని లీలావతి డాటర్స్ పేరుతో 100 మందికి పైగా సైంటిస్టుల సైన్స్ విజయాలతో ఒక పుస్తకాన్ని కూడా ప్రచురించారు. విద్యార్థినిల్లో, యువతలో సైన్స్ పరిశోధనల పట్ల సైన్స్ రంగం పట్ల ఆసక్తి పెంపొందించేలా చేయడానికి మేడం క్యూరీ జన్మించిన నవంబర్ నెలను బాలిక సైన్స్ మాసోత్సవంగా విజ్ఞాన దర్శిని నిర్వహిస్తున్నది. బాలిక సైన్స్ మాసోత్సవంలో వుమెన్ ఇన్ సైన్స్ అనే అంశాలపై సదస్సులు, ఎగ్జిబిషన్లు, చర్చావేదికలు ఏర్పాటు చేస్తున్నది వీటిలో అమ్మాయిలు పాల్గొని సైన్స్ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే స్ఫూర్తిని పొంది ఎన్నెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. వుయ్ ఫర్ వుమెన్ సొసైటీ జాయింట్ సెక్రటరీ అశ్విని, తెలంగాణ మహిళా యునివర్సిటీ పీఆర్వో డాక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు విద్యార్థినిలు మాట్లాడుతూ సైన్స్ రంగంలో మహిళల ఆవశ్యకత గురించి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అనేక అంశాలను వివరించారు.

# నేడు రైతు విగ్రహ అవిష్కరణ

- మున్నూరు కాపులు తరలిరావాలి



ఖానాపూర్ రూరల్ 9 నవంబర్ (జనం సాక్షి): ఖానాపూర్ లో రైతు విగ్రహ అవిష్కరణ ఆదివారం నిర్వహిం చనున్నట్లు మున్నూరు కాపు తిమ్మాపూర్ అధ్యక్షుడు కడుకుంట్ల రవీందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం వద్ద రైతు విగ్రహ ఆవిష్కరణ కు ఎమ్ ఎల్ సి దండే విట్ఠల్, మాజీ మంత్రి జోగు రామన్న,రానున్నారు అని కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు బంధావులు అతి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బీసీ రాజన్న, ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేష్, కోశాధికారి సిరిపురం నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి దోనికేని దయానంద్,సంఘ ముఖ్య సలహాదారులు బక్క శెట్టి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్ మడిగెల గంగాధర్, కొక్కుల ప్రదీప్ , గోడపురం సందీప్, ఎడ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు రెండవ విడత ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- రాజకీయ పబ్బం గడుపుకోవడానికే కౌశిక్ రెడ్డి డ్రామాలు

హుజురాబాద్, నవంబర్ 9 ( జనం సాక్షి ) : తన రాజకీయ స్వలాభం కోసం దళితులను అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి డ్రామాలు చేస్తున్నాడని,ఎమ్మెల్యేగా అతను శనివారం ప్రవర్తించిన తీరు రాజకీయాల్లో దిగజారుడుతనానికి నిదర్శనమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దరఖాస్తు స్వీకరణతో పేరుతో పక్కా పథకం ప్రకారం డ్రామా ఆడాడని,రెండవ విడత దళిత బంధు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదని అన్నారు.దళిత బంధు రావడానికి ప్రభుత్వ పెద్దలతో ఇప్పటికే అనేకమార్లు సంప్రదింపులు చేశామని,దళితుల జోలికి వస్తే ఊరుకోమని తీవ్రంగా హెచ్చరించారు.భారాసా పార్టీ వారు నడుపుతున్న డ్రామా కంపెనీలో కౌశిక్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని,రెండేళ్ల పాటు ఎమ్మెల్సీ,విప్ గా అధికారంలో ఉండి దళిత బంధు ఎందుకు ఇవ్వలేదు అనే ప్రశ్నకు ఇప్పటికి సమాధానం లేదని అన్నారు.ఎమ్మెల్యే పదవిలో ఉన్న వ్యక్తి పోలీస్ అధికారుల పట్ల వ్యవహరించిన తీరు బాధాకరమని ఇలాంటి చిల్లర వేషాలు వేసి హుజురాబాద్ ప్రజల గౌరవాన్ని తగ్గిస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ సెల్ అట్రాసిటీ రాష్ట్రఇంఛార్జి తిప్పారపు సంపత్,కొలుగురి కిరణ్,సంధమల్ల బాబు, లావణ్య, పూదరి రేణుక,పర్లపల్లి నాగరాజు, సుంకరి రమేష్,ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్, లబ్ధిదారుల ఆందోళన

- 2 గంటల పాటు నెలకొన్న ఉద్రిక్తత
- పోలీసుల తోపులాటలో అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- చికిత్స కోసం ప్రభుత్వాస్పత్రికి తరలింపు
- ట్రాఫిక్‌కు అంతరాయం
- కౌశిక్ రెడ్డిని పరామర్శించిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



హుజురాబాద్, నవంబర్ 9 ( జనం సాక్షి ) : దళిత బంధు రెండో విడత వెంటనే విడుదల చేయాలంటూ, రెండో విడతకు సంబంధించి శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే ఇంటి వద్ద ఏర్పాటుచేసిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున దళితుల దళితుల కుటుంబాలు హాజరయ్యాయి. దరఖాస్తుల స్వీకరణ మొదలు పెట్టకముందే కొంతమంది దళితులు కౌశిక్ రెడ్డిని మీరు మా మా వెంట అంబేద్కర్ చౌరస్తాకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ధర్నా చేసి దరఖాస్తు స్వీకరణ చేస్తే బాగుంటుందని అన్నారు. దళితులను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి ప్రసంగం ప్రారంభించడంతో దళిత బందు కోసం మా వెంట ఉంటారా మాకోసం పోరాడుతారా లేదా అంటూ దళితులంతా ముక్తకంఠంతో కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రాణమైన ఇస్తా మీకోసం అని చెప్పారు. అనుకున్నదే తడువుగా దళితను అందరితో కలిసి ధర్నా కోసం చౌరస్తా వైపు కదిలారు. ఇంట్లోంచి బయటకు వస్తున్న కౌశిక్ రెడ్డిని పోలీసులు నిలువరించాలని చూసిన ఎంతకు వినకుండా వేల మందిని వెంట వేసుకొని అంబేద్కర్ చౌరస్తా కు కదిలాడు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం డప్పు కొడుతూ ధర్నాకు దిగారు. పోలీసులు ఎంత వారించినా దళితులు సైతం పోలీసులతో వాగ్వాదానికి దిగి తమకు రెండవేళ దళిత బంద్ వెంటనే అందించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ధర్నాకు దిగిన కౌశిక్ రెడ్డికి పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వానం జరిగింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా కౌశిక్ రెడ్డి వినకుండా ధర్నాకు దిగారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినా దళితులంతా అడ్డుగా నిలుచున్నారు. కొంతమంది పోలీసులు తీసుకువచ్చిన వాహనాలకు అడ్డం పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి కౌశిక్ రెడ్డిని నాటకీ అప్పటి నాటకీయ పరిణామాల మధ్య అరెస్ట్ చేశారు. అనంతరం కోపంతో రగిలిపోయిన దళితులంతా కలిసి ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చౌరస్తాలో బైటాయించారు. కౌశిక్ రెడ్డి వెంటనే విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళితులంతా కలిసి మా కోసం కొట్లాడే నాయకున్ని ఎలా అరెస్టు చేస్తారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సుమారు రెండు గంటల పాటు పోలీసులు ఎంత నెట్టేసిన తిరిగి ధర్నాకు దిగారు. ఒకవైపు పోలీసులు ధర్నా విరమింప చేస్తుంటే మరోవైపు మరికొంతమంది వచ్చి ధర్నాకు కూర్చున్నారు. ధర్నాకు దిగిన దళితులు ఎంతకు వినకపోవడంతో కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు హుజురాబాద్ జమ్మికుంట సిఐలు తిరుమల్ గౌడ్, వరగంటి రవి ధర్నా విరివింపజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, మొలుగు సృజన, పూర్ణచందర్, మారెపల్లి సుశీల తోపాటు దళిత సంఘాల నాయకులు దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు అస్వస్థత....

దళిత బంధు రెండో విడత విడుదల చేయాలంటూ ధర్నాకు దిగిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి పోలీసులకు మధ్య జరిగిన తోపులాటలో ఎమ్మెల్యే అస్వస్థతకు గురయ్యారు. తోపులాటలో అస్వస్థతకు గురైన ఎమ్మెల్యేను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు.

### ప్రాణం పోయినా దళితులకు అండగా ఉంటా

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

దళిత బంధు రెండో విడత విడుదల సందర్భంగా అస్వస్థతకు గురి అయిన అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తనపై ఎన్ని కేసులు పెట్టిన చివరకు తన ప్రాణం పోయినా దళితులకు అండగా ఉంటానని ఆయన అన్నారు. దళిత బంధు రెండో విడత విడుదల చేసే వరకు ఊరుకునేది లేదని అన్నారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దళిత కుటుంబాలకు ఒక్క కుటుంబానికి 12 లక్షలు ఇస్తానని చెప్పారని, వెంటనే ప్రతి దళితునికి 12 లక్షలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని రెండో విడత దళిత బంధు బాధితులందరికీ కెసిఆర్ వారి అకౌంట్లో వేసిన పదిలక్షలను ఫ్రిజింగ్ ఎత్తివేసి వారికి ఇవ్వాలని అన్నారు. దళిత బందు ఇవ్వకుంటే ఇంతకంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తోపులాటలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అస్వస్థతకు గురై ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీష్ కుమార్, సుంకె రవి శంకర్ హుటాహుటిన హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి వచ్చారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం దగ్గరుండి కరీంనగర్ అపోలో ఆస్పత్రికి తరలించారు.

## పోలీసుల అదుపులో కౌశిక్ రెడ్డి

కరీంనగర్, నవంబర్ 9 (జనంసాక్షి) : కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. హుజూరాబాద్ నియోజక వర్గంలో దళిత బంధు రెండో విడత రాని వాళ్లు తనకు దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దరఖాస్తు ఇవ్వడానికి వచ్చిన వారితో కలిసి స్థానిక అంబేద్కర్ చౌరస్తాకు బయలుదేరిన కౌశిక్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ధర్నాకు కౌశిక్ రెడ్డి యత్నించారు. ఈ క్రమంలో పోలీసులు, దళితుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. చివరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇందుకు నిరసనగా వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారిపై దళిత కుటుంబాలు బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

# వ్యాధి నిరోధక టీకాలు.. బంగారు బాల్యానికి పునాదులు..!

అమ్మ చేతి గోరు ముద్ద రుచి మరువక ముందే, బుగ్గ మీద నాన్న పెట్టిన ముద్దు తడి ఆరక ముందే... మొగ్గలోనే రాలిపోయే చిన్నారి సుమాలను రక్షించడం మన తక్షణ కర్తవ్యం. శిశువు పుట్టినప్పటి నుంచి ఐదేండ్ల వయస్సు లోపల వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల వ్యాధుల బారిన పడటం, మరణించడం కూడా జరుగుతుంది. ఎక్కువగా టీకాల ద్వారా నివారించదగ్గ వ్యాధుల నుంచి శిశుమరణాలు సంభవిస్తున్నాయి. పుట్టిన ప్రతి శిశువుకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు సంపూర్ణంగా, క్రమం తప్పకుండా ఇప్పించడం ద్వారా ప్రాణాంతక వ్యాధులైన క్షయ (టిబి), పోలియో, కామెర్లు (హెపటైటిస్-బి), కంఠ సర్పి (డిఫ్తీరియా), కోరింత దగ్గు, ధనుర్వాతం, హిమోఫిల్లస్ ఇన్ఫ్లుఎంజా-బి, మెదడు వాపు, న్యూమోనియా, తట్టు (మీజిల్స్), రూబెల్లా, రోటా వైరస్ నీళ్ళ విరేచనాలు (డయేరియా) మొదలైన 12 రకాల వ్యాధుల నుంచి చిన్నారులను టీకాలు వేయించడం ద్వారా కాపాడుకోవచ్చు. కానీ తల్లిదండ్రుల అశ్రద్ధ, అవగాహన లేని కారణంగా తమ పిల్లలకు క్రమం తప్పకుండా సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించక పోవడం వల్ల శిశు మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అందువల్ల సకాలంలో టీకాలు వేయడం ద్వారా వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత మరియు అంటువ్యాధుల వ్యాప్తి నివారించి, సమాజాన్ని రోగాల నుంచి రక్షించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గంగా ఇమ్యునైజేషన్ గురించి ఆరోగ్య అవగాహన పెంచడానికి ప్రతీ ఏటా నవంబర్ 10వ తేదీన ప్రపంచ రోగ నిరోధక దినోత్సవం (వరల్డ్ ఇమ్యునైజేషన్ డే) నిర్వహించుకుంటాము.

**ఆరోగ్యకర ప్రపంచ పయనానికి అద్భుతమైన మార్గం ఇమ్యునైజేషన్ :** ఆరోగ్య శాఖ అందించే అన్ని సేవలలో టీకాలిచ్చే కార్యక్రమానికి (ఇమ్యునైజేషన్) ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉన్నది. నేడు ప్రపంచంలో లభ్యమయ్యే అన్ని ఆరోగ్య సేవలలో ఇమ్యునైజేషన్ ఎంతో సురక్షితమైనదే కాకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రభావము కలిగిస్తుంది. వ్యాధి రాకముందే నివారించడం వల్ల డబ్బు అరికట్టడమే కాకుండా మరణము నుంచి కాపాడుకోవచ్చు. పటిష్టమైన ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థకు ఇమ్యునైజేషన్ ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత కార్యక్రమం. వ్యాధి లేని ఆరోగ్యవంతమైన బాల్యాన్ని ఇమ్యునైజేషన్ ప్రసాదిస్తుంది. చిన్నారులకు, వారి కుటుంబాలకు ప్రాణాంతకమైన వ్యాధుల నుండి రక్షణ అందిస్తుంది.

**వ్యాధి నిరోధక టీకాల ప్రాధాన్యత :** పుట్టిన శిశువు తల్లి నుంచి పొందిన సహజ ప్రతిరోధకాలు ఎక్కువ కాలం ఉండవు మరియు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఆ రోగనిరోధక శక్తి పెంపొందించు కోవడానికి మనం కొత్తగా ఏర్పరచే అదనపు రక్షణ వ్యవస్థనే ఇమ్యు నైజేషన్ (వ్యాధి నిరోధక టీకాకరణ) అంటారు. వైరస్‌లు మరియు బాక్టీరియా వల్ల కలిగే వ్యాధులకు శిశువు శరీరం యొక్క సహజ రోగనిరోధక ప్రతిస్పందనను పెంచడం ద్వారా ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో టీకాలు సమర్థవంతమైన సాధనం. ప్రపంచవ్యాప్తంగా వ్యాధి నిరోధక టీకాలు వ్యాధి వ్యాప్తి, శాశ్వత లేదా తాత్కాలిక వైకల్యం మరియు శిశు మరణాలను తగ్గించడం ద్వారా మన జనాభా యొక్క మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి దారితీశాయి. సరైన శాస్త్రీయ ఆధారాల ఆధారంగా వ్యాక్సిన్‌లు సురక్షితమైనవి మరియు ప్రభావవంతమైనవి అని నిరూపించబడినవి. పిల్లవాడు ఆరోగ్యంగా, చురుకుగా ఉన్నాడు, రోగ నిరోధక టీకాలు వేయించుకోవడం అవసరమా? అనే సందేహం కొందరిలో ఉండవచ్చు. కానీ శిశువులో వ్యాధి అభివృద్ధి చెందక ముందే వ్యాక్సినేషన్ (టీకాలిచ్చుట) వ్యాధి రాకుండా రక్షణ కవచాన్ని అందిస్తుంది. వ్యాధి తర్వాత టీకాలు వేయించు కోవడానికి వేచి ఉంటే, అంతలోపు జరిగే అనర్థం జరుగవచ్చు. చికిత్స కంటే నివారణ ఉత్తమం.

దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ఎంతో మంది ఏ.ఎన్.ఎం.లు మహోన్నతమైన సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రశంసనీయమైన పాత్ర నిర్వహిస్తున్నారు. మన దేశంలో 1950 సం.లో ఏడాదికి1000 మంది శిశువులు జన్మిస్తే వారిలో దాదాపు189 మంది శిశువులు వ్యాధులతో మరణించేవారు. కానీ శిశు మరణాల రేటు ప్రస్తుతం 25 కి తగ్గింది. రాష్ట్రంలో 2014 లో శిశుమరణాల రేటు 39 నుండి ప్రస్తుతం 21 కి తగ్గింది. దీనికి ముఖ్య కారణం వ్యాధి నిరోధకత టీకాల కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించడమే అని చెప్పవచ్చు.

**ప్రపంచ వ్యాధి నిరోధక టీకాల గత చరిత్ర:** వ్యాధి నిరోధక టీకాల సంప్రదాయం వేల సంవత్సరాల నాటిది. 11వ శతాబ్దానికి పూర్వం, చైనాలోని బౌద్ధ సన్యాసులు పాము కాటుకు రోగనిరోధక శక్తిని పొందడానికి పాము విషాన్ని తాగేవారు. ఎడ్వర్డ్ జెన్నర్ మొదటి మశూచి వ్యాక్సిన్ 1796లో అభివృద్ధి చేశాడు. ఎడ్వర్డ్ జెన్నర్ టీకా శాస్త్ర స్థాపకుడిగా పరిగణించబడ్డాడు. అతను 13 ఏళ్ల బాలుడికి వ్యాక్సినియా వైరస్ (కౌపాక్స్)తో టీకాలు వేయించి మశూచికి రోగనిరోధక శక్తిని ఎలా పొందాలో చూపించాడు. తరువాత మశూచి టీకా 18 - 19వ శతాబ్దాలలో ప్రపంచవ్యాప్తంగా



విస్తృతంగా ఉపయోగించబడింది. దీని ఫలితంగా 1979లో మశూచి విశ్వవ్యాప్తంగా నిర్మూలించబడింది.

1897లో, మరొక వైద్యుడు, లూయిస్ పాశ్చర్, కలరా వైరస్‌తో పనిచేసే, నిష్క్రియం చేయబడిన ఆంత్రాక్స్ వ్యాక్సిన్‌తో మానవులకు టీకాలు వేయగలిగాడు. ఫలితంగా కలరా టీకా అభివృద్ధి చేయబడింది. 20వ శతాబ్దంలో టీకా పరిశోధన మరియు అభివృద్ధి రంగంలో గొప్ప పెరుగుదల కనిపించింది. ఒకప్పుడు ప్రాణాంతకమయ్యే వ్యాధులకు చాలా మంది రోగనిరోధక శక్తిని పొందుతున్నారు. వ్యాధి నిరోధక టీకాలు ప్రపంచంలో ప్రతి సంవత్సరం 2.5 మిలియన్ల కంటే ఎక్కువ మరణాలను నివారిస్తున్నాయి. టీకాలు "మంద రోగనిరోధక శక్తిని"(హెర్డ్ ఇమ్యూనిటీ) కలిగిస్తాయి. అనగా మెజారిటీ వ్యక్తులకు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లయితే, వ్యాక్సిన్ తీసుకోని వ్యక్తికి వ్యాధి వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. ఎందుకంటే వ్యాధి వ్యాప్తి చెందదు. 2000 మరియు 2008 సంవత్సరాల మధ్య ప్రపంచవ్యాప్తంగా మీజిల్స్ కారణంగా మరణాలను 78% తగ్గించడంలో టీకాలు సహాయపడ్డాయి. 1988లో టీకా వేసినప్పటి నుంచి, బాక్టీరియల్ మెనింజైటిస్ వ్యాధి ప్రభావం 99% తగ్గింది. ఒకప్పుడు వేలాది మంది పిల్లలను చంపిన కొన్ని వ్యాధులు పూర్తిగా తొలగించబడ్డాయి.

భారత్‌లో టీకా వ్యవస్థ: భారతదేశం మొదటి సారి 1978 సం.లో విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంగా(EPI) ప్రారంభించింది. ఆ తరువాత సమాజమునకు అందించే టీకాల కవరేజ్ ని పెంచుటకు 1985లో సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంగా (UIP) మార్పు చేసింది. మన దేశంలో మశూచి (స్మాల్ పాక్స్) టీకాలు పకడ్బందీగా నిర్వహించి మశూచి వ్యాధి లేని భారత్‌గా WHO. ద్వారా గుర్తింపు తెచ్చుకున్నాం. భారత్ లో వ్యాక్సిన్‌ల ప్రభావం ఎంత గొప్పదో చెప్పడానికి పోలియో ఒక చక్కని ఉదాహరణ. పోలియో ఒకప్పుడు భారతదేశం యొక్క అత్యంత భయానక వ్యాధి. ఇది దేశవ్యాప్తంగా మరణాలు మరియు పక్షవాతం కలిగించింది. కానీ 1995 నుండి "ఉధృత పల్స్ పోలియో కార్యక్రమం (PPI)" ప్రారంభించబడింది. ఊరూర, వాడవాడలా, బడి, గుడి, పంట పొలాల వద్ద, బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లలో, వైద్య ఆరోగ్య సిబ్బంది, యితర శాఖల సిబ్బంది సహకారం, సమన్వయంతో ఎంతో శ్రమించి అంతటా గాలించి ఎవరినీ వదలకుండా ఐదేండ్ల వయస్సు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం ద్వారా 2011 సం. తర్వాత నుండి మన దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాకపోవటం మనందరికీ గర్వ కారణం.

**మిషన్ ఇంద్రధనుష్ :** భారత దేశం 25 డిసెంబర్ 2014 సం.లో రెండేళ్ల లోపు చిన్నారులకు మరియు గర్భిణీ స్త్రీలకు రొటీన్ ఇమ్యునైజేషన్ లో మొత్తమే టీకాలు వేయించుకోని లేదా కొన్ని తీసుకొని మరికొన్ని టీకాలు మధ్యలో వదిలేసిన పిల్లలను గుర్తించి, అర్హులైన చిన్నారులందరికీ తొంబై శాతానికి పైగా పూర్తి వ్యాధి నిరోధక టీకాలు అమలు పరిచే లక్ష్యంతో మిషన్ ఇంద్రధనుష్ టీకా కార్యక్రమం మన రాష్ట్రంలో ప్రారంభించబడింది.

**వ్యాధినిరోధక టీకాలు- వివరాలు :** శిశువు పుట్టినప్పుడు 24 గంటల లోపు బి.సి.జి.(టిబి నివారణకు), ఓపివి-0 డోస్ (పోలియో నివారణకు), హెపటైటిస్ బర్త్ డోస్ (కామెర్ల నివారణకు) టీకాలు వేయించుకోవాలి. 6 వారాలకు(1 1/2 నెలలు) ఓపివి-1(పోలియో నివారణకు), ఆర్.వి.వి.-1(తీవ్ర నీళ్ళవిరేచనాల నివారణకు), ఎఫ్.ఐ.పి.వి.-1 (పోలియో నివారణకు), పెంటా-1 (కంఠసర్పి,కోరింత దగ్గు, ధనుర్వాతం, కామెర్లు, మెదడువాపు & న్యూమోనియా నివారణకు),పి.సి. వి.-1 (న్యూమోనియా నివారణకు) టీకాలు వేయించుకోవాలి. 10 వారాలకు (2 1/2 నెలలు) ఓపివి-2 (పోలియో నివారణకు), ఆర్.వి.వి.-2 (తీవ్ర నీళ్ళవిరేచనాల నివారణకు), పెంటా-2 (కంఠసర్పి,కోరింత దగ్గు,ధనుర్వాతం,కామెర్లు, మెదడువాపు & న్యూమోనియా నివారణకు) టీకాలు వేయించుకోవాలి. 14వారాలకు (3 1/2 నెలలు) ఓపివి-3 (పోలియో నివారణకు), ఆర్.వి.వి.-3 (తీవ్ర నీళ్ళవిరేచనాల నివారణకు), ఎఫ్.ఐ.పి.వి.-2 (పోలియో నివారణకు), పెంటా-3 (కంఠసర్పి,కోరింత దగ్గు, ధనుర్వాతం, కామెర్లు, మెదడువాపు & న్యూమోనియా నివారణకు), పి.సి. వి.-2 (న్యూమోనియా నివారణకు) టీకాలు వేయించుకోవాలి. 9-12 నెలలకు యం.ఆర్.-1 (తట్టు,రూబెల్లా నివారణకు), జె.ఈ.-1 ( మెదడువాపు నివారణకు), ఎఫ్.ఐ.పి.వి.-3 (పోలియో నివారణకు), పి.సి. వి.-బి. (న్యూమోనియా నివారణకు) టీకాలు వేయించుకోవాలి. 16-24 నెలలకు యం.ఆర్.-2 (తట్టు, రూబెల్లా నివారణకు), జె.ఈ.-2 (మెదడు వాపు నివారణకు), ఓపివి-బూస్టర్ (పోలియో నివారణకు), డి.పి.టి.-1 (కంఠసర్పి,కోరింత దగ్గు,ధనుర్వాతం నివారణకు), 5-6సం.లకు డి.పి.టి.-2 (కంఠసర్పి,కోరింత దగ్గు,ధనుర్వాతం నివారణకు), 10సం.లకు మరియు 16 సం. లకు టి.డి.-1 & 2 (కంఠసర్పి, ధనుర్వాతం నివారణకు) టీకాలు వేయించుకోవాలి.

**టీకాలపై అపోహలు వద్దు, ఆరోగ్య అవగాహనే ముద్దు :** వ్యాధి నిరోధక టీకాలు 100 శాతం కవరేజ్ అయ్యేవిధంగా అమలు చేయడమే లక్ష్యంగా కృషిచేయాలి. టీకాల కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్లు, టీకాలు వేయించుటకు తల్లిదండ్రులు ఎందుకు నిరాకరిస్తున్నారో తెలుసుకొని కౌన్సిలింగ్ ఇవ్వాలి. టీకాలు పిల్లలకు ఎంత వరకు అందుతున్నాయో సమీక్ష నిర్వహించాలి. టీకాలపై మూఢ విశ్వాసాలు, ఆందోళనలు, అపోహలు, భయాలను తొలగించి ప్రజల్లో చైతన్యం పెంపొందేలా చర్యలు చేపట్టాలి. టీకాలు ఇచ్చుటలో విషయ పరిజ్ఞానం పెంచుటకు నైపుణ్యత పెంపొందించుటకు తరచుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి.

**తల్లిదండ్రులు గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయాలు:** బిడ్డకు సకాలంలో, సక్రమంగా అన్ని రకాల టీకాలు పూర్తిగా ఇప్పిస్తేనే, వ్యాధుల నుంచి పూర్తి రక్షణ కలుగుతుంది. కొద్దిపాటి జ్వరం, జలుబు,దగ్గు, నీళ్ళ విరేచనాలు వంటి చిన్న అనారోగ్యాలు ఉన్నా టీకాలు నిర్ణీత దినాన తప్పనిసరిగా ఇప్పించాలి. ఇచ్చిన టీకా ఏమిటి? ఏ వ్యాధి రాకుండా నివారిస్తుంది? తెలుసు కోవాలి. టీకాలు వేసిన తర్వాత జ్వరం, దద్దుర్లు, గడ్డకట్టడం లాంటి చిన్న చిన్న ఇబ్బందులు రావచ్చు. అలాంటప్పుడు ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలి. మళ్ళీ వ్యాక్సిన్ కోసం ఎప్పుడు, ఎక్కడికి రావాలో తెలుసుకోవాలి. టీకా కార్డును జాగ్రత్తగా భద్రపరిచి, తదుపరి సందర్శనలో తప్పక తీసుకు వెళ్ళాలి. వ్యాధినిరోధక టీకాలు బంగారు బాల్యానికి పునాదులని మరవొద్దు.



**నాశబోయిన నరసింహ (నాన)**
**కవి, రచయిత, ఆరోగ్య విస్తరణ అధికారి**
**8555010108**

# తెలుగు వైతాళికుడు సిపి బ్రౌన్

**తెలుగు సాహిత్యము ఇంత స్థాయిలో ఉన్నదంటే ఏ తెలుగు వాడి కృషినో కాదు. అది బ్రౌన్ గారి చలువనే. తెలుగులో లేఖా సాహిత్యాన్ని ఒక ప్రక్రియ గుర్తించుటకు మూలపురుషుడు బ్రౌన్.బ్రౌన్ ఆంగ్లేయుడు కానీ పుట్టింది ఇండియాలోనే. వివాహం మాత్రం చేసుకోలేదు. వీరి జీవితములోని కొన్ని విశేషాలను పరిశీలనగా చూద్దాం.**

**ఉద్యోగాలు :** 1817లో ఉద్యోగ నిమిత్తం భారతదేశానికీ వచ్చారు. 1820 లో కడప జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా, 1865 లో లండన్ విశ్వ విద్యాలయములలో తెలుగు ప్రొఫెసర్ గా పని చేశారు.

**ప్రత్యేకతలు :** సి. పి. బ్రౌన్ తెలుగులో అనేక గ్రంథాలను పరిష్కరించి వెలుగులోకి తెచ్చారు. వేమన కవిని తెలుగువారికి, ప్రపంచానికి పరిచయం చేశారు. తెలుగువారికి నిఘంటువుల రూపొందించడంలో మెలకువలు నేర్పించారు. శైవ వాఙ్మయాన్ని వెలుగులోకి తెచ్చింది వీరే. తెలుగులో గ్రంథ పరిష్కారానికి మార్గదర్శి కూడా సిపి బ్రౌన్ నే. జానపద గేయ సాహిత్యాన్నీ సేకరించిన మొట్టమొదటి వ్యక్తి గా గుర్తించవచ్చు. ద్విపద సేవను పై అభిమానాన్ని ప్రకటించాడు బసవ పురాణాన్ని సంక్షిప్త రూపంలో ఆంగ్లంలోకి అనువదించారు. సి.పి.బ్రౌన్ వీరు కుమార రాముని కథ బొబ్బిలి కథ కామమ్మ కథ పల్నాటి వీరగాథలు కాటంరాజు కథలను సేకరించారు.జానపద వీర గాథ " పెద్ద బొబ్బిలి రాజు " కథను సేకరించారు. దీనిలోనే తొలిసారిగా " వీర " పదాన్నీ ఉపయోగించాడు.బ్రౌన్ గ్రంథ పరిష్కరణ ముద్రణలలో నూతన విధానాలను ప్రవేశపెట్టాడు. బ్రౌన్ పరిష్కరించి ప్రకటించిన ముఖ్య గ్రంథాలు వసు చరిత్ర (1844), మను చరిత్ర (1851), దశావతార చరిత్ర, పంచతంత్రం, శుక సప్తతి, విజయ విలాసం, పల్నాటి వీర చరిత్ర.సి.పి.బ్రౌన్ తొలి తెలుగు శబ్దకోశమును పరిష్కరించి ప్రచురించారు.13 ద్విపద కావ్యాలను పరిష్కరింప చేసి,25 ద్విపదలకు కాగితపు ప్రతులనీ రాయించాడు.అంతేకాకుండా 84 శతకాలను సేకరించి పరిష్కరించాడు.బ్రౌన్ ముద్రించిన గ్రంథాల్లో శతకాలే అధికంగా ఉన్నాయి.కలువాయి చెన్నై కృష్ణ శతకం, చౌడప్ప శతకం, కాళహస్తి లింగ శతకం,బళిర కరివేల్పు శతకం, కోదండ రామ శతకాలను బ్రౌన్ 1832లో పరిష్కరించి అచ్చు వేయించారు. సుమతి,భాస్కర శతకాలకు వ్యాఖ్య రాయించాడు.బ్రౌన్ తెలుగు అక్షరాల ఆకారాన్ని అచ్చుల్లో కొన్ని మార్పులు చేశాడు. ధ్వనులకు కొత్తగుర్తులు కల్పించాడు. అర్ధానుస్వారాలు, శకటరేఫాలు తెలుగులో నిరుపయోగమనీ అభిప్రాయపడ్డారు.బ్రౌన్ వ్యాకరణ రచనల్లో వ్యవహారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు.

**రచనలు :** వేమన పద్యాలు (ఆంగ్లం -1829),తెలుగు వ్యాకరణం (1840), ఇంగ్లీష్ తెలుగు నిఘంటువు (1853), తెలుగు ఇంగ్లీష్ నిఘంటువు,మిశ్రభాష నిఘంటువు(1854), ఆంధ్ర ఆంధ్ర గీర్వాణచంధం (1827), కర్ణాటిక్ క్రోనాలజీ (1863), మీరాశీ స్వామ్యం, రాజుల యుద్ధములు (1853), తెలుగు బైబిల్, ఏ గ్రామర్ ఆఫ్ తెలుగు లాంగ్వేజెస్ (1840), తాతాచారి కథలు(1855), వసు చరిత్ర టీకా (1844) బైబిల్ కథల తెలుగు అనువాదం, ఆంధ్ర శబ్ద చింతామణి ఆంగ్ల అనువాదం (1825), జిల్లా నిఘంటువు (1825), వైజయంతి విలాస వ్యాఖ్యానం (1849), బ్రౌన్ స్వీయ చరిత్ర (ఆంగ్లం - 1863)

**రచన విశేషాలు :** పాల్కురికి సోమన బసవ పురాణాన్ని సిపి బ్రౌన్ " అద్భుత కథల సంకలనం" గా పేర్కొన్నారు. బసవ పురాణములోని పదాలకు తన నిఘంటువుల్లో స్థానం కల్పించారు. తొలిసారిగా జానపద సాహిత్య గొప్పదనాన్ని గుర్తించిన ఆంగ్లేయుడు. తెలుగు జానపద గేయాలకు వీరే ఆద్యుడు. బ్రౌన్ సేకరించి భద్రపరిచిన పల్నాటి వీర చక్రమును పింగళి లక్ష్మీకాంతం, అవసరాల సూర్యారావులు పరిష్కరించి వారి సంపాదకత్వములోనే 1961లో ప్రచురించారు. జానపద సాహిత్య గొప్పదనాన్ని గుర్తించి " Asiatic journal" వ్యాసములో ప్రచురించారు.1842లో "హరిశ్చంద్రనలో పాఖ్యానాన్ని" ముద్రించాడు.సి.పి.బ్రౌన్ 1841లో "నల చరిత్ర" ను ప్రచురించాడు.సింహాసనం ద్వాత్రింశక కథాసారాన్ని 43 పుటల్లో ఆంగ్లంలోకి సంగ్రహం చేశారు.ఉర్దూ సాహిత్యములోని వ్యంగ్య రచయితగా ప్రసిద్ధి చెందిన సౌదా(1713-80) రచనలను సేకరించి పరిష్కరించారు.బ్రహ్మాండ పురాణములోని లలితోపాఖ్యానాన్ని లాటిన్ భాషలో అనువదించాడు.




సంస్కృతములోని తాంత్రిక సాహిత్యము బ్రౌన్ ఆకర్షించింది.వీరశైవుల ఆచార వ్యవహారాల పట్ల బసవేశ్వరుని పట్ల బ్రౌన్ శ్రద్ధ చూపాడు. బసవేశ్వరుని గొప్పదనాన్ని వర్ణించే బసవపురాణాన్ని కుదించి ఇంగ్లీషులోకి అనువదించాడు." రాజుల యుద్ధాలు " అనే " అనంతపురం జిల్లా చరిత్ర " ను ఇంగ్లీషులోకి తర్జుమా చేసి 1853లో ప్రచురించాడు. కట్టమంచి " ముసలమ్మ మరణం " రచన ఇతివృత్తం ఇందులోనిదే. వీరి విస్తర రత్నాకరం (1852) రచన క్రైస్తవ ధర్మాన్ని బోధించే పద్య కావ్యం.

**బ్రౌన్ సేవలు :** కడప ప్రాంతంలో గ్రంథాలయాన్ని స్థాపించారు.దాదాపుగా రెండు వేల వేమన పద్యాలను సేకరించారు.పాశ్చత్యులు తెలుగు నేర్చుకోవడానికి సరళమైన తెలుగు వ్యాకరణాన్ని రచించారు. మాతృభాష కన్నా మిన్నగా తెలుగును ప్రేమించి జూలూరు అప్పయ్య పంతులు,అద్వైత బ్రహ్మ శాస్త్రి వంటి పండితులకు సొంత ఖర్చులతో జీతం ఇచ్చి రాతపత్రులు రాయించారు. మనుచరిత్ర, వసుచరిత్ర రచనల వ్యాఖ్యానాలను మొట్ట మొదటిసారిగా జూలూరు అప్పయ్య శాస్త్రి పంతులు వ్యాఖ్యానాలతో ప్రచురింపజేశాడు.పోతన భాగవతం శుద్ధ ప్రతి అచ్చు కావడానికి ప్రధానకారకులు బ్రౌన్ నే. అలాగే వీరి వలననే కళాపూర్ణోదయం, పల్నాటి వీర చరిత్ర,పంచతంత్రం వంటి గ్రంథాలు ముద్రణకు నోచుకున్నాయి. వైదిక సాహిత్యాన్ని బ్రాహ్మణ, వీర శైవుల సాహిత్యంగా విభజించారు. ప్రచురణకర్తగా ప్రసిద్ధుడైన వావిలాల రామస్వామి వారి గ్రంథ ప్రచురణలో బ్రౌన్ సహకారం ఎంతో ఉంది.బ్రౌన్ ప్రభావం వల్లనే మద్రాస్ లోని వావిళ్ళ రామశా శాస్త్రి అండ్ సన్స్ వారు 1854 లో గ్రంథ ప్రచురణను ప్రారంభించారు.

1844లో వసు చరిత్ర, 1851 లో మనుచరిత్ర రచనలు ప్రచురించి జూలూరి అప్పయ్య శాస్త్రి చేత వ్యాఖ్యానాలు రాయించారు సిపి బ్రౌన్.కరువు సమయంలో ప్రజలకు సేవ చేసి ప్రశంసలు పొందారు.బ్రౌన్ కృషి వల్లనే మనుచరిత్ర, రాఘవ పాండవీయం,రంగనాథ రామాయణం,పండితారాధ్య చరిత్ర, దశావతార చరిత్ర వంటి కావ్యాలు ప్రబంధాలు అందుబాటులోకి వచ్చాయి.కళాపూర్ణోదయం, తారా శశాంక విజయం, విజయ విలాసం, కుచేలోపాఖ్యాలను ముద్రింపచేశాడు.

**ఇతర విశేషాలు :** బ్రౌన్ కొలువులో తొలి తెలుగు కథకుడు తాతాచారి అసలు పేరు నేలటూరు వెంకటాచలం. తాతాచారి చెప్పిన తెలుగుకథలు విని సి.పి.బ్రౌన్ " పాపులర్ తెలుగు టైల్స్ " అనే పుస్తకాన్ని 1855 లో ముద్రించారు.1916 లో " తాతాచారి కథలు " గిడుగు వెంకట అప్పారావు సంపాదకత్వంలో ద్వితీయ ముద్రణ, 1851లో బంగోరె సంపాదకత్వంలో తృతీయ ముద్రణ, 1974లో వావిళ్ళ సంపాదకత్వంలో నాలుగవ ముద్రణలు జరిగాయి.

బ్రౌన్‌కు కీర్తి తెచ్చినవి ఆయన సమకూర్చిన నిఘంటువులే. బ్రౌన్‌కు ముందు కాంబెల్, మారిన్,మామిడి వెంకయ్య వంటి వారు తెలుగులో నిఘంటువులు సమకూర్చారు.బ్రౌన్ నిఘంటువులు ఏమాత్రం సంస్కరించకుండా 1852 లో ప్రతిని 1966 లో యధాతథంగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ముద్రించడంలోనే నిఘంటువుల వైశిష్ట్యం తెలుస్తోంది. ఇంగ్లీష్- తెలుగు నిఘంటువులు కూర్చడములో బ్రౌన్ ముఖ్య ఉద్దేశం ఆంగ్ల సాహిత్యం మనవారికి అందుబాటులో రావాలి అనేది మిశ్రాభాషా నిఘంటువును 1854లో ముద్రించబడినది ఈ నిఘంటువు కూర్చోడంలో ప్రధాన ఉద్దేశం ముస్లిం పాలన వలన తెలుగులో చేరిన అన్య దేశాలను అర్థ వివరణలతో చూపడం.

**బ్రౌన్ గురించి ప్రశంసలు :** సరస్వతికి ప్రస్తుతమందు సి.పి. బ్రౌన్ ఒక్కరే నివాసస్థానంగా కనబడుతున్నారు అని అద్వైత బ్రహ్మ శాస్త్రి, నిలువ నీడ లేకుండా పోయిన తెలుగు సరస్వతిని తన బంగళాలో సాహిత్య పర్ణశాల ఏర్పరిచి వాగ్దేవిని ముత్తేదువల చేశాడనీ బంగోరె, సిపి బ్రౌన్ ని సన్నిధానం నరసింహ శర్మ " దేశమందునొక్కడు విదేశ జనుండు విశాల భావన " అని పొగిడారు.

**వీరిపై పరిశోధనలు :** సిపి బ్రౌన్ తెలుగు కావ్య సముద్ధరణ (1980)లో ఆర్.పద్మావతి, సిపి బ్రౌన్ చరిత్ర - జానమద్ది హనుమచ్ఛాస్త్రి, సిపి బ్రౌన్ సంతరించిన తాతాచార్య కథలు - బంగోరె, సి. పి.బ్రౌన్ చరిత్ర పుస్తకాన్ని జానమద్ది హనుమ శాస్త్రి ఆధ్వర్యంలో తెలుగు అకాడమీ మోనోగ్రాఫ్‌గా తీసుకువచ్చింది.బ్రౌన్ స్వీయ చరిత్రను 1963, మే నెల,భారతీ పత్రికలో ప్రకటించారు. దీనిని నిడదవోలు వెంకట్రావు తెలుగులోకి అనువదించారు. సి పి బ్రౌన్ పై ప్రత్యేక పరిశోధన చేసిన వారు కొత్తపల్లి వీరభద్రరావు.బ్రౌన్ స్మృతి చిహ్నముగా కడపలో ఆయన నివసించిన బంగళా స్థలాన్ని గ్రంథాలయముగా ప్రభుత్వం నిర్మించింది.అది 2006 నవంబర్ 10న " భాషా పరిశోధనా కేంద్రం"గా "యోగి వేమన విశ్వవిద్యాలయం" లో భాగమైంది.



**డా. ఐ. చిదానందం**
**చరవాణి - 8801444335**

# సినీ హీరోలకు ధంకీలు పైసల కోసమేనా?





**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
**9951865223**

బాలీవుడ్‌లో హీరోలకు పైసల కోసమే ధంకీలు( బెదిరింపులు) ఇస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది.మొన్నటిదాకా సల్మాన్ ఖాన్ అయితే, ఇప్పుడు తాజాగా షారుఖ్ ఖాన్ కు బెదిరింపులు వచ్చాయి. ఇద్దరిని డబ్బులు అడిగారు, షారుఖ్ ను 50 లక్షలు ఇవ్వకుంటే చంపేస్తామని అన్నారు.ప్రతి బర్త్ డే నాడు తన ముంబై లోని మన్నత్ ఇంటి బయటకు వచ్చి అభిమానులతో మాట్లాడే షారుఖ్ ఖాన్ ఈసారి బయటకు రాకుండా ఒక ఆడిటోరియం లో అభిమానుల పక్కా చెక్కింగ్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో కలిసి మాట్లాడారు. సల్మాన్ ఖాన్ మాదిరే షారుఖ్ కు కూడ గట్టి పోలీస్ బందోబస్తును, ఇంటి వద్ద, వ్యక్తిగతంగా ఏర్పాటు చేసారు.

**బాబా సిద్ధిఖీ హత్య సంకేతం ఏమిటి?**

సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్య ఏం సంకేతం ఇస్తుంది. ఆయన హత్య అనంతరం, డబ్బులు కావాలని,డబ్బులు డిమాండ్ చేస్తూ సల్మాన్ ఖాన్ ను చంపుతామని, రెండు కోట్లు, ఐదు కోట్లు ఇవ్వాలని వచ్చిన హెచ్చరికల్లో, ఆ హెచ్చరికలు చేసిన వారికి అసలు లారెన్స్ బిష్ణోయ్ కి లింకే లేదు, కొందరిని అరెస్ట్ చేసి విచారిస్తే వారు పూర్తిగా ఇతర ఆకతాయిలు అని తేలినట్లు చెబుతున్నారు. దేశంలో భారీగా పెరిగిన నిరుద్యోగం వల్ల యువత బతుకడానికి వేరే దారి లేక క్రిమినల్స్ గా మారుతున్నారు. 'సుపారీ' గ్యాంగులుగా తయారు అవుతున్నారు.ప్రముఖ సినిమా హీరోలు ముంబై లాంటి దేశ ఆర్థిక రాజధాని లో భయం భయం గా ఉండే పరిస్థితి వచ్చింది.కనీసం స్వేచ్ఛ గా తిరిగే పరిస్థితి లేదు! మాట్లాడే పరిస్థితి లేదు. ఒకరిని ఒకరు వారి కష్టకాలం లో సహకరించుకునే పరిస్థితి లేదు. సల్మాన్ ను టార్గెట్ చేసి జైలు లో ఉండి ఒక మాఫియా మాట్లాడుతాడు. చంపేస్తాము అంటాడు. ఎవరెవరో తాము జైల్లో ఉన్న లారెన్స్ గ్యాంగ్ కు సంబంధించిన వాళ్ళం అంటూ ప్రకటనలు చేస్తారు. అయినా కేంద్రం విషయం మీద ఏమీ మాట్లాడదు! కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఏమీ చెప్పరు, చర్యలు లేవు! జైల్లో ఉన్న వ్యక్తితో కనీసం విచారించే పనీ చేసినట్లు కనిపించడంలేదు.

**ముంబైలో మళ్ళీ గ్యాంగ్ వార్**

ముంబైలో, దేశంలో మాఫియా, క్రిమినల్ గ్యాంగ్లు మళ్ళీ లేచినవా! వారికి ఇంత రెచ్చిపోడానికి కారకులు ఎవరు?వారిని పెంచి పోషించేది ఎవరు? ఒక లారెన్స్ బిష్ణోయ్ మాత్రమే కాదు,అతని లాంటి వారెందరో ఇప్పుడు దేశంలో తయారు అయ్యారు. గ్యాంగ్‌లు కంట్రోల్ లో లేవు!గ్యాంగ్స్టర్ లు ఇప్పుడు వేలల్లో తయారు అయ్యారు.కరుడు గట్టిన క్రిమినల్స్, రాజకీయ నాయకులు, నిరుద్యోగ యువతను వాడుకుంటున్నారు. తాత్కాలిక యువత అవసరాల కోసం ఏమైనా చేయడానికి సిద్ధం అయిపోతున్న యువత సంఖ్య దేశంలో పెరిగిపోతున్నది. విషయం తెలిసినా, విషయం పైన అవగాహన ఉన్నా,తమ రాజకీయ పబ్బం గడుకోడానికి రాజకీయ నాయకులు వదిలేస్తున్నారు.ప్రభుత్వం చర్యలు కూడ, వారిని సంస్కరించడానికి ఉండడం లేదు.

**సన్మార్గం కోసం కృషి ఏది?**

యువతకు సన్మార్గం వైపు మళ్లిస్తే ఎక్కడ తమకు ఎసరు వస్తుందో!ఎక్కడ తమ కుర్చీ పడిపోతుందో నని కూడ నేతలు భావిస్తున్నారు. అందుకే దారి తప్పిన యువతకు కోకీన్, ఇతర డ్రగ్స్, గాంజ ఎడిక్ట్ గా మార్చుతున్నారు. కులం, మతం, మందిర్, మస్జీద్, చర్చ్, రాజకీయాల్లోకీ దింపి తమాషా చూస్తున్నారు. క్రిమినల్స్ గా ఎవరు? ఎందుకోసం మారుతున్నారు! క్రిమినల్స్ గా మారిన వారి కుటుంబం నేపథ్యం, వారి ఇంటికి వెళ్లి చూస్తే, ఆ కుటుంబాలతో మాట్లాడితే తెలుస్తుంది. ఇలాంటి కుటుంబాలలో బుక్కెడు బువ్వ కూడ సరిగా లభించే పరిస్థితి ఉండదు. తమ ప్రయోజనాల కోసం నాయకులు యువత ను చెడగొడుతున్నారు. వారి భవిష్యత్తు తో ఆడుకుంటున్నారు. సల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్ ఇలా ఎవరిని బెదిరించిన వారి బ్యాగ్రౌండ్ చూస్తే మనకు కనిపించేది, మన దేశం పరిపాలకుల వైఫల్య ఫలితమే మనకు తొంగి చూస్తే కనిపిస్తుంది. అయితే అలా యువత జీవితంలో తొంగి చూసే సమయం, వారి కుటుంబాల ఘోష తెలుసుకునే, వినే ఓపిక మన నాయకులకు లేదు! నేతల్లో మార్పు వచ్చే దాకా పరిస్థితి, దేశంలో క్రైమ్స్ ఇలాగే ఉంటాయి. ఒక లారెన్స్ పోతే, మరో లారెన్స్ పుడుతాడు.

## రేపటి ఆశ

రాజకీయం
వ్యాపారం నేడు
నిస్వార్థ సేవ నాడు
నేతపతనం

స్వచ్ఛత నూరు శాతం
వ్యా పారంలో
నిజాయితీ నాడు

అంతా కల్తీ సరుకు
అవనీతి సంపాదనే
ముఖ్యం నేడు

కల్లకపటం లేని
కలుపుకోలుతనం
అంతటా ఆనాడు
తెలిసిన తెలియనట్టి
పైనప్రేమలుజి
లోన కుతంత్రాల కుళ్లు నేడు

మనుష్యుల్లో దూరాలు పెరిగాయి
మానవత విలువలు తగ్గాయి
గతకాలం కంటె మంచి కాలం
కలలు కల్లలయ్యాయి
మంచి మాయ మయ్యింది
వంచన దగ్గరయ్యింది
రేపులో ఆశయాలను వెతుకుదాం
రేపులో మనీషిని వెతుకుదాం

**రేడియమ్**
**9291527757**



## ప్రభుత్వ పాఠశాలలను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి

### నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను

### రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (జనంసాక్షి):**

ప్రభుత్వ పాఠశాలలను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, ఉపాధ్యాయుల బోధన విధానం, భోజన వసతులు, పిల్లల ఎదుగుదలకు కావాల్సిన పోషక అహారం తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన వసతులను పరిశీలించారు. మరుగుదొడ్లు, తాగు నీరు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ తదితర సదుపాయాల కల్పన విషయాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, మంచి అలవాట్లు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. గడిచిన కాలాన్ని తిరిగి పొందలేమని, ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతస్థితికి చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు టీం వర్క్ అలవాటు చేయాలని ప్రధానోపాధ్యాయునికి సూచించారు. నేను మరొకసారి మీ పాఠశాలకు వస్తాను. నేను వచ్చినప్పుడు మీ అందరిలో నేను సూచించిన మార్పును చూడాలని తెలిపారు.



## కుల గణన పేరుతో ప్రభుత్వం కాలయాపన

### కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి

**మహేశ్వరం, నవంబర్ 9 (జనంసాక్షి)**

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ సిర్లా హిల్స్ కాలనీ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రతి ఇంటి నుండి నివాసితుల సమగ్ర కుటుంబ సమాచార సేకరణ నిమిత్తం కాలనీ పరిధిలోని ఒక ఇంటికి వెళ్లి పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, సానిటరీ ఇనస్పెక్టర్ నరసింహ, కృష్ణ .ఎన్యూమరేటర్ కవిత. కాలనీ వాసులు పాల్గొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కుల గణన పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని కుల గణనలో ఆస్తుల వివరాలు ఎందుకని ప్రభుత్వం కులగనన ఆ ఫాము నింపడానికి వచ్చిన ఎన్యుమారెటర్ ఇబ్బంది పడుతున్నారని ప్రజలకు ఏం చెప్పాలి ఏం అడగాలో తెలియక ప్రజలు ఏమి చెప్పాలో ఏమి చెప్పొద్దు అర్థంకాక సతమవుతమవుతున్నారని ప్రభుత్వం ఆరు గారెంటీలు ఉచితగా పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అది మర్చిపోవడానికి ఈ కులగరణ పేరు ముందుకు తీసుకొచ్చిందని తెలియజేశారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ఇచ్చేదాకా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని తెలియజేశారు.




## ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి

- **జలమండలి మేనేజర్ ఎండి. అమీరుద్దీన్**
- **ఇంకుడు గుంత ఏర్పాట్లపై అవగాహన కార్యక్రమం**
- **ప్రతి ఇంటికి ఇంకుడుగుంత తప్పనిసరి**

**కూకట్‌పల్లి నవంబర్ 09(జనంసాక్షి):**

నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, వర్షకాలంలో పడిన ప్రతీ నీటి చుక్కను వృథాకాకుండా అరికట్టాలి భూమిలో ఇంకే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని కూకట్ పల్లి సెక్షన్ జలమండలి మేనేజర్ ఎండి. అమీరుద్దీన్ అన్నారు. శనివారం జలమండలి అధికారుల సూచనల మేరకు కూకట్ పల్లి సెక్షన్ పరిధిలోని డివిజన్ 9లోని సబ్ డివిజన్ 1లోని పలు కాలనీలలో భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా గాంధీకి చెందిన స్వచ్ఛంద సంస్థలు సహకారంతో అవగాహన కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వర్షపు నీటిని భూమిలో ఇంకే విధంగా చూడాలని అన్నారు. దీని కోసం ప్రతి ఇంటిపై పడిన వర్షపు నీరు భూమిలో ఇంకే విధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసు కోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సుభాష్, జలమండలి ఉద్యోగులు రవీందర్ రెడ్డి, కుమార్, చింటూ, దుర్గేష్, పాషా తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం చేయూత


### రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్

**నారాయణఖేడ్ నవంబర్ 09 (జనం సాక్షి)**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారులను పట్టించుకోకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు చేయూతను అందిస్తోందని మత్స్య సహకార సంఘాల సమాఖ్య రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. శనివారం ఆయన నారాయణఖేడ్ వచ్చిన సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 6,153 మత్స్యకారసహకారసంఘాలు ఉండగా 40 లక్షల మంది సభ్యులుగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో 2018 నుంచి 2003 వరకు రాష్ట్రవ్యాప్తంగా 571 మంది బతిచెందగా ఒక్కరికి కూడా పరిహారం ఇవ్వలేదన్నారు. స్కీంల పేరిట స్కాంలతో ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టర్లకు కట్టబెట్టి 24 కోట్ల పైచిలుకు డబ్బులను అప్పటి మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ దోచుకున్నారని ఆరోపించారు. తొమ్మిదేళ్లుగా సమాఖ్యకు చైర్మన్‌ను నియమించలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేసరికి సమాఖ్య రూ.48.70 లక్షల లోటుతో ఉండేలా చేశారన్నారు. వారు జైలుకెళ్లడం ఖాయమన్నారు. ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఖేడ్ ప్రాంతంలోని మత్స్యకారులు అన్యాయానికి గురయ్యారన్నారు. అర్హులు సభ్యులుగా చేరడంతోపాటు మరిన్ని సంఘాలు, మహిళా మత్స్యకార సంఘాల ఏర్పాటుకు కషి చేస్తామన్నారు. ఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు మాజీద్, హన్మాండ్లు, సద్దాం, మాజీ సీడీసీ చైర్మన్ నర్సింహారెడ్డి, రాజేందర్ పాటిల్ పాల్గొన్నారు.

# హాని కలిగించే ఫ్యాక్టరీల అనుమతులను రద్దు చేయాలి

### అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 9 (జనంసాక్షి)**

ప్రజలకు హాని కలిగించే ఫ్యాక్టరీని తక్షణమే రద్దు చేయాలని భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు వారితోపాటు ఎమ్మెల్యే కూడా నిరసన వ్యక్తం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారు పరిధిలో ప్రజలకు ప్రజా జీవనానికి హాని కలిగించే ఇథనాల ఫ్యాక్టరీను నిర్మించే ఆలోచన ఉపసంహరించుకోవాలని, అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే విజయుడు, గద్వాల జిల్లా బిఆర్ఎస్వి కో- ఆర్డినేటర్ కురువ పల్లయ్య నిరసనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు పచ్చని పొలాలకు, ప్రజలకు ప్రాణానికి ఫ్యాక్టరీని తక్షణమే రద్దు చేయాలి. ఈ ఫ్యాక్టరీ నిర్మించడం వల్ల గాలి నీరు, ప్రజలు తినే ఆహారం కాలుషితం అవుతుందని, దీనివల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని, చుట్టుపక్కల గ్రామలలో రైతులు పండించే పచ్చని పైర్లు నల్ల రేగడి భూముల బీడులు బారి వ్యవసాయానికి పనికి రాకుండా పొలాలు పోతాయని ఆయన అన్నారు. స్థానికంగా ప్రజా సేకరణ ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామ శివారి పరిధిలో పరిశ్రమ యజమాన్యం ఫ్యాక్టరీని నిర్మించుటకు సరైనది కాదని కనీసం గ్రామపంచాయతీ అనుమతి కూడా లేకుండా నిర్మించడం సరి కాదని,పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి అనుకుని గత ప్రభుత్వం హయాంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి 156 ఎకరాలు ఉన్నదని ఆ భూమిలో దళితులంతా సాగులో ఉన్నారని పంటలు వేశారని ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందని అలాగే 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్న ధన్వాడ గ్రామం ముప్పుకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా పరిశ్రమకు సేకరించి భూమికి ఆనుకొని ఉన్నదని ఇలాంటి చోట ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను గమనించకుండా ప్రజా అభిప్రాయ సేకరణ లేకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు, రైతులకు ప్రజా జీవనానికి హాని కలిగించే పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం సరి కాదని, ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయాలి కానీ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నడుచుకోవడం సరి కాదని అన్నారు. అలంపూర్ నియోజకవర్గ ప్రజలని కాపాడుకోవడం నా బాధ్యత అని అలంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు వీరేష్, చిన్న ధన్వాడ నారాయణ, నసనూరు లక్ష్మన్న, పెద్ద ధన్వాడ జయరాం రెడ్డి, హనుమంత్ రెడ్డి, మోహన్ రావు, అలెగ్జాండర్, నాగరాజు, మాచర్ల శ్రీనివాసులు, పరమేష్, పెద్ద ధన్వాడ ఈరన్న గౌడ్, పరమేశ్వర్ గౌడ్ మొదలగు గ్రామ పెద్దలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీలు లేకుండా ఓటరు నమోదు చేపట్టాలి



### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**రంగారెడ్డి నవంబర్ 09 (జనంసాక్షి)**

ఓటరు జాబితాలోని తప్పులను గుర్తించి సవరించే ప్రక్రియ క్షుణ్ణంగా పరిశీలించాలని, చనిపోయిన వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని, నకిలీ లేకుండా ఓటరు నమోదు చేపట్టాలని కలెక్టర్ నారాయణ రెడ్డి బూతు లెవెల్ అధికారులకు సూచించారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 9,10 తేదీలలో యువతీ యువకులు ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవడానికి నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపును జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఏవైనా లోటు పాట్లు ఉంటే సవరించడం, ఓటరు జాబితాలో డూప్లికేషన్, చనిపోయిన వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని అన్నారు. నమోదు ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు జరగకుండ చేపట్టాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ నిర్వహణపై మాట్లాడుతూ 75 కాలములలో చేపట్టే సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఎన్యూమరేటర్లకు శిక్షణ సందర్భం గా ఇచ్చిన గైడ్లైన్స్ ఆధారంగా అర్థం చేసుకొని జాగ్రత్తగా సమగ్ర కుటుంబ సర్వే 75 కాలమ్లు ఫామ్ ను పూర్తి చేయాలని తెలిపారు. కంగారుగా, ఆందోళన చెందకుండా జాగ్రత్తగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సర్వే నిర్వహిస్తున్న సమయ ంలో ఎన్యూమరేటర్లకు ఏమైన సందేహాలు ఉంటే మీపై అధికారులను అడిగి సందేహాలను నివృత్తి చేసు కున్న తరువాత సర్వే ప్రక్రియను పూర్తి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ తహశీల్దార్ రవీందర్ దత్తా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మోడీ పాలనను బలపరిచిన దేశ ప్రజలు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్యాల ప్రదీప్ కుమార్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

దేశ ప్రజలు బిజెపి పార్టీని నమ్మి, ప్రధాని నరేంద్ర మోడీ పాలనను బలపరుస్తూ మూడవసారి మోదీని ప్రధానమంత్రిని చేశారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో అవినీతి, అరాచకాలు లేకుండా పోయిందనీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన బిజెపి సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అంత్యోదయ విధానం తీసుకురావాలని డాక్టర్ సమప్రసాద్ ముఖర్జీ దీన దయాలు ఉపాధ్యాయ జన సంఘం స్థాపించారనీ, వారి లక్ష్యాన్ని సాధించేందుకు భారతీయ జనతా పార్టీ అంత్యోదయ విధానాన్ని కొనసాగిస్తుందన్నారు. దేశంలో చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అంది అభివృద్ధి చెందినప్పుడే దేశం బాగుపడుతుందని వారి లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఒక ఆదివాసి మహిళకు భారత అత్యున్నత పదవి అయినా రాష్ట్రపతి పదవి ద్రౌపతి మురుముకు ఇచ్చి గౌరవించుకోవడం బిజెపికే సాధ్యమన్నారు. ఒక సామాన్య కుటుంబానికి చెందిన బిసి సామాజిక వర్గానికి చెందిన నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు దేశ ప్రధానిగా కొనసాగుతున్నారన్నారు. గతంలో దేశంలోనీ రాష్ట్రాలు కోటలుగా మార్చుకొని కుటుంబ పాలన చేసిందన్నారు. బిజెపిలో కుటుంబ పాలనకు తావు లేదన్నారు. రాష్ట్రాలను కోటలుగా చేసుకొని కాంగ్రెస్ అవినీతి పాలన అందించిందని, అవినీతి పాలన పోయి నరేంద్ర మోడీ నాయకత్వంలో స్వాతంత్ర భారతదేశం అఖండ భారత దేశంగా నిర్మితమవుతుందన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడిచే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి, పడాకుల బాలరాజు, బాల త్రిపుర సుందరి, జిల్లా ప్రధాన కార్య దర్శిలు ఎన్. రమేష్ కుమార్, కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్, రాపోతుల శ్రీనివాసులు, శేరి పాండురంగారెడ్డి, ఏం బి బాలకృష్ణ, బురుజు రాజేందర్ రెడ్డి ,కృష్ణ వర్ధన్ రెడ్డి, సాహితీ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పాండురంగారెడ్డి, తిరుపతయ్య, కేతూరి బుడ్డన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది



### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్దూ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత పది సంవత్సరాలుగా విద్య వ్యవస్థకు తీవ్ర నష్టం జరిగిందని, ఉపాధ్యాయ నియామకాలు చేయకపోవడంతో పది సంవత్సరాల విలువైన కాలాన్ని విద్యార్థులు నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్యా వ్యవస్థ ను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 11 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ పునరుజ్జీవనం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక సంఖ్యలో పేద, మధ్యతరగతి విద్యార్థులే ఎక్కువగా చదువుకుంటారని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే అవకాశం కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుం దని కాబట్టి వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచు కుని వారు మంచి లక్ష్యాలను సాధించడానికి మీరు తర్ఫీదు ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతరం ఉర్దూ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఎమ్మెల్యే ఉర్దూ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమం లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఖాజా కుతుబుద్ధిన్, షకీల్ అహ్మద్, అన్సారి, మమ్మద్ నజాముద్దీన్, అబ్దుల్ సలాం ఖాన్, నీయాం సిద్ధికి, ఎయంఓ దుంకుడు శ్రీనివాస్, గట్టు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సహకరిస్తా

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

గౌడ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి సహకరిస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పురపాలక పరిధిలోని మయూరి నర్సరీ లో ఏర్పాటు చేసిన కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మన మహబూబ్ నగర్ లో కాటమయ్య దేవాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, చాలా సంతోషంగా ఉందన్నారు. దేవాలయాన్ని అద్భుతంగా నిర్మించుకొందామని, దేవాలయం ఏ ఒక్కరికో సంబంధించినది కాదని, ప్రజలందరికి సంబంధించినదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటి గడప నుంచి కూడా ఆ దేవాలయానికి వచ్చి పూజలు నిర్వహించాలనీ అప్పుడే దేవాలయానికి శక్తి పెరుగుతుందని, ప్రతిష్ట కూడా పెరుగుతుందన్నారు. కాటమయ్య మనందరిపై చల్లని చూపు చూడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ గౌడ సంఘం సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల మద్దతుకు ప్రభుత్వం చర్యలు

- **జిల్లాలో మొత్తం 3 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు**
- **పత్తి కొనుగోలు కేంద్రంతో సురక్షితమైన ధర**
- **నాగ్వార్‌లో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు**
- **వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**





**రాయికోడ్ నవంబర్ 9 (జనం సాక్షి)**

పత్తి రైతులకు తమ పంటకు కేంద్ర ప్రభుత్వం అందించే సురక్షితమైన ధర అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మండలంలోని నాగ్వార్ గ్రామంలో ఎస్.బి.ఎఫ్ కాటన్ కార్పొరేషన్ నందు పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, ఎస్బిఐ పత్తి మిల్లు యజమాని బాబా జానీమియా తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సంగారెడ్డి జిల్లాలో మొత్తం 3 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతోందనీ ఈ సంవత్సరం పత్తి దిగుబడి బాగా రావడం, సకాలంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. పత్తి రైతులకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం విస్తృతమైన చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు తమ పత్తిని మంచి ధరకు విక్రయించుకోవాలని సూచించారు. రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు పత్తిని బాగా ఆరబెట్టుకోవాలని సూచించారు. ఆరబెట్టడం ద్వారా పత్తి తూకం కచ్చితంగా ఉండి మంచి ధర అందే అవకాశం లభిస్తుందన్నారు. తేమ శాతం 8 నుండి 12 లోపు వుండే విధంగా చూసుకోవాలని రైతులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ఈ సంవత్సరం వ త్తి రకాలకు అనుగుణంగా,మేలు రకం పత్తి: రూ. 7521, మధ్య రకం పత్తి: రూ. 7471, మూడోవ రకం పత్తి: రూ. 7121 ధరలు ఉన్నాయని తెలిపారు. ఈ ధరలు మార్కెట్‌లో రైతులకు మంచి ఆదాయాన్ని అందించే అవకాశం కల్పిస్తాయని ప్రభుత్వం భావిస్తోందన్నారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావడం ద్వారా సురక్షితమైన ధరలను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పత్తి కొనుగోలు కేంద్రం నందు రైతులకు అవసరమైన సౌకర్యాలు, ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా), వ్యవసాయ, మార్కెట్, రవాణా శాఖ అధికారులందరూ సహకరించేందుకు సిద్ధంగా ఉంటారని మంత్రి స్పష్టం చేశారు. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ పత్తి కొనుగోలు కేంద్రం ను రైతులు వినియోగించుకోవాలని కోరారు. అంతకుముందు ఎస్బీఎఫ్ నూతన పత్తి మిల్లును ప్రారంభించారు. వ్యవసాయ శాఖ ఏడిఏ ఏవోలతోపాటు పలువురు సిబ్బంది మంత్రికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కేదార్నాథ్ పాటిల్, రామ్ రెడ్డి, ఎం యేసయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, నాయకులు జ్ఞానేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీ విట్టల్, ఆర్ కృష్ణ,మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఆర్‌డిఓ రామిరెడ్డి, మార్కెట్ కమిటీ సెక్రటరీ రవికుమార్, సిసిఐ అధికారి రాజారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్, ఎంపీడీవో షరీఫ్, పిఎసిఎ చైర్మన్ నాగిశెట్టి, నాగభూషణం, ఏడిఏ సత్యానారాయణ, ఏవో సారిక, ఏఈఓలు శివకుమార్, మమత, మల్లేష్, ఇతర సంబంధిత అధికారులు పలువురు ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వద్దు

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 9(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ ఆదేశాలు, సూచనల ప్రకారం నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని రాంనగర్ కాలనీ, 22వ వార్డులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్యుమరేటర్ పాత్ర పోషించి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామంలో ఇంటింటి కుటుంబ సర్వే, కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియకు మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ నరసింహ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 4500 హౌస్ హెూల్డ్స్ ఉన్నాయని, వాటికీ అనుగుణంగా, 3400 ఎన్యూమరేటర్ బ్లాక్లుగా ఏర్పాటు చేసి ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందన్నారు. రిజర్వ్‌డ్ ఎన్యూమరేటర్లను కూడా సిద్ధంచేయడం జరిగిందన్నారు. ఈ సర్వే రెండు వారాలలో పూర్తి చేసే విధంగా పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించడానికి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, మండల ప్రత్యేకాధికారి ఖాసీం బేగ్, ఆర్డీ ఓ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక సర్వేతో అట్టడుగు వర్గాల అభివృద్ధి

## మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 9 (జనం సాక్షి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సర్వేతో అట్టడుగు వర్గాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారంజిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణం లోని విద్యానగర్ కాలనీ, వార్డు నెం 32 లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ లో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్ నమోదు చేశారు. సర్వే ప్రక్రియలో విద్యానగర్‌లో గల ఇంటి నుండి మంత్రి స్వయంగా తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయడం ద్వారా ప్రజలకు సర్వే యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, ఈ సర్వే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర సమాచారాన్ని సేకరించడానికి, ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని సమీకరించడానికి మేలైన అవకాశం అని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను సక్రమంగా, సమగ్రంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి అసలు పరిస్థితులను అర్థం చేసుకోవడంలో సహాయ పడుతుందని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారంతో ప్రభుత్వ విధానాల రూపకల్పన, కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం సులభం అవుతుందని అన్నారు. ఈ సర్వేలో ప్రజలందరూ పాల్గొని పూర్తి సమాచారం అందించాలని సూచించారు. సర్వే ద్వారా ప్రభుత్వం సమాజంలో వివిధ వర్గాల పరిస్థితులను బాగా అర్థం చేసుకోవడమే కాకుండా వారికి సరైన మద్దతు, అవకాశాలు అందించడం కూడా సాధ్యమవుతుందని వివరించారు. సర్వే ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించడం ద్వారా, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ,ఇతర సామాజిక సమస్యలను అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. సర్వేలో వివిధ వర్గాలకు చెందిన కుటుంబాల పూర్తి వివరాలను సేకరించడం జరుగుతుందని, సేకరించిన సమాచారంతో ప్రభుత్వం వారి అవసరాలకు తగిన విధంగా సహాయం చేయగలదని మంత్రి తెలిపారు. ప్రజల చురుకైన పాత్రతో, ప్రభుత్వం వారికి కావలసిన అవకాశాలను కల్పించగలగడం సాధ్యమవుతుందని, ప్రజల సహకారమే ప్రభుత్వానికి నిజమైన మార్గదర్శకం అని మంత్రి అన్నారు. సర్వే అధికారులను మంత్రి అభినందించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎన్యూమరేటర్, అధికారులు, తదితరులు సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

## కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 9 (జనం సాక్షి)** ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వర్తింపజేయాలనే సంకల్పంతో ఇంటింటి కుటుంబ సర్వే జరిపిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని, ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో యావత్తు దేశానికి స్ఫూర్తిగా నిలిచే మహెూన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను, ఎన్యూమరేటర్లకు ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియపై తన క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రణాళికా శాఖ చీఫ్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష జరిపారు. అనంతరం వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్‌లోని అంశాలపై ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని అన్నారు. సర్వేపై ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని అన్నారు. సమగ్ర సర్వే నిర్వహించడానికి ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, డిపిఓ సాయిబాబా, డిఆర్‌డిఓ జ్యోతి, పిడి మెప్మా గీత, డి జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్, జిల్లాసాంఘీక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా బిసి సంక్షేమాధికారి జగదీష్, ఆర్డీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నినాదమే చేర్యాల రెవెన్యూ డివిజన్

- జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్
- నాలుగు మండలాల జేఏసీ కమిటీలు ఎన్నిక




**చేర్యాల నవంబర్ 09 (జనంసాక్షి):** చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశం రాజకీయ పార్టీల నినాదం కాకుండా ప్రజల నినాదంగా మారినప్పుడే చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకు సాధ్యపడుతుందని కావున ఆ దిశలో జేఏసీలో ఉన్న అనుబంధ కమిటీలు తక్షణమే బాధ్యతలు చేపట్టి క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజల పక్షాన పని చేస్తూ రేపటి రోజుల్లో ప్రజలను ఉద్యమం వైపు నడిపిస్తూ రెవెన్యూ డివిజన్ సాధనకు ప్రతి ఒక్కరు జేఏసీ చైర్మన్‌తో పాటు గ్రామస్థాయిలో ఉన్నటువంటి అధ్యక్షుల నుండి అనుబంధ సంఘాల బాధ్యులు అందరు కలిస్తేనే తప్ప అది ప్రజల నినాదంగా మారదని, రాజకీయ పార్టీల నినాదం ప్రజల నినాదమై రానున్న రోజుల్లో ప్రజల దైనందిన జీవన విధానంగా మారాలని అన్నారు. ఆ దిశగా మండల కమిటీలను ప్రకటిస్తున్నామని తెలిపారు. ప్రకటించారు. చేర్యాల టౌన్ కన్వీనర్‌గా ఆడేపు నరేందర్, కో కన్వీనర్ కాటం సురేందర్, చెవిటి లింగం, పోలోజు కుమారస్వామి, చేర్యాల రూరల్ కమిటీ కన్వీనర్ గా నర్ర మహేందర్ రెడ్డి, కో కన్వీనర్ మంజ మల్లేశం, కొమురవెల్లి మండల కన్వీనర్‌గా చెరుకు రమణారెడ్డి, కో కన్వీనర్లుగా దండ్యాల లక్ష్మారెడ్డి, కుడిక్యాల బాల్ మోహన్, మద్దూరు మండల కన్వీనర్‌గా రామడుగు బాలరాజు, కో కన్వీనర్లుగా మోకు ఉదయ్ రెడ్డి, జంగిలి యాదగిరి, దూల్మిట్ట మండల కన్వీనర్ గా సుందరగిరి భాస్కర్, కోడెం యాదగిరి, వలబోజు నర్సింహా చారి, మహిళా జేఏసీ కన్వీనర్‌గా ఇర్రి ఉమా సురేష్ రెడ్డి, అసంఘటిత కార్మికుల జేఏసీ కన్వీనర్‌గా ముస్త్యాల గణేష్, కో కన్వీనర్‌గా ఒగ్గు తిరుపతి, కార్యాలయ కార్యదర్శిగా బండి శ్రీనివాస్ గౌడ్‌లను శనివారం అధికారికంగా ప్రకటించారు. ఈ సమావేశంలో డివిజన్ కో కన్వీనర్ తోకల ఉమారాణి, రాజకీయ పార్టీల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్తలు పుర్మ ఆగంరెడ్డి, అందే బీరయ్య, జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్, కార్యక్రమాల అమలు నిర్వహణ కమిటీ సమన్వయకర్త ఆది శ్రీనివాస్, పుర్మ సంజీవ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి బండి శ్రీనివాస్ గౌడ్, గంగరాజు యాదవ్ పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట మండలంలోని సింగారం గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. గ్రామంలోని ఓ ఇంటి వద్ద జరుగుతున్న సర్వేను ఆమె దగ్గరుండి పరిశీలించారు. కలెక్టర్ సమక్షంలోనే ఎన్యుమ రెటర్ సర్వే ఫారంలో కుటుంబసభ్యుల వివరాలను ఎన్యుమ రెటర్ నమోదు చేశాడు. సర్వే ఫారంలో ఏమైనా అనుమానాలు వస్తే నివృతి చేసుకుని పూర్తి వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక సర్వే ఫారం నింపే వరకు ఎంత సమయం పడుతుందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒక సర్వే ఫారం నింపి పూర్తి చేసేవరకు 20 నుంచి 30 నిముషాల సమయం పడుతుందని సర్వే సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వినోద్, సర్వే సిబ్బంది పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు, రాజు, అంగన్వాడి టీచర్ పద్మ, నవనీత, మల్లమ్మ పాల్గొన్నారు.



# దీగ్రస్‌లో ప్రచార హెూరు

## మాణిక్ రావు ఠాక్రే గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో నవంబర్ 09 (జనంసాక్షి)** మహారాష్ట్ర రాష్ట్రంలోని దీగ్రస్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎలక్షన్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది. శనివారం స్థానిక ఎంపీ సంజయ్ దేశ్ముక్, పవన్ జైస్వాలతో పాటు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిలు నియోజకవర్గంలోని నేర్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోందని మాణిక్ రావు ఠాక్రే విజయాన్ని ఎవరు ఆపలేరనీ వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి దీగ్రస్ నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని, అలయన్స్ పార్టీ అభ్యర్థి మాణిక్రావు ఠాక్రే అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అలయన్స్ పార్టీల పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు అడిగితే దాడి చేస్తారా..!



- బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఎక్కువ దళిత బంధు డబ్బులు ఇస్తామన్న హామీ ఏమైంది..?
- బాండ్లు రాసిచ్చి, ఆలయాల్లో కాంగ్రెస్ నేతలు చేసిన ప్రమాణాలు బూటకమేనా
- కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్ నవంబర్ 09 (జనంసాక్షి):** హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత కుటుంబాల కోసం రెండో విడత దళిత బంధు కోసం పోరాటం చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై, రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్ని, దౌర్జన్యంగా అరెస్టు చేయించడం తగదని, దళితుల పక్షాన పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడిని ఖండిస్తున్నట్లు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ పట్టణంలో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని శనివారం సాయంత్రం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ మాట్లాడుతూ ప్రజా పాలనలో పేద దళితుల పక్షాన పోరాడితే దాడి చేస్తారా అని ప్రశ్నించారు. దళిత బంధు నిధులు విడుదల చేయాలని దళితులు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని, దళితులపై దౌర్జన్యంగా దాడి చేసి అరెస్ట్ చేసిన కాంగ్రెస్ సర్కార్ తీరు సరైంది కాదన్నారు. దళిత బంధు ఇవ్వాలని ప్రజాస్వామ్య పద్ధతిలో అడగడం కూడా నేరమేనా, ఒక ఎమ్మెల్యేతో ఈ విధంగా ప్రవర్తించడం గ్రహనీయమన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలని, హుస్నాబాద్ నియోజకవర్గంలోని దళితులందరికీ రెండవ విడత దళిత బంధు డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఇస్తున్న 10 లక్షల కంటే ఎక్కువ మోతాదులో 15లక్షలు, 12లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలకు తెరలేపి ప్రజలను వంచించడానికి ఉత్తుత్తి బాండ్లను రాసిచ్చి, చివరకు దేవుడిని వదలకుండా కాంగ్రెస్ నాయకులు ఆలయాల్లో చేసిన ప్రమాణాలు బూటకమేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులపై ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా అని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు అమలు చేయటం చేతగాని రేవంత్ రెడ్డి సర్కార్.. అడిగిన వారిపై దాడులు చేసే సంస్కృతి మానుకోవాలన్నారు. ఇలాంటి తాటాకు చెప్పులకు బిఆర్ఎస్ పార్టీ భయపడబోదన్నారు. అరెస్టు చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజలు సమగ్ర సర్వేలో భాగస్వాములై అధికారులకు సహకరించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**మక్తల్ నవంబర్ 09 (జనంసాక్షి)** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ఈ నెల 9వ తేదీ నుండి ప్రతి ఇంటి యొక్క కుటుంబ సభ్యుల వివరాలు నియమింపబడిన 53 ఎన్యూమరేటర్స్‌తో సేకరించుట జరుగుతుంది. ప్రస్తుతం ఇట్టి సర్వే అనుసరించి మక్తల్ పట్టణంలోని 7వ వార్డులో నివాసముంటున్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నివాసంలో సర్వే నిర్వహించారు. ఇట్టి సమగ్ర సర్వేలో సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే పూర్తి సమాచారాన్ని ఇచ్చి అధికారులకు సహకరించారు. ప్రజలు సమగ్ర సర్వేలో భాగస్వాములై అధికారులకు పూర్తిస్థాయిలో సహకారం అందించి సమగ్ర సర్వేను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సర్వేలో ఏన్యూమరేటర్, సూపర్వైజర్స్, పురపాలక కమిషనర్ సమాచారాన్ని సేకరించారు. చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్ కుమార్ గుప్తా, ఏ. రవికుమార్, కావలి ఆంజనేయులు, నాగరాజ్, ఓబులేష్, ఫయాజ్, పెద్దింటి మల్లేష్, రాము, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను నమ్మొద్దు

## జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 9 (జనంసాక్షి)** జిల్లాలోని అన్ని గ్రామాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఉదయం నుండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా కొనసాగుతుందని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. రాజోలి మండలం పెద్దధన్వాడ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఈథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని అలంపూర్ శాసనసభ్యులు విజయుడుతో కలసి గ్రామ ప్రజలు నిరసన తెలుపుతున్నారని, ఇట్టి వార్తను పొరపాటున సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గ్రామంలో ప్రజలు అడ్డుకుంటున్నట్లు స్వతంత్ర వార్త టీవీలో ప్రసారం చేయడం పట్ల సంబంధిత రిపోర్టర్ ను అడగగా, వార్త పొరపాటున ప్రసరమైనట్లు తెలియజేయడం జరిగినదని, వచ్చిన ఇట్టి వార్తలో వాస్తవం లేదని, ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మకూడదని, అసత్య వార్తలు ప్రచురించరాదని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను నిర్వహించడం జరుగుతుందని, పొరపాట్లకు ఎలాంటి తావు లేకుండా ప్రణాళిక బద్ధంగా జిల్లాలో శనివారము ఉదయం నుండి అన్ని గ్రామాలలో సర్వే విజయవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ నిర్భయంగా పూర్తి సమాచారాన్ని ఇమ్యునరేటర్ లకు అందజేస్తూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో నవంబర్ 09 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి మున్సిపాలిటీ లోని ఇందిరా కాలనీ, రామ్ నగర్ కాలనీలలో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు వివరాలు సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీ లోని మొత్తం 170 ఈబీలలో సర్వే మొదలు పెట్టాలని సూచించారు. 14 మంది సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. మునిసిపల్ కమిషనర్ పూర్ణ చంద్ర, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి


## తహసీల్దార్ ఫర్వీన్ షేక్

**హత్నూర, నవంబర్ 9 (జనం సాక్షి)** వరి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని తహసీల్దార్ ఫర్వీన్ షేక్ అన్నారు. మండలంలోని సికింద్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులూ ఎదర్కోకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నాగుల్దేవ్ పల్లి, మంగాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న కుల గణన కార్యక్రమంలో పాల్గొని సర్వే సిబ్బంది పని తీరును పరిశీలించారు. సమగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రభాకర్,దూడి పోచయ్య, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇంటింటి సర్వే పారదర్శకంగా ఉండాలి

- సర్వేలో మంత్రులు, ఎమ్మెల్యేలను భాగస్వాములు చేయాలి
- సర్వే పని తీరుపై కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలి
- కుటుంబ వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశం





**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 9 (జనం సాక్షి):** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రక్రియ పై క్యాంపు కార్యాలయం నుండి సీఎస్ శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో కలిసి నిరంతర పర్యవేక్షణ చేయాలని ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి. వీడియో కాన్ఫెరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరే టర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులసమగ్ర సర్వే సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని, తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా వారిని ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడు తుందని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరే టర్లును, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్ల కు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచిం చారు. సర్వే కు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వే కు నియమించిన ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు, అంగన్ వాడి, కార్యదర్శులు, డిఆర్డీఓ సిబ్బంది మాత్రమే ఇంటింటికి వస్తారని, సర్వేపై ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు లింగ నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్,డిపిఓ జయసుధ, సిపిఓ అశోక్ మున్సిపల్ కమిషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ల నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- ఓటర్ లిస్టులో తప్పులుంటే మార్పులు చేర్పులు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 9 (జనం సాక్షి) :** రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో శివా రెడ్డి పేట్ గ్రామం నందు 133, 134 పోలింగ్ స్టేషన్ లను సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పక ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు ఓటరు లిస్ట్ లో మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఓ అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. ఓటర్‌గా నమోదుకు నేడు, రేపు బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జనవరి 1, 2025 నాటికి 18 సం.లు నిండిన ప్రతి అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం అని,ఓటర్ జాబితాలో తమ పేరు ఉందో ఓటర్ చెక్ చేసుకొని,ఓటర్ గా పే రు లేకుంటే ఫారం 6 ద్వారా పోలింగ్ బూత్ లో ఉన్న బి.ఎల్.ఓ దగ్గర నమోదు చేసుకోవాలని అన్నారు.పోలింగ్ బూత్ లలో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు .అన్ని పోలింగ్ బూత్ లలో ఫారం 6,7,8,8A దరఖాస్తులు బి.ఎల్.ఓ.ల దగ్గర అందు బాటు లోవుంటాయని అన్నారు. 18 సం.లు నిండిన వారు రెండు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు,నివాస,వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలని అన్నారు. ఆన్ లైన్ లో www.nvsp.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ఓటర్ నమోదు సమాచారం కొరకు 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసు కోవచ్చని ఆయన తెలిపారు.ఈ పోలింగ్ స్టేషన్ పరిది లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, లిస్ట్ లో ఏవైనా మార్పులు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సుధీర్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, బి ఎల్ ఓ లు స్వరూప, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



**చంపాపేట్ నవంబర్ 9 (జనం సాక్షి):** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని యాదిరెడ్డి గార్డెన్ ఎదురుగా చౌరస్తా వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు రాంగ్ రూట్ ట్రిబుల్ రైడింగ్ ఉల్లంఘన పై ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి ఆదేశం మేరకు సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహా నాయక్ హెచ్చరించారు. శనివారం వారు మాట్లాడుతూ, ఎన్నిసార్లు అవగాహన కల్పించిన వాహనదారులకు మార్పు రావడంలేదని, రాంగ్ రూట్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ వాహనాలపై 32 కేసులను నమోదు చేసి జరిమానాలను విధించినట్టు తెలిపారు. రోడ్డుపైనే ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సర్కిల్ వద్ద స్టాప్ లైన్ దాటితే రూపాయలు 100 ఫ్రీ లెఫ్ట్ బ్లాక్ చేస్తే రూపాయలు వేయి పాదచర్లకు అడ్డు కలిగించేలా వాహనాలు నిలిపితే రూపాయలు 600 ఫుట్పాలను ఆక్రమిస్తే భారి ఫైన్ విధిస్తున్న విషయం తెలిసిందే, రాంగ్ రూట్ ట్రిపుల్ డ్రైవింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. పోలీసులు ఎవరు లేరు కదా అని ఇష్టం సారంగా వాహనం నడిపితే ఎవరో చూడడం లేదని నిబంధనకు విరుద్ధంగా సిగ్నల్ జంప్ చేసిన సీసీ కెమెరాలో దృశ్యాలను బట్టి నిబంధనలు ఉల్లగించిన వారికి జరిమనలు తప్పవని టాపిక్ ఎస్ఐ వెంకటప్ప హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా నిబంధనల మేరకు వాహనాలను నడుపుతూ ట్రాఫిక్కు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్టయితే వాహన యజమానికి మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ. 2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. లైసెన్స్, ఎలిమెంట్, సీట్ బెల్ట్ ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను హెచ్చరించారు. బాలురు తల్లిదండ్రులతో పాటు వారికి వాహనాలు ఇచ్చి యజమానులను కౌన్సిలింగ్ హాజరు కావాల్సి ఉంటుందని సిఐ చెప్పారు. ఆ తర్వాత న్యాయస్థానం ముందు హాజరై జరిమానా కూడా చెల్లించాలన్నారు. తల్లిదండ్రులు యజమానులు ఎట్టి పరిస్థితులలో మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. దాడులు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక దాడి హత్య కేసు
# దోషులను కఠినంగా శిక్షించాలి

**ఐద్వా ఆధ్వర్యంలో నిరసన**



**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 9 (జనం సాక్షి):** జూనియర్ డాక్టర్ అభయ కేసులో సిబిఐ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని, జిల్లాలో మైనర్ బాలికలాపై జరిగిన హత్యచర కేసులో నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని నేడు (ఐద్వా, ఎస్ఎఫ్ఐ. కెవిపిఎస్. సిఐటియు. గిరిజన సంఘం)ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అనసూయ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య లు మాట్లాడుతూ దేశంలో జిల్లాలో మహిళలపై రోజు రోజుకు హత్యలు హత్య చేరాలు పెరిగిపోతున్నాయి. రాజ్యాంగంలో అనేక చట్టాలు ఉన్న అమలు చేయడంలో ఈ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయి. పోలీసు వ్యవస్థ కూడా సక్రమంగా పనిచేయడం లేదు. మహిళలపై దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దేశంలో రాష్ట్రంలో జిల్లాలో పోలీస్ వ్యవస్థ సక్రమంగా పని చేసి చట్టాలను సక్రమంగా అమలు చేయాలని, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేడు నిరసన సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు అమ్మాయిలపై అఘాయిత్యాలు అత్యాలు అత్యాచారాలు జరగకుండా ప్రజల్లో యువతలో ప్రతి కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాలకు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మహిళా సంఘం సునీత రేణుక, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, గిరిజన సంఘం సిఐటియు నాయకులు శ్రీను నాయక్ రేణుక రవీందర్ నవీన్ కుమార్ ఆలపల్లి తేజ మహిళలు లక్ష్మి నాగమణి యువకులు పాల్గొన్నారు



# మిస్టరీ వీడిన మహిళా హత్య కేసు

- బ్లాక్మెయిల్ చేస్తుందని ప్రియుడే హత్య చేసినట్లు నిర్ధారణ
- నిందితుడు ప్రవీణ్ రిమాండ్‌కు తరలింపు

**కుత్బుల్లాపూర్ నవంబర్ 9 (జనం సాక్షి) :** ఓ మాజీ ప్రియుడు తన ప్రియురాలు ను గొంతు నులిమి హత్య చేసిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి తెలిపిన వివరాల మేరకు రెండు నెలల క్రితం శారద (50) ను గుర్తుతెలియని దుండగులు హత్య చేసి ఆమె దగ్గర ఉన్న బంగారాన్ని దోసుకెళ్లారని కుమారుడు దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మహిళా మృతి కేసును చేదించేందుకు సుమారు 10 కిలోమీటర్ల మేర ఉన్న సిసి ఫుటేజ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. శారదాను హత్య చేసిన వ్యక్తి అదిలాబాద్ జిల్లాకు చెందిన ఏ ప్రవీణ్ అనే వ్యక్తిగా నిర్ధారించారు. నిందితుడు ప్రవీణ్ ను అదుపులోకి తీసుకొని విచారించగా శారదను తన హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. 10 సంవత్సరాల క్రితం ఇరువురు కి అక్రమ సంబంధం ఉండేదని ఆ సమయంలో శారద కొన్ని వీడియోలు ఫోటోలు సేకరించి అనంతరం ప్రవీణ్ను బ్లాక్మెయిల్ చేయడంతో మొదట రెండు లక్షలు చెల్లించాడు. తిరిగి మరల ఆమె బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించడంతో ఆమెను హత్య చేసేందుకు ప్రణాళిక వేసుకొని సెప్టెంబర్ 23 ఉట్నూరు నుండి మల్లంపేటలో ఉన్న ఆమె ప్లాట్ కు చేరుకున్నాడు. అనంతరం వీడియోలు, ఫోటోలు డిలీట్ చేయాలనుకోరుగా అందుకు ఆమె అంగీకరించలేదు. దీంతో ప్రవీణ్ శారద గొంతు నులిమి హత్య చేశాడు. ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని తీసుకొని పరారైనట్లు నిందితుడు ప్రవీణ్ పోలీసుల విచారణలో తెలిపాడు. అనంతరం నిందితుడిని జైలుకు తరలించినట్లు డిసిపి పేర్కొన్నారు.

# బాలికపై లైంగిక దాడి

**యువకుడు అరెస్ట్**

**చంపాపేట్ నవంబర్ 9 (జనంసాక్షి) :** బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగిక దాడికి పాల్పడ్డ యువకుడిని సైదాబాద్ పోలీసు లు అరెస్ట్ చేశారు. ఈ ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శంకర్ కథనం ప్రకారం... కాచిగూడ పార్థివాడ కు చెందిన యువకుడు (21) సైదాబాద్ సింగరేణికాలనీలో నివసించే సమీప బంధువుల ఇంటికి తరుచూ వస్తున్నాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో బాలిక పై అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. రెండు రోజులుగా బాలిక ముభావంగా ఉండటంతో కుటుంబ సభ్యులు అడగడంతో జరిగిన విషయం చెప్పింది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించి విచారణ చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

# మానవతా దృక్పథంతో సహకరించండి

**డ్రైనేజి ట్రంక్‌లైన్ భూసేకరణ సమస్యపై రైతులతో చర్చించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



**ఎల్‌బి నగర్ నవంబర్ 9(జనం సాక్షి ) :** బిఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లో కాలనీల డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్ గ్రామ రైతులతో తన కార్యాలయంలో ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సాగర్ కాంప్లెక్స్ నుండి వచ్చే వరద నీటిని కాప్రాయ్ చెరువులోకి రాకుండా గుర్రంగూడ ఫారెస్ట్ నుండి విపశ్యన ధ్యాన కేంద్రం మీదుగా దిగువన ఉన్న శ్రీ గాయత్రినగర్ పాపిరెడ్డి కాలనీ, క్రిస్టల్ విల్లాస్ మీదుగా ట్రంక్ లైన్ తీసుకెళ్లి మునగనూర్ మీదుగా అంబర్‌పేట్ శివారులో కలపాలని ఇరిగేషన్ శాఖచే ప్రణాళిక చేసింది. ఇందులో భాగంగా క్రిస్టల్ విల్లాస్ ఎదురుగా ఉన్న రైతుల పొలాల వరకు ట్రంక్ లైన్ పనులు పూర్తి చేయగా, అక్కడి నుండి దిగువకు పనులు చేయలంటే రైతుల పొలాలు అడ్డుగా రావడంతో ట్రంక్ లైన్ పనుల అర్థంతరంగా ఆగిపోయాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా అవసరాలు గుర్తించి 21కాలనీల డ్రైనేజీ సమస్య, ట్రంక్ లైన్ కోసం తమ పొలాల నుంచి కొంత స్థలం మానవతా దృక్పథంతో ఇవ్వాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, రైతులు జక్కిడి మోహన్‌రెడ్డి, జక్కిడి శేఖర్‌రెడ్డి, జక్కిడి సంజీవరెడ్డి, జక్కిడి లక్ష్మరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో సవరణలకు సదావకాశం

- క్యాంపెయిన్ ఏర్పాటుచేసిన బూత్‌లలో ఓటర్ సవరణలు సద్వినియోగం చేసుకోండి
- పలు బూత్‌ల వద్ద ఉప కమిషనర్ రవికుమార్ తనిఖీలు





**రాజేంద్రనగర్, నవంబర్ 9 (జనంసాక్షి)** ప్రతి సంవత్సరం లాగానే ఓటర్ జాబితాలో తప్పుల సవరణకు సరిదిద్దుకు నేందుకు 9,10వ తేదీల్లో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని రాజేంద్రనగర్ ఉప కమిషనర్ కె. రవికుమార్ పేర్కొన్నారు. శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని గణేష్ నగర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ 426,427,428, 363,367 రాజేంద్ర నగర్ ఎన్ఐఆర్డి ఏవీఎం స్కూల్ వద్ద 329, 330, 331 వద్ద జరుగుతున్న ఎన్రోల్మెంట్ క్యాంపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ మాట్లాడుతూ ఓటర్లు తమ పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు శని ఆదివారాల్లో నిర్వహిస్తున్న క్యాంపైను బూత్ లెవెల్ అధికారి ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంటారని, అలాగే జనవరి 1, 2025 సంవత్సరం నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవచ్చని క్లెయిం అండ్ అబ్జెక్షన్ అవకాశం ఈనెల 28 వరకు ఉంటుందని ఆయన తెలియజేశారు.

**కుటుంబ సర్వేను పరిశీలించిన రాజేంద్రనగర్ ఉప కమిషనర్**

కుటుంబ సర్వేకు రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలు సహకరించాలని, టి వద్దకు వచ్చి వివరాలు సేకరించి అధికారులకు సహకరించాలని ఉప కమిషనర్ కె. రవికుమార్ పేర్కొన్నారు. శనివారం ప్రేమావతిపేట, మైలార్‌దేవ్‌పల్లి వార్డు రాజేంద్ర నగర్ సర్కిల్‌లో జరుగుతున్న స్టిక్కరింగ్ ఇంటి జాబితా పనులను ఎన్యుమరేటర్ సువాసిని, నెం 014, సూపర్‌వైజర్ రాహుల్ రెడ్డి లతో సర్కిల్‌తో కలిసి ఉప కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసమే ప్రభుత్వం ఈ కుటుంబ సర్వే నిర్వహిస్తుందని ప్రజలందరూ ఎలాంటి అపోహలకు తావు లేకుండా వివరాలు ఇవ్వాలని ఆయన కోరారు.

# ప్రభుత్వం వెంటనే సర్పంచుల బకాయి బిల్లులు చెల్లించాలి

- పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే డిసెంబర్ నెలలో ఇందిరా పార్కు వద్ద నిరాహార దీక్ష
- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్




**కద్తాల్ నవంబర్ 09(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో 2019-2024 కాలవ్యవధిలో సర్పంచులు,గా కొన సాగి రాష్ట్రవ్యాప్తంగా బిల్లులు అందని సర్పంచులు శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పలువురు నేతలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సూచనలు ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు-మనబడి, పల్లెప్రగతి, గ్రామపంచాయతీల భవన నిర్మాణాలు, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ గ్రామ పంచాయతీ ప్రజలతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో మా వంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం నుండి మేము అధికారంలో ఉన్నప్పుడు గాని, మా పాలకమండలి గడువు ముగిసి పది నెలలు కావోస్తున్నాగాని ఇప్పటికీ మా యొక్క పెండింగ్ బిల్లులు అందగా 12,769 గ్రామపంచాయతీల సర్పంచుల యొక్క బాధలు వర్ణనాతీతం.పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందక గ్రామాలలో అస్తవ్యస్తమౌతున్న పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణకు హరితహారం అనే పేరుతో ప్రతిష్టాత్మకంగా నాటిన మొక్కలకు నీరు పోసే నాధుడు లేక మొక్కలు విలవిలలాడుతున్నాయి.గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల కు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారు.ఇట్టి విషయమై అధికారులకు, ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యం.దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీ లను అభివృద్ధి పరచడంలో భాగస్వామ్యులమైన మా సర్పంచుల ప్రధాన డిమాండ్లు తెలిపారు.

నవంబర్ నెల చివరి వరకు బిల్లులు చెల్లించకపోతే డిసెంబర్ నెలలో నిరాహార దీక్షకు సైతం వెనకాడమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్వంత్ రెడ్డి,వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి,మీడియా కోఆర్డినేటర్ శ్రీను నాయక్,మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలయ్య ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి,సర్పంచులు రాజేందర్ పాటిల్, పెద్దపల్లి సర్పంచ్ రమేష్,అడ్డాకుల సర్పంచ్ భీమన్న,సోప్ప ప్రకాష్,కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రారంభమైన కుల గణన





**మొయినాబాద్, నవంబర్ 9 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన గ్రామాల్లో అధికారులు ప్రారంభించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు కులగణన కోసం నియమించిన ఉద్యోగులు వారి వారి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వారి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆస్తి విలువలు, భూమి పాస్ పుస్తకాలుతో పాటు వాహనాలు, కార్లు, ఇతర వివరాలను సేకరిస్తు ఎన్యుమరేటర్లు కుల గణన పత్రంలో నిక్షిప్తం చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో కుల గణన చేస్తున్న ఉద్యోగులను కుటుంబ సభ్యులు పూర్తి వివరాలు చెప్పడానికి సందిక్త పడుతూ తడపడుతున్నారు. కుల గణన చేస్తున్న ఉద్యోగులు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారితో కలిసిపోయి ఇంట్లో కూర్చొని కుల గణనను మీకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలియజేస్తు ప్రభుత్వం సూచించిన పూర్తి వివరాలను సేకరిస్తు సమాధానాలను రాబడుతున్నారు. దీంతో గ్రామాల్లో మొదటి రోజు కుల గణన ప్రారంభంతో మండల పరిధిలోని చిన్నమంగళారంలో కుల గణన ప్రత్యేక అధికారి, మండల విద్యాధికారి వెంకటయ్య అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు.

కేతి రెడ్డిపల్లిలో పంచాయతీ కార్యదర్శి తారాబాయి కుల గణన నిర్వహణలో తోటి ఉద్యోగులతో కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి పూర్తి వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చిన్నమంగళారం శివకుమార్, కేతిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి తారాబాయి, అంగన్వాడీ టీచర్లు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# రైతులను విఫలం చేసిన రేవంత్ ప్రభుత్వం: కిషన్ రెడ్డి

● తెలంగాణలో ఏ సమస్య పరిష్కరించావని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్నావు..

**మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇచ్చారా**
**రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించారా..**
**గతంలో కెసిఆర్ కూడా రైతులను మభ్యపెట్టారు**
**కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 09(జనం సాక్షి):** తెలంగాణకు సంబంధించి ఏ సమస్య పరిష్కరించావని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు మాట్లాడుతున్నావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. భుదాన్ పోచంపల్లి మండలంలోని గోస్కొండ, రేవనపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం రోజున కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పరిశీలించి, రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తమ రక్తాన్ని చెమటగా మార్చి ఆరుగాలం కష్టపడి పంట పండించి కల్లాలకు తెస్తే, ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఈ ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవహరిస్తుందని అన్నారు. గతంలో కేసీఆర్ కూడా ఇదే విధంగా వ్యవహరించారని, సన్న బియ్యం, దొడ్డు బియ్యం అని అనేక రకాలుగా రైతులను మభ్య పెట్టారని, ఆయన ఎందుకు ఢిల్లీలో ధర్నా చేశారో కెసిఆర్ కి గాని ప్రజలకు గాని అర్థం కాలేదని అన్నారు. మూసి ప్రక్షాళన అని బోటులో షికారు చేస్తున్న రేవంత్ రెడ్డి, రెండు నెలలుగా రైతులు అనేక విధాలుగా అవస్థలు పడుతూ ధాన్యం వర్షానికి తడుస్తూ ఉంటే, వడ్లను పసిబిడ్డల్లాగా కాపాడుకున్న రైతులకు ఎంతకు కొంటారో, ఎంత తరుగు తీస్తారో తెలియనటువంటి ఒక అయోమయ పరిస్థితి నెలకొందని వడ్ల కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని కాంటాలకు వేయకపోవడం బాధాకరమని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ఇచ్చామని అబద్ధం చెప్తున్నారని, ఎవరికిచ్చారో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. పెళ్లి చేసుకుంటే ఆడపిల్లలకు తులం బంగారం రాలే, కొత్త పెన్షన్లు రాలే, పెన్షన్లు పెరగలే, కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు, పేదలకు ఇల్లు ఇవ్వలే గాని, బుల్డోజర్లు పెట్టి పేదల ఇల్లు కూలగొడుతున్నారని, ధాన్యం కొనుగోలులో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి భారం పడదని, ప్రతి రూపాయి కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ధనుంజయ, దాసరి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, చందం మహేంద్ర గుప్తా, భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేత జిల్లా కన్వీనర్ గంజి



బసవలింగం, టౌన్ ప్రెసిడెంట్ డబ్బికారి సాయిష్, మండల అధ్యక్షులు రాజు యాదవ్, నాయకులు సుర కంటి రంగారెడ్డి, చెరుకు వెంకటేశం, టౌన్ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, ఏల శ్రీనివాస్, నోముల గణేష్, రచ్చ సత్యనారాయణ, మేకల చొక్కా రెడ్డి, తండా రమేష్, సీత లక్ష్మణ్, ఒంటెద్దు సత్యం, గోదాస్ లింగస్వామి, శ్రీరామ్, లింగస్వామి, చిటుకుల అంబదాస్, వంగూరు సిద్దు, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ బడుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## నీలాద్రీశ్వరుని సన్నిధిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కార్తీక మాసం సందర్బంగా ప్రత్యేక పూజాకార్యక్రమంలు**

**పెనుబల్లి, నవంబర్ 9 (జనంసాక్షి):** పెనుబల్లి మండలం భవన్న పాలెం గ్రామ అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న నీలాద్రీ శ్వరునిదేవస్థానంలో శనివారంమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, కార్తీక మాసం సందర్బంగా మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎంఎల్ఎడాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు తోకలిసి నీలాద్రిశ్వరుడిని దర్శించు కున్నారు, ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, దయానంద్, మువ్వా విజయ బాబు స్వామి వారి అభిషేక పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు, కార్యక్రమం లో నీలాద్రి ఆలయ ఈ ఓ, నీలాద్రి ఆలయ చైర్మన్పకటి చిన్న నరసింహారావు, పెనుబల్లి మండల,సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా,యూత్‌కాంగ్రెస్‌నాయకులుతదితరులుపాల్గొన్నారు హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారు...

## అదే ఉత్సాహంతో సమగ్ర కుటుంబ సర్వే పూర్తి అయ్యేవరకు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 9 (జనంసాక్షి)** హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని అదే ఉత్సాహంతో సమగ్ర కుటుంబ సర్వే పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకుని వెళ్లారని, ఇదే రీతిలో సమగ్ర కుటుంబ సర్వేను కోరారు. జిల్లాలో ప్రాజెక్టడ్ హౌస్ హెల్డ్ 247356, ఉండగా ఇప్పుడు 255713 ఇండ్ల కు స్టిక్కర్ వేయడం జరిగిందన్నారు. ఈ సర్వే లో 178 మంది అధికారులను ఫీల్డ్ మీద ఉంచడం జరిగిందని . 1782 ఎన్నిమరేటర్లు సర్వే ప్రక్రియ లో ముమ్మరంగా పాల్గొనడం జరిగిందన్నారు . 10 మంది ఎన్యుమరేటర్‌కు ఒక సూపర్వైజర్ గా విధులు నిర్వహించారన్నారు. 178 మంది సూపర్వైజర్లు ఈ సర్వేలో పాల్గొన్నారు. ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఎన్యూమరేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని,విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి అనిత రామచంద్రన్

**సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన**

**చిట్యాల నవంబర్ 09 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు. చిట్యాల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు, తేమశాతం,తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని, సరైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని అధికారులని ఆదేశించారు. ఈ సందర్భంగా ధాన్యం ఎన్ని రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారని, తేమ శాతం ఎంత ఉంది అనే విషయాలను పలువురు రైతులను అడిగి తెలుసుకున్నారు.

**సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన :**
చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను పంచాయతీరాజ్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాలు పూర్తి చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్క విషయాన్ని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని పూరించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ఎన్యుమరేటర్ కి తోడుగా ఇంకొక అసిస్టెంట్ ఏర్పాటు చేసి నిర్దిష్ట సమయంలో పూర్తిచేసేలా చూడాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఎమ్మార్వో జీ కృష్ణ నాయక్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, ఆర్ఐ జానీ షరీఫ్, పిఏసిఎస్, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు సహకరించాలి

**తెల్లం, పొదెం**





**భద్రాచలం ,నవంబర్ 9 (జనంసాక్షి):** ప్రగతి పదం,సకల జనహితం,మన ప్రజా ప్రభుత్వం అనే నానుడితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ప్రజలందరూ సానుకూలంగా హాజరై తప్పక వారి వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కోరారు.

# సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు, సిబ్బంది. అంకిత భావంతో సర్వే పూర్తి చేయాలి**

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనితా రామచంద్రన్**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 9 (జనంసాక్షి) :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు, సిబ్బంది. అంకిత భావంతో సర్వే పూర్తి చేయాలని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనితా రామచంద్రన్ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని సంజీవ్ నగర్, వలిగొండ మండలంలోని మందాపురం లో సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే ప్రక్రియలు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందుకు వెళ్లాలన్నారు. సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వే పై ప్రజల్లో ఏమైనా సందేహాలుంటే తక్షణమే నివృత్తి చేయాలన్నారు. ఇచ్చిన ప్రొఫార్మా లో సమాచారాన్ని క్రోడీకరించాలన్నారు.ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని ఎన్యూమరేటర్ల ను ఆదేశించారు. సర్వే నిమిత్తం అధికారులుసందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని ప్రజలను ఆమె కోరారు. అనంతరం వలిగొండ మండలం లోని మందాపురం లో ఐ కె పి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరగాలని అధికారులకు సూచనలు చేశారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తల ఎత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగిందని, ఎన్ని ట్యాబ్ ఎంట్రీలు, పూర్తయ్యాయని, రిజిస్టర్లను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలును వేగవంత చేయాలని, సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. సంబంధిత అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షణ చేయాలన్నారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించి, సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే గోప్యంగా ఉంచబడుతుంది

● సులానగర్ లో ఇంటింటి సమగ్ర సర్వే పరిశీలనలో పలు సూచనలు చేసిన కలెక్టర్
● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**టేకులపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి):** ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రతి కుటుంబ యజమాని సమగ్ర సర్వేను గోప్యంగా ఉంచబడుతుందని, ప్రతి కుటుంబ సమాచారాన్ని స్పష్టమైన సమాచారాన్ని అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేలు విధులు నిర్వహిస్తున్న అధికారులకుపలు సూచనలు చేశారు.ప్రతి కుటుంబ సర్వేను స్పష్టమైన సమాచారాన్ని సేకరించాలని, సర్వే చేసిన ప్రతి ఇంటి గోడకు తప్పనిసరిగా స్టిక్కర్ అంటించాలని, ఫామ్ లో ఉన్న ప్రశ్నలకు సరిగ్గా ఎలాంటి తప్పులు లేకుండా నింపాలని సూచించారు.సర్వే నిర్వహించే అధికారులు ఇంటివారితో మర్యాదపూర్వకంగా పలకరించాలని, ఇంటింటి సమగ్ర సర్వే గురించి, ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని అవగాహన కల్పించాలని అన్నారు.సర్వే చేసిన ఫారాలను జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటాను ఇతరులకు తెలియపరచకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో జి రవీందర్రావు, ఎంపీ ఓ జక్కుల గణేష్ గాంధీ, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వేముల



**చిట్యాల సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** యాదాద్రి జిల్లా నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేటలో సింగిల్ విండో నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన వ్యవసాయ,జౌళి శాఖ నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్గమధ్యలో వెళుతూ చిట్యాల పాల కేంద్రంలో కాసేపు ఆగిన సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంత్రిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి గూర్చి చర్చించడం జరిగింది.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని త్వరితగతిన విక్రయించేలా చూడాలని కోరడంతో స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ రాంబాబు**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని 44వ వార్డులో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లు చిరునామా మార్పు, జాబితాలో ఇంటి పేరు, ఇతర సవరణలు,2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చుని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ 9, 10వ తేదీలలో సిద్ధార్థ స్కూల్ యందు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని వార్డు ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో వేణుమాధవ్, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఆర్ఐ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ కపిల్, బీఎల్ఓలు పద్మ, శ్యామల,నాయకులు ఇస్రర్ భాయ్, నరేంద్రుని శ్రీధర్, మన్సూర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**రామన్నపేట, నవంబర్ 9 (జనంసాక్షి) :** రామన్నపేట ప్రాథమిక సహకార సంఘం 3.5కోట్లతో నూతనంగా నిర్మించిన పిఏసిఎస్ భవనాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి జిల్లా ఇంచార్జ్ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల ప్రతి సమస్యను తీర్చడానికై ప్రభుత్వం కృతనిచ్చాయంతో ఉందని, 22లక్షల మంది రైతులకు ప్రభుత్వం ఋణమాఫీ చేసిందని మిగిలిన వారికి డిసెంబర్ 9లోపు పూర్తి ఋణమాఫీ చేస్తామని అన్నారు. దేశంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపు ఋణమాఫీ చేసింది ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వడ్ల కొనుగోలు విషయమై రైస్ మిల్లర్లతో శుక్రవారం సిఎం సమక్షంలో సమావేశం జరిగిందని, గత ప్రభుత్వం మిల్లర్లకు బాకీ విషయం మాకు ఎలాంటి సంబంధం లేదని , ప్రస్తుతం సర్ ఛార్జీలు పెంచమని తెలిపారు. రైతులు పండించే పంటలకు ప్రభుత్వమే 3వేల కోట్ల రూపాయలతో పంటల బీమా ఏర్పాటు చేయబోతుందని తెలిపారు. రైతాంగాని ఎన్ని కష్టాలు వచ్చిన తీర్చడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. నేతన్నల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని, త్రిఫ్ట్ ఫండ్ కింద 100 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. చేనేతల అభివృద్ధికై ప్రభుత్వం కట్టుబడి ఉందని చేనేత పెండింగ్ నిధులను సత్వరం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రద్దు అయిన ఆప్కోను పునరుద్దరించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చేనేత సంఘాలలో పేరుకుపోయిన చేనేత వస్త్రాలు వెంటనే కొనుగోలు చేయాలని జౌళి శాఖ అధికారికి పోన్ ద్వారా ఆదేశించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేంద్రం నుండి వచ్చే వివిధ పథకాలను అమలు చేయకపోవడంతో సహకార సంఘాలు కోట్లాది రూపాయలు నష్టపోయామని అన్నారు. చేనేత ద్వారా రాష్ట్రంలోని ఆడబిడ్డలకు నాణ్యమైన స్త్రీ శక్తి చీరల పంపిణీ చేస్తామని తెలిపారు. స్వంత నిధులతో నూతన హంగులతో పిఏసిఎస్ భవనం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కొనియాడారు. భవనానికి అవసరమైన సిసి రోడ్డు, గోదాం తదితర సౌకర్యాలను ఏర్పాటుకు ఎమ్మెల్యే ద్వారా వచ్చినచో నిధులు వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. చేనేత ఆప్కాబ్ ను పునరుద్ధరించి నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం మంత్రిని కోరారు. వెనకబడిన రామన్నపేటను అన్నిరంగాలలో అభివృద్ధికై నూతన పథకాలను మంజూరు చేయడానికి, ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ బోళ్ళ వెంకట్ రెడ్డి, డిఏఓ గోపాల్, సిఈఓ ఆర్.శంకర్ రావు, ఎన్.శ్రీధర్, పిఏసిఎస్ ఛైర్మన్ లు నంద్యాల బిక్షంరెడ్డి, రాఘవరెడ్డి, సిఈఓ జంగారెడ్డి, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, జినుకల ప్రభాకర్, గంగుల రాజిరెడ్డి, పూస బాలకిషన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, పున్న జగన్మోహన్, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు శిరీషపృథ్విరాజ్, మదూరు జ్యోతి, రాపోలు నర్సింహ్మ, జెల్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# దిగొస్తున్న ఉల్లి ధరలు

**న్యూఢిల్లీ, నవంబర్ 9 (జనంసాక్షి) :** కొన్ని రోజులుగా భారీగా పెరిగిన ఉల్లి ధరలకు ఇప్పుడు బ్రేక్ పడింది. దేశంలోని అతిపెద్ద ఉల్లి మార్కెట్ అయిన మహారాష్ట్రలోని లాసల్‌గావ్‌లో ఉల్లి ధరలు నవంబర్ 4న కిలోకు రూ.47.70 ఉండగా, ఇప్పుడు అవి కాస్తా రూ. 21కి చేరుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో అయితే 20 రూపాయల కంటే తక్కువగా హెూల్ సేల్ విధానంలో అమ్ముతుండటం విశేషం. నాసిక్ మండి నుంచి ఎర్ర ఉల్లిపాయలు ప్రధాన మార్కెట్‌లలోకి ప్రవేశించిన నేపథ్యంలో ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టాయి. అంతేకాదు మరికొన్ని రోజుల్లో ఇంకా తగ్గుతాయని చెబుతున్నారు.

దీంతోపాటు అల్వార్ నుంచి కొత్తగా పండించిన ఉల్లి ఢిల్లీ, హర్యానా, పంజాబ్‌తో సహా కీలకమైన ఈశాన్య నగరాలకు చేరుకుంటున్నాయి. ఇది బహిరంగ మార్కెట్‌లలో ధరలను మరింత తగ్గిస్తుందని భావిస్తున్నారు. మరోవైపు ఢిల్లీ, ముంబై, లక్నో వంటి నగరాల్లో మాత్రం ప్రస్తుతం కిలో ఉల్లి ధర రూ. 40-60 పలుకుతోంది. ఈ ధరలు మరికొన్ని రోజుల్లో తగ్గాయని మార్కెట్ వర్గాలు అంటున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లోని విశాఖపట్నం, హైదరాబాద్ ప్రాంతాల్లో కూడా ఉల్లి ధరలు తగ్గాయి. కిలోకు రూ. 20 లోపు పలుకుతోంది. ఇంకొన్ని చోట్ల 60 రూపాయలకు నాలుగు కేజీలు సేల్ చేస్తున్నారు. ఈ ధరలు ఆయా ప్రాంతాలను బట్టి మారుతుంటాయి.

**ధరలు పెరిగినా కూడా..**

మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ వంటి సహకార సంఘాలు మాత్రం పలు ప్రాంతాల్లో తక్కువ ధరకు ఉల్లిని పంపిణీ చేస్తున్నాయి. ఉదాహరణకు ఎన్‌సీసీఎఫ్, మొబైల్ వ్యాన్‌ల ద్వారా ఉల్లిపాయలను కిలోకు రూ. 25 చొప్పున విక్రయిస్తున్నాయి. అందుబాటులో ఉన్న నిల్వలను ఉపయోగించుకుంటుంది.



**టమోటా ధరలు కూడా..**


గతంలో ద్రవ్యోల్బణం సహా పంట ఉత్పత్తి కొరత కారణంగా ఉల్లి ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఆ క్రమంలో పలు ప్రాంతాల్లో కిలోకు రూ.70 నుంచి రూ. 120 వరకు పలికాయి. ఇప్పుడు ఈ ధరలు ఒక్కసారిగా తగ్గడంతో వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు మరికొన్ని రోజుల్లో టమోటా ధరలు కూడా తగ్గుతాయని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.




## సెప్టెంబర్ త్రైమాసికంలో తగ్గిన టాటా మోటార్స్ లాభాలు




**ముంబై, నవంబర్ 9 (జనంసాక్షి) :** టాటా గ్రూప్‌నకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ టాటా మోటార్స్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసిక ఫలితాల్లో టాటా మోటార్స్ రూ. 3,450 కోట్ల నికర లాభాలను నమోదు చేసింది. కాగా గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ. 3,832 కోట్ల పోలిస్తే ఈ సారి 9.9 శాతం మేర తక్కువ లాభాలు వచ్చాయని సంస్థ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఇక ఈ త్రైమాసికంలో కంపెనీ కార్యకలాపాల ఆదాయం రూ. 1,04,444 కోట్ల నుంచి రూ. 1,00,534 లక్షల కోట్లకు తగ్గినట్లు తెలిపింది. కాగా అక్టోబర్ నెలలో వాహనాల అమ్మకాలు తగ్గడంతో ఈ త్రైమాసికంలో సంస్థ లాభాలు తగ్గాయి. పోయిన నెలలో మొత్తం 82,682 టాటా వెహికల్స్ సేల్ అయ్యాయి. అందులో ప్రయాణికుల వాహనాలు 48,423 యూనిట్లు కాగా, వాణిజ్య వాహనాలు 34,259 యూనిట్లు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మూడో త్రైమాసికంలో వాహనాల అమ్మకాలు పుంజుకునే ఛాన్స్ ఉందని టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీశ్ వాఘ్ తెలిపారు.




## వేరియబుల్ పే ఎత్తేసిన టీసీఎస్




**హైదరాబాద్, నవంబర్ 9 (జనంసాక్షి) :** చాలా మంది టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఉద్యోగులు జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో తమ వేరియబుల్ వేతనాన్ని తగ్గించినట్లు గమనించారు. అయితే కార్యాలయ నిబంధనల కింద వర్క్ ఫ్రమ్ ఆఫీస్ పాటించినప్పటికీ, వ్యాపారంలో డిమాండ్ అనిశ్చితి కొనసాగుతోందని సమాచారం. ఇదే క్రమంలో కొందరు టెక్కీలు వారి క్వార్టర్లీ వేరియబుల్ పే అవుట్‌లో 20-40 శాతం మాత్రమే పొందినట్లు వెల్లడైంది. మరికొందరికి ఏకంగా సున్నా శాతం వేరియబల్ పే కంపెనీ చెల్లించిందని తేలింది. గత త్రైమాసికంలో ఇచ్చిన 70 శాతం పే అవుట్‌తో పోలిస్తే ప్రస్తుతం దారుణ పరిస్థితులు ఉన్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు. కరోనా సమయంలో సైతం కంపెనీ వేరియబుల్ పే విషయంలో ఇంత దారుణంగా వ్యవహరించలేదని వారు చెబుతున్నారు. టీసీఎస్ కోసం వేరియబుల్ చెల్లింపు అంతర్గత వ్యాపార యూనిట్ వారీ పనితీరుపై కూడా ఆధారపడి ఉంటుంది. ఈ పరిణామం కొనసాగుతున్న సవాలుగా ఉన్న డిమాండ్, స్థూల ఆర్థిక అనిశ్చితిపై వెలుగునిస్తుంది. ఇది రెండో త్రైమాసికం నాటికి టైర్-1 ఐటీ సేవల కంపెనీలు నివేదించిన తక్కువ సింగిల్-డిజిట్ వృద్ధికి దారితీసింది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో టీసీఎస్ స్థిరమైన కరెన్సీ పరంగా ఏడాది ప్రాతిపదికన 5.5 శాతం ఆదాయ వృద్ధిని రూ.64,259 కోట్లకు నమోదు చేసింది. ఈ క్రమంలో కంపెనీ లాభం రూ.11,909 కోట్లుగా నిలిచింది. తాజాగా వేరియబుల్ పే కోతల గురించి టీసీఎస్ అధికారిక ప్రతినిధి క్లారిటీ ఇచ్చారు. రెండవ త్రైమాసిక కాలానికి జూనియర్ గ్రేడ్ టెక్ ఉద్యోగులకు క్వార్టర్లీ వేరియబుల్ పే అలవెన్సును 100 శాతం చెల్లించినట్లు వెల్లడించారు. అయితే జూనియర్ గ్రేడ్ పై స్థాయి ఉద్యోగుల విషయంలో మాత్రం వారు పనిచేస్తున్న క్యూవీఏ వారి యూనిట్ వ్యాపార పనితీరుపై ఆధారపడి ఉంటుందని ఆయన వెల్లడించారు. దీనికి అనుగుణంగానే తాజా చర్యలు వచ్చాయని పేర్కొన్నారు.

**వర్క్ ఫ్రమ్ ఆఫీస్ రూల్స్ మార్పు..**

ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో టీసీఎస్ తన ఉద్యోగులను తప్పనిసరిగా వారంలో అన్ని రోజులూ ఆఫీసు నుంచే పనిచేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తన హాజరు విధానాన్ని అప్‌డేట్ చేసింది. టెక్కీలు వారి పూర్తి త్రైమాసిక వేరియబుల్ వేతనాన్ని పొందేందుకు కార్యాలయ హాజరు కనీసం 85 శాతంగా నిర్ణయించింది. కార్యాలయ హాజరు నుండి 75-85 శాతం మధ్య హాజరు ఉన్న ఉద్యోగులు వేరియబుల్ పేలో 75 శాతం పొందుతారు. అలాగే 60-75 శాతం హాజరు ఉన్నవారు వారి వేరియబుల్ పేలో 50 శాతం మాత్రమే పొందుతారని కంపెనీ ప్రకటించింది. అలాగే హాజరు 60 శాతం కంటే తక్కువగా నమోదైన వ్యక్తులు క్వార్టర్లీ వేరియబుల్ పేకు అర్హులు కాదు.

## 300 బిలియన్ డాలర్లు దాటిన ఎలన్ మస్క్ సంపద

**వాషింగ్టన్, నవంబర్ 9 (జనంసాక్షి) :** అమెరికాలో ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారీస్‌పై ఆయన గెలుపొందారు. దీంతో ఆయన రెండోసారి యూఎస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించబోతున్నారు. అయితే ట్రంప్ విజయం సాధించడంలో ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలన్ మస్క్ కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే ఆయన సంపద భారీగా పెరిగింది. ప్రస్తుతం మాస్క్ నికర సంపద 300 బిలియన్ డాలర్లకు చేరుకుందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ నివేదించింది. మస్క్ సంపద ఈ మార్క్ కు చేరుకోవడం మూడు సంవత్సరాల తర్వాత ఇదే తొలిసారని పేర్కొంది. శుక్రవారం ఒక్క రోజే టెస్లాకు చెందిన షేర్ల విలువ 28 శాతం పెరగడంతో ఆయన సంపద 50 బిలియన్లు పెరిగి 313.7 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు తెలిపింది. ఇక అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస 230 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో ఉండగా, మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్ 209 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్నారు.




## కేదార్‌నాథ్‌లో పేరుకుపోతున్న చెత్త

- ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణ విధ్వంసం

**న్యూఢిల్లీ,నవంబర్9(జనంసాక్షి) :** ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు మానవాళి మనుగడపై ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తూనే ఉన్నాయి. మనిషి తన స్వార్థం, సౌలభ్యం కోసం ప్రకృతి వనరులను యదేచ్ఛగా విధ్వంసం చేస్తున్నాడు. కన్నెర్ర చేస్తున్న ప్రకృతి వైపరీత్యాలతో విరుచుకుపడుతూనే ఉంది. అత్యంత సున్నితమైన పర్వత శ్రేణులుగా పేరొందిన హిమాలయాల్లో మళ్లీ అవే తప్పులు జరుగుతున్నాయి. చార్‌ధామ్ పేరుతో ప్రసిద్ధిగాంచిన 4 పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్‌లో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతోంది. 2013లో ప్రకృతి సృష్టించిన విళయం కేదార్‌నాథ్ ఆలయం మినహా ఆ మార్గంలో గ్రామాలకు గ్రామాలనే తుడిచిపెట్టేసింది. అంత భారీ విపత్తులోనూ ఆలయం మాత్రం చెక్కుచెదరలేదు. మనిషి చేస్తున్న దుశ్చర్యలకు ప్రకృతి పంపిన హెచ్చరికగా ఆ ఘటన గురించి అప్పట్లో చెప్పుకున్నారు. గతానుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నారా అంటే అలాంటిదేమీ లేదని స్పష్టమవుతోంది. భక్తులు, యాత్రికుల తాకిడి కారణంగా పోగవుతున్న చెత్తను శుద్ధి చేయకుండా అక్కడ సహజసిద్ధంగా ఏర్పడ్డ గుంతల్లో నింపేస్తున్నారని వెల్లడైంది. సున్నితమైన ఈ ప్రాంతంలో గుంతలను చెత్తతో నింపేయడం పర్యావరణ ప్రేమికుల్లో ఆందోళన పెంచుతోంది. నోయిడాకు చెందిన ఓ పర్యావరణవేత్త రాబట్టిన సమాచారం ప్రకారం గత రెండేళ్ల మధ్యకాలంలో కేదార్‌నాథ్ ఆలయ సమీపంలో చెత్త పేరుకు పోయింది. వ్యర్థాలను నింపేశారు. టన్నులకొద్దీ వ్యర్థాలు ఉత్పత్తి అయ్యాయి. ఈ వ్యర్థాలను శుద్ధి చేసే వ్యవస్థ ఏదీ కేదార్‌నాథ్‌లో లేదని స్పష్టమైంది. వీటిని రీసైకిల్ చేస్తున్నామని కేదార్‌నాథ్ నగర్ పంచాయితీ అధికారులు చెబుతున్నప్పటికీ.. ఆ దాఖలాలు అక్కడ కనిపించడం లేదు. అక్కడి సిబ్బంది బాధ్యతారాహిత్యం చెత్తను గుంతల్లో పడేసి నింపేస్తున్నారని అర్థమవుతోంది. కేదార్‌నాథ్ ఆలయం సముద్ర మట్టానికి 12,000 అడుగుల ఎత్తులో ఉంది. ఇక్కడ హిమానీనదాలు ఉన్నాయి. పైగా హిమాలయాలు భూమ్మీద అతి తక్కువ వయస్సు కల్గిన పర్వత శ్రేణులు. ఇక్కడి భౌగోళిక పరిస్థితులు చాలా ప్రమాదకరంగా ఉంటాయి. అందుకే ఈ ప్రాంతాన్ని పర్యావరణ సున్నిత జోన్‌గా వ్యవహరిస్తారు. ఇలాంటి ప్రాంతాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. కేదార్‌నాథ్ వెళ్లే యాత్రికులు, భక్తులు, అధికార యంత్రాంగంలో ఏమాత్రం స్పృహ లేకుండా పోతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2013 తరహా ప్రకృతి విపత్తులు పునరావృతమయ్యే ప్రమాదం పొంచి ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. కేదార్‌నాథ్ సహా హిమాలయాల్లో ఉన్న బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రి సహా అనేక ఇతర పుణ్యక్షేత్రాల్లో సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## 11,13 తేదీల్లో కుండపోత వర్షాలు

**చెన్నై, నవంబర్ 9 (జనంసాక్షి) :** బంగాళాఖాతంలో రెండు రోజుల్లో అల్ప పీడనం ఏర్పడనుందని వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. ఈ అల్ప పీడనం వాయుగుండంగా మారే అవకాశాలుండటంతో రాష్ట్రంలో పలు చోట్ల చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 11, 13 తేదీల్లో రాజధాని నగరం చెన్నైలో పలు చోట్ల కుండపోత వర్షం కురిసే అవకాశముందని తెలిపారు. ఇక ఈశాన్య బంగళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం రెండరోజుల్లో పడమటి దిశగా శ్రీలంక తీరం వైపు నెమ్మదిగా కదులుతుందని తెలిపారు. ఈశాన్య అరేబియా సముద్రం పరిసర ప్రాంతాల్లో లక్షద్వీపాల్లో ఉపరితల ఆవర్తనం నెలకొనడటంతో కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ నెల 10న కడలూరు, మైలాడుదురై, నాగపట్టినం, తంజావూరు, తిరువారూరు, పుదుకోట జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తాయన్నారు.

# ఇక భవిష్యత్ అంతా పర్యాటకానిదే

- ప్రముఖ పాత్ర పోషించనున్న సీ ప్లేన్ పర్యాటకం
- విజయవాడలో సీప్లేన్ పర్యాటకం ప్రారంభం
- సీ ప్లేన్‌లో మంత్రులతో కలసి శ్రీశైలం చేరిక
- టిటిడి తరహాలో శ్రీశైలం అభివృద్ధికి ప్రకటన
- ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**విజయవాడ/శ్రీశైలం,నవంబర్9(జనంసాక్షి) :** భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి పర్యాటకంగా 'సీ ప్లేన్' వినియోగం ఏపీ నుంచి ఆరంభం కానుంది. సీప్లేన్ పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. సాంకేతికత చాలా వేగంగా పెరుగుతోందని. దానిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఐటీ అంటే ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా మనవాళ్లే ఉన్నారు. అనునిత్యం కొత్త ఆలోచనలు చేయాలి. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా రవాణా సౌకర్యం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థను బాగుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఎంత త్వరగా అనుకున్న ప్రగతిని సాధించాలనేదే ఆలోచిస్తున్నాం. గాడితప్పిన పరిపాలనను సరిచేయడమే నా లక్ష్యం. సీప్లేన్ ప్రయాణం.. వినూత్న అవకాశమిది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని గుర్తు చేశారు. ఏపీలోని రోడ్లను చూసి అవహేళన చేశారు. పోగొట్టిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నాం. ప్రజలు గెలవాలి.. ఎన్డీయేకు ఓటేయాలని నేను, పవన్, నరేంద్ర మోదీ కోరాం. ఏపీ ప్రజలు గెలిచారు.. మన రాష్ట్రాన్ని నిలబెట్టారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సిజన్ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు. తరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం చేరుకున్నారు. సీ ప్లెయిన్‌లో విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన 45 నిమిషాల్లో శ్రీశైలం చేరుకున్నారు. పాతాళగంగ నుంచి రోప్‌వే ద్వారా ముఖ్యమంత్రి కొండపైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎంకు అధికారులు, నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం చేరుకున్న సీఎంకు అర్చకులు, దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి ఉన్నారు. ఉదయం విజయవాడలో సీ ప్లెయిన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. డెమో ప్రారంభం అనంతరం చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. సీ ప్లెయిన్ ప్రారంభోత్సవ సందర్భంగా వివిధ రంగులతో బాణాసంచా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శ్రీశైల ఆలయం, ఆలయ పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నల్లమల అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మంత్రులు ఆనం రామనారాయణ, కందుల దుర్గేష్, జనార్ధన్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఎంపీలు, ఎమ్మెల్యేల సలహాలు, సూచనలు తీసుకొని ఒక నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అటవీ, దేవాదాయ శాఖ, జిల్లా కలెక్టర్‌లు చర్చించి ఒక మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తారని చెప్పారు. నివేదిక ప్రకారం తిరుమల తరహాలో శ్రీశైలం అలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా నివాస యోగ్యంగా ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ' అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్లు. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. అలా చేస్తే ఆదాయం పెరుగుతుంది. తద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వ విధనాల కారణంగా రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన భరోసా, మాపై పెట్టకున్న నమ్మకంతో ఇప్పుడిప్పుడే వెంటిలేటర్ పైనుంచి బయపడ్డాం. ఈ రోజు కేంద్రంలో మనం అధికారంలో లేకపోయిఉంటే.. పరిస్థితి దారుణంగా ఉండేదన్నారు.

## కలిసొచ్చే పార్టీలతో దోస్తీకి సిద్ధం



**చెన్నై, నవంబర్ 9 (జనంసాక్షి) :** రాష్ట్ర అసెంబ్లీకి 2026లో జరుగనున్న ఎన్నికల్లో భావసారూప్యత కలిగిన పార్టీలతో చేతులు కలిపేందుకు తమిళగ వెట్రి కళగం (టీవీకే) సిద్ధమైంది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత విజయ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అగ్రనటుడిగా రాణిస్తున్న విజయ్ ప్రారంభించిన టీవీకే తొలి మహానాడు ఇటీవల విల్లుపురం జిల్లా విక్రవాండిలో విజయవంతంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ మహానాడులో రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ లను విజయ్ తీవ్రంగా విమర్శించారు. దానికి ఈ రెండు పార్టీల నేతలు ఖండించారు. ఈ నేపథ్యంలో 2026లో రాష్ట్ర అసెంబ్లీకి జరుగబోయే ఎన్నికలకు అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే సహా అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలకు 15 నెలల గడువున్నప్పటికీ, కూటమిపై దృష్టి సారించిన పార్టీలు ప్రజాదరణ పొందిన పార్టీలతో పొత్తు కుదుర్చుకొనే ప్రయత్నాల్లో దిగాయి. పార్టీ తొలి మహానాడులో ప్రసంగించిన విజయ్.. అసెంబ్లీ ఎన్నికల్లో తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతో దోస్తీ కడతానని వెల్లడించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా అధికారంలో కూడా మిత్రపక్షాలకు భాగస్వామ్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో విజయ్‌తో పొత్తు కుదుర్చుకొనేందుకు కొన్ని పార్టీలు నిర్ణయం తీసుకున్నప్పటికీ, దీనిపై బహిరంగ ప్రకటన చేయలేదు. ఇదిలా ఉండగా, టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర పార్టీల నాయకత్వం కింద పనిచేసేందుకు ఇష్టపడదని, తమ సిద్ధాంతాలకు కట్టుబడి తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతోనే విజయ్ పొత్తు కుదుర్చుకుంటారని టీవీకే సీనియర్లు చెబుతున్నారు.

## ఆడవారిలాగా ఏడ్చేవారికి ఎవరూ నమ్మరు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలకృష్ణ వివాదాస్పద వ్యాఖ్యలు

**బెంగళూరు, నవంబర్ 9 (జనంసాక్షి) :** ఆడవారిలాగా ఏడ్చేవారిని ఎవరు నమ్ముతారని జేడీఎస్ నేత దేవెగౌడ కుటుంబీకులపై కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలకృష్ణ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నపట్టణ నియోజకవర్గం చక్కెర గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏడ్చేవారిని ఎవరైనా నమ్ముతారా..? అన్నారు. ఆడవారిలాగా ఏడుస్తారని, ఏడ్చేవారిని లీడర్‌లు అంటారా..? అన్నారు. అభ్యర్థి సీపీ యోగేశ్వర్‌కు సినిమాలలో కళ్లకు ఏదో పెట్టుకుని ఏడుస్తారు కదా... అలా నీవు ప్రయత్నించు అని సూచించానని అందుకు యోగేశ్వర్ తనకు అటువంటి ఏడుపులు రావని చెప్పారన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ వారు ఏడ్చారని ప్రస్తుతం అభ్యర్థి నిఖిల్ అదే వరుసలో ముందుకు పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశామని, మేం పురుషులను నమ్ముకోలేదని నోరు జారారు. మేం తల్లులను, ఆడబిడ్డలను నమ్ముకున్నామన్నారు. అంతలోనే సర్దుకుని పురుషులంటే మాకెటువంటి ద్వేషం లేదని, మీరు అసంతృప్తికి లోను కారాదని, మీరు ఓట్లు వేయకపోతే మాకు కష్టమే అన్నారు. అయితే మాకు ఆడబిడ్డల ఆశీర్వాదం ఎక్కువని సర్దిచెప్పారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలపై జేడీఎస్ నేత దేవెగౌడ తీవ్రంగా స్పందించారు. కొత్వాల్ శిష్యులకు ఎప్పుడైనా కన్నీరు వస్తుందా..? అంటూ మండిపడ్డారు. డీసీఎం డీకే శివకుమార్‌ను ఉద్దేశించి దేవెగౌడ వ్యాఖ్యానించారు. ఇదే విషయమై గురువారం చన్నపట్టణ ప్రచారసభలో సీఎం సిద్దరామయ్య మాట్లాడుతూ దేవెగౌడ మనవడు నిఖిల్‌కు ఏడ్చేది నేర్పించారని, అందుకే ప్రతిసభలోనూ నిఖిల్ ఏడుస్తుంటారని అన్నారు.

## సంక్షిప్తంగా..



### కొనుగోలు కేంద్రం పరిశీలిన

**పెద్ద కొడప్గల్ నవంబర్ 9 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం చిన్న కొడప్గల్ సొసైటీ చైర్మన్ జార నాగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగ గౌడ్, డైరెక్టర్ పెంటన్న, నాయకులు మల్లప్ప పటేల్, రసూల్ పటేల్, రైతులు ఉన్నారు.

### సర్వే విజయవంతానికి ప్రతీఒక్కరూ కృషి చేయాలి

**పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ 'స్థానిక సంస్థలు'అరుణశ్రీ**



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్‌లలో శనివారం నుండి సామాజిక , ఆర్థిక , విద్య , ఉపాధి , రాజకీయ , కుల సర్వేప్రారంభమైంది. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ శ్రీ ఐదవ డివిజన్‌లో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సర్వే ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్యూమరేటర్లు కోరిన వివరాలను తెల్పడంతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకం, మొబైల్ నెంబర్లు అందు బాటులో ఉంచుకొని సహకరించాలని కోరారు. నగర పాలక సంస్థలోని సుమారు 65వేల ఇళ్లను 446 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే జరుగుతున్న తీరును పర్యవేక్షించడానికి 51 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి, రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజలింగు , టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నవీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### భవిష్యత్ ప్రణాళికలకు కీలకం.. సమగ్రసర్వే

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



**తంగళ్ళపల్లి నవంబర్ 09(జనంసాక్షి):** సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వేలో భాగంగా ప్రతి కుటుంబం వివరాలు తప్పనిసరిగా సేకరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో శనివారం ప్రారంభం కాగా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కలెక్టర్ పరిశీలించారు. సర్వే చేయనున్న గ్రామాలు, వార్డ్ ల సమాచారం స్థానికులకు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తహసిల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ఓటు నమోదు

- 18 ఏళ్లు నిండిన వారు తప్పనిసరిగా నమోదు చేయాలి
- ఎటువంటి అక్షరదోషాలు లేకుండా సమగ్రసర్వే చేయాలి
- కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రామారెడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లోని పోలింగ్ బూత్ 79, 81 లను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు, రేపు నిర్వహించనున్న ప్రత్యేక ఓట రు నమోదు కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిం చడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగిన వారు వారి పేరును ఓటరు జాబితాల్లో నమోదు చేసుకోవాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులు వారి పరిధిలోని వారిని అర్హత ఉన్న ప్రతీ ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ ధర్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

**ఎటువంటి అక్షరదోషాలు లేకుండా సమగ్రసర్వే**

ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా, పక్కాగా ప్రతీ ఒక్కరి సమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రామారెడ్డి మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియా కాలనీలో ఇంటింటి సమగ్ర సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమాచార సేకరణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రశ్నావళి లోని ప్రతీ అంశం ప్రతీ ఒక్కరి పేరుతో పాటు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ప్రశ్నావళి లో పేర్కొన్న అంశాలకు సంబంధించిన కోడ్ నెంబర్లు సరిగా నమోదు చేయాలనీ అన్నారు. హౌస్ లిస్టింగ్ సమయంలో ఇంటికి అతికించిన స్టిక్కర్ ను కలెక్టర్ పరిశీలించారు. ప్రతీ రోజూ కనీసం 10 నుండి 15 ఇళ్ల సమాచారాన్ని సేకరించాలని ఎన్యుమరేటర్ కు సూచించారు. సూపర్వైజర్ అధికారులు సర్వే తీరును పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 'ఓటర్ నమోదు'ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లాలో పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించిన కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో,నవంబర్ 09 (జనంసాక్షి) :** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. (స్వీప్) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025లో భాగంగా కరీంనగర్ జిల్లావ్యాప్తంగా శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం జిల్లాలోని పలు పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. జిల్లా కేంద్రంలోని ముకరంపురలో వాణినికేతన్ పాఠశాలలో, కొత్తపల్లి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, రామడుగు మండలం వెదిర ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, మరణించిన వారి ఓట్లను తొలగించడం తోపాటు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మార్చిన ఓటర్లు సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వన్ పర్సన్ - వన్ ఓటు విధానం పాటించాలన్నారు. డబుల్ ఓట్లను తొలగించాలని సిబ్బందికి సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని అర్హులు ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. నూతన ఓటరుగా నమోదుకు ఫామ్ 6, ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం 7, సవరణలకు ఫారం 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు వెబ్ సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వారి వెంట అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టీవో మహేశ్వర్, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, తహసీల్దార్ రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మహా పాదయాత్రలో విషాదం

- వాహనం ఢీకొని మాలధారి తీవ్రగాయాలు
- చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి...
- ఏపీలోని పెనుగొండ వద్ద సంఘటన..



మృతుడు హరీశ్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** వేములవాడ నుండి శబరిమలైకు అయ్యప్ప స్వాములు చేపట్టిన మహా పాదయాత్రలో ఒకరికి గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందు మృతి చెందాడు. దీంతో వేములవాడ పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. వేములవాడ లోని భగవంతురావు నగర్ కు చెందిన హరీష్ (28) మరో 9 మంది అయ్యప్ప స్వాములు అక్టోబర్ 17 న ఇరుముడితో మహాపాదయాత్రగా శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. శనివారం వేకువ జామున ఆంధ్రప్రదేశ్ లోని పెనుగొండ వద్ద వెనకాల నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం హరీశ్‌ను (28) ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన సహచర స్వాములు చికిత్స కోసం కర్ణాటకలోని భాగ్యపల్లి ఆసుపత్రికి తరలించారు. హరీష్ ని పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో చిక్బల్లాపూర్ లోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ హరీష్ మృతి చెందాడు. హరీష్ తల్లి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. కొన్నేళ్ల క్రితం తండ్రి మృతి చెందాడు. హరీష్ రోజువారి పనులకు వెళ్లి ఉపాధి పొందుతున్నాడు. హరీష్ తమ్ముడు సైతం కూలి పనులు చేస్తున్నాడు. మహా పాదయాత్రగా అయ్యప్ప స్వామి దర్శనం కోసం వెళ్ళిన హరీష్ మృతి చెందడంతో అయ్యప్ప దీక్ష స్వాములు భక్తులు సంతాపం తెలిపారు.

## దళారులను నమ్మొద్దు

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు**

**మంథని(జనంసాక్షి):** కమాన్‌పూర్ మండలంలోని నాగారం, రొంపికుంట, గొల్లపల్లి, గుండారం, జూలపల్లి, సిద్దిపల్లె, పెంచికల్ పేట్ గ్రామాల్లో శనివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు ప్రారంభించి మాట్లాడుతూ... తక్కువ ధరకు దళారులకు వరి దాన్యం విక్రయించి మోసపోవద్దన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ.. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ.. వరి దాన్యం తేమ శాతం 17 ఉండే విధంగా, చెత్త తాలు రాకుండా చూసుకోవాలని సూచించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ సురేం దర్ రెడ్డి, సింగిల్ విండో సీఈఓ తిమ్మరాజు సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు వైనాల రాజు, పీ. ఏ. సీ. ఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లు గుండేటి శ్రీమూర్తి, అడ్వాల చం ద్రయ్య, మాజీ సర్పంచ్ లు కటకం రవీందర్, శిలారపు అనిత మల్లయ్య, ఆకుల ఓదెలు, జూలపల్లి మాజీ ఎంపిటిసి శివ శంకర్, మాజీ ఉపసర్పంచ్ సాయికుమార్, నాయకులు ఆడెపు రమేష్, భద్రపు శంకర్, పెరటి రాజిరెడ్డి, జంగిల్ కుమార్, పిడుగు శంకర్, గడ్డం శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, సింగిల్ విండో, వ్యవసాయ శాఖ సిబ్బంది పాటు రైతులు హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

**రాయికల్ (జనంసాక్షి):** రామాజీపేట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి పాల్గొన్నారు రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,తీపిరెడ్డి రాజ శేఖర్ రెడ్డి, బోయిని నరేందర్, ఇద్దం గంగారెడ్డి, కంటే భూమేష్, గడ్డం మల్లరెడ్డి, రవి కిరణ్, ఆర్మూరు నరేందర్, గంగారెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యమే మహాభాగ్యం

**పోలీసుల సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకే ప్రథమ ప్రాధాన్యత: ఎస్పీ అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ (జనంసాక్షి):** పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో పోలీస్ అధికారులు, సిబ్బందికి,వారి కుటుంబ సభ్యులకు శనివారం రోజున జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలోఅధికారులకు,సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు డి కో ,కంటి పరీక్షలు నిపుణులైన ,న్యూరో వైద్య ,ఆప్తమలజీ తదితర వైద్య నిపుణులతో పరీక్షలు నిర్వహించడంతో పాటు, సిబ్బందికి వైద్యులు తగు సూచనలు, సలహాలను అందించారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. పోలీస్ అదికారులు, సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత అని పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు ప్రతి రోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడినిఎదుర్కొంటున్నారని,సిబ్బందికి మద్దతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు,యోగ, క్రీడలు నిరహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే గొప్ప సంపద అని,ప్రజలకు నిష్కళంకమైన సేవలను అందించడంలో ప్రతి పోలీసు జీవితంలో ఆరోగ్యం ఎలా కీలక పాత్ర పోషిస్తుందో కూడా వివరించారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదన్నారు. అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించిన ఎల్.వి. ప్రసాద్, అశ్విని హాస్పిటల్, తారక రామ హాస్పిటల్, కృష్ణ న్యూరో హాస్పిటల్, కొనార్క్ హాస్పిటల్ వైద్యులకు,యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు,సిబ్బంది ,కుటుంబ సభ్యులు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇది రైతుల ప్రభుత్వం

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** కామారెడ్డి నియోజకవర్గం భిక్నూరు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కు తాటిపత్రిలపంపిణి,ప్యాడి క్లియర్.మరియు మాచ్యుర్ మిషన్ లు బీసీ.ఎస్సీ. ఎస్టీ .మైనార్టీ. వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ సన్నవడ్లు క్వింటాలకు 500 రూపాయలు బోనస్,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు.రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రభుత్వం చేస్తోందని. కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను తరలించడానికి లారీలను ఏర్పాటు చేసే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తామన్నారన్నారు.

## పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్

- ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి
- బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి
- ముత్తారం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం సిపి ఎం.శ్రీనివాస్



**ముత్తారం(జనంసాక్షి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని మంథని ముత్తారం పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు.మంథని సర్కిల్ పరిధిలోని ముత్తారం పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ ల వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి. మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజెన్ లతో మర్యాదగా మాట్లాడాలి ప్రవర్తించాలని అన్నారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు అని తెలుసుకోవడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి గ్రామ పంచాయతీ లు హమ్లెట్ గ్రామాలు, భౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, పొలిటికల్ సమస్యలు, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేను సైతం లో భాగంగా ప్రజల, వ్యాపారస్థుల, ప్రజా ప్రతినిధులు అందరి సమన్వయం తో సిసి కెమెరాల ఏర్పాటు కు కృషి చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.సీఐ రాజు ఎస్ఐ నరేష్ కుమార్ ముత్తారం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ,ఆర్ఎస్ఎస్‌లతో రాజ్యాంగం ఖూనీ

కూటమి నిర్ణయించింది. దేశానికి మహిళలే వెన్నుముక. కానీ ద్రవ్యోల్బణం కారణంగా వారే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని రాహుల్ గాంధీ అన్నారు.కంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లలో ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా చర్యలు తీసుకుంటామని రాహుల్ గాంధీ తెలిపారు. అలాగే ఝార్ఖండ్?లో ఇండియా కూటమి అధికారంలో వస్తే కులగణన జరిపిస్తామన్నారు. ఎస్టీ రిజర్వేషన్లను ప్రస్తుతమున్న 26 శాతం నుంచి 28 శాతానికి, ఎస్సీ రిజర్వేషన్లను 10 నుంచి 12 శాతానికి, ఓబీసీ రిజర్వేషన్లను 24 నుంచి 27 శాతానికి పెంచుతామని పేర్కొన్నారు. 'ఝార్ఖండ్‌లో శాతానికి పెంచుతామని పేర్కొన్నారు. 'ఝార్ఖండ్‌లో ఇండియా బ్లాక్ అధికారంలోకి వస్తే ప్రతి వ్యక్తికి ప్రతి నెలా ఏడు కిలోల రేషన్ బియ్యం అందిస్తాం. గ్యాస్ సిలిండర్?ను రూ. 450కు ఇస్తాం. రూ.15లక్షల వరకు వర్తించే కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెడతాం. వరికి క్వింటాల్?కు రూ.3,200 మద్దతు ధరను అందిస్తాం. 10 లక్షల మంది యువతకు ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. ప్రతి జిల్లాలో 500 ఎకరాల విస్తీర్ణంలో ఒక ఇండస్ట్రియల్ పార్క్?ను ఏర్పాటు చేస్తాం" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

## కౌలాస్ కోట అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**



**జుక్కల్ నవంబర్ 09 (జనంసాక్షి)** కౌలాస్ కోట అభివృద్ధికి కృషి చేస్తానని కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. స్కాట్లాండ్ లోని ఎడింబర్గ్ కాసిల్ ను సందర్శించిన సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ఎడిన్బర్గ్ కోటలాగా జుక్కల్ మండలంలో గల ఎంతో ప్రాచీనమైన టువంటి కౌలాస్ కోటను కూడా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేయాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే అనుచరులు తెలియజేశారు. ఇట్టి పర్యటనలో పర్యాటక అభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కసిరెడ్డి, నారాయణ రెడ్డి, వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పరిహారం అందని ద్రాక్షేనా!

- 42 ఏళ్లుగా ఎన్టీపీసీ మొగులపహాడ్ భూనిర్వాసితుల ఎదురు చూపులు..
- ఇకనైనా ఇప్పించాలని కలెక్టర్‌కు వేడుకోలు



**గోదావరిఖని, జనంసాక్షి:** అంతర్గాం మండలంలోని ఎన్టీపీసీ ప్రభావిత మొగలపహాడ్ గ్రామానికి చెందిన దాదాపు 75మంది రైతులు ఎన్టీపీసీ సంస్థ పరిహారంకు అసలైన లబ్దిదారులు తామేనని తమ గోడును వెల్లబుచ్చుకున్న సంఘటన ఆలస్యంగా బయటకు వచ్చింది.ఎన్టీపీసీ నష్టపరిహారం న్యాయంగా తమకే చెందాలని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిర్వాసితులు తమకు జరిగిన అన్యాయ్యాన్ని పేర్కొన్నారు.1975 సీలింగ్ చట్టం ద్వారా మొగుల్పహాడ్ గ్రామ సర్వేనెంబర్ 01 నుంచి 59 వరకు ఉన్న 1200 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన దాదాపు 75 మంది రైతులకు నాడు సీలింగ్ చట్టం ద్వారా సక్రమించగా నాటి3 నుంచి 42 ఏళ్లుగా భూమి కబ్జాతో పంటసాగులో ఉంటున్నారు. 1978 నుంచి అడ్లైన్, పహణీల్లో తమ పేర్లు, పాస్ బుక్ లు 2018 వరకు ఉన్నాయి. 1982లో ఎన్టీపీసీ యాష్పాండ్ కోసం సంస్థ 600 ఎకరాలను తమ భూములను తీసుకుంది.ఈ క్రమంలో మా ఊరి కర్ణదోర రాజేశ్వర్రావు తమకు నష్టపరిహారం రాకుండా అడ్డుపడుతున్నట్లు ఆరోపించారు. సీలింగ్ చట్టం ద్వారా మొగుల్పహాడ్ గ్రామానికి రాజా వెంకట మురళి మనోహర్రావు నుంచి సక్రమించిన ఇట్టి భూములను గ్రామానికి చెందిన దళిత, బహుజన నిరుపేదలమైన తాము భూమికబ్జాతో పంటసాగు చేసుకుంటూ రెవెన్యూకు రశీదు రుసుం చెల్లించుకుంటూ భూములకు యాజమానులుగా ఉన్న క్రమంలో 1982లో ఎన్టీపీసీ యాష్పాండు నిర్మాణంకు తమ మొగుల్పహాడ్ గ్రామ భూములను తీసుకుంది.ఇండ్లకు మాత్రమే పునరావాసం కల్పించిన ఎన్టీపీసీ భూములకు సంబంధించిన పరిహారం చెల్లించుటకు సర్వే చేసినప్పటికి పరిహారం అందే ఆ క్రమంలో రాజావెంకట మురళి మనోహర్రావు అన్న కొడుకు రాజేశ్వర్రావు భూముల పరిహారం ఇప్పిస్తానని మోసం చేశాడన్నారు. ఎన్టీపీసీ నష్టపరిహారంకు నిజమైన లబ్ధిదారులం తామేనని తమకే నష్టపరిహారం అందజేయాలని బాధిత రైతులు జిల్లా కలెక్టర్ను కోరారు. కాగా తాజాగా ఇప్పుడు సీలింగ్ చట్టం ద్వారా తమకు సక్రమించిన 1200 ఎకరాల్లో 600 ఎకరాలు ఎన్టీపీసీ యాష్పాండు తీసుకోగా, మిగిలిన 600 ఎకరాల కోసం ఎన్టీపీసీ సంస్థ తెలంగాణ ప్రాజెక్టు స్టేజ్ 2 నిర్మాణం కోసం గత నెల సెప్టెంబర్ 5న భూసేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇట్టి భూముల్లో కూడ తాము పంటసాగులో ఉన్నప్పటికి మళ్లీ మా ఊరిదోర రాజేశ్వర్రావు తమకు పరిహారం రాకుండా రెవెన్యూ విభాగంలో కొందరు అధికారులతో కుమ్మక్కై ప్రయత్నాలు చేస్తున్నట్లుభూనిర్వాసితులు ఆరోపించారు. మొగుల్పహాడ్ భూములపై కలెక్టర్ సమగ్ర సర్వే నిర్వహించి నిజమైన లబ్దిదారులను తేల్చి పరిహారం అందజేయాలని నిర్వాసితులు వేడుకున్నారు. ముక్కెర మల్లయ్య,చల్ల మల్లారెడ్డి, రవీందర్, నామాల మల్లేశ్, చిలుక శ్రీనివాస్, నామాల రాజయ్య, శ్రీనివాస్, పోరండ్ల చిన్నయ్య, దువ్వాసి నారాయణ, తదితరులు ఉన్నారు.

# గందరగోళంగా విద్యావ్యవస్థ

- వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలి
- తనవద్దే విద్యాశాఖ ఉన్నా పట్టని ముఖ్యమంత్రి
- ఏఐఫ్ డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 09 (జనంసాక్షి) :** శనివారం ఏఐఎఫ్ డిఎస్ కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం కరీంనగర్ పట్టణం లో ని వాగేశ్వరి డిగ్రీ కళాశాల ఆవరణలో ఏఐఫ్ డిఎస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగడ్డం నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిం చిందని విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగింది. విద్యార్థి, యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేసారు. ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారు. అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరిగింది. విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని, సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇవన్నీ సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారని తమ కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజమాన్యాలు తమ ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగనీపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని తెలియజేయడం జరిగింది. లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐఎఫ్డిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, జిల్లా నాయకులు అభిరామ్, మహేష్ ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు!?

ఒకప్పటితో పోల్చి చూస్తే ఇప్పుడు క్రికెట్లో ఎన్నో రకాల మార్పులు వచ్చాయి అన్న విషయం తెలిసిందే. క్రికెట్లో అధునాతన టెక్నాలజీని అందుబాటులో రావడంతో ఆ టెక్నాలజీని ఉపయోగించుకుని మరింత ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నారు. అదే సమయంలో ఆటగాళ్ల విషయంలో ఎప్పటికప్పుడు కఠినమైన రూల్స్ కూడా తీసుకురావడం చేస్తూ ఉంటుంది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రస్తుతం వరల్డ్ క్రికెట్లో ఒక సరికొత్త ట్రెండ్ కొనసాగుతోంది. ఏకంగా ప్రతి దేశానికి చెందిన క్రికెట్ బోర్డు తమ దేశంలో మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లను నియమిస్తుంది. ఒకప్పటిలా మూడు ఫార్మాట్లకు కలిపి ఒకే కెప్టెన్ ఒకే కోచ్ ఉండడం అస్సలు ఎక్కడ చూడలేకపోతు న్నాము. అన్ని దేశాల క్రికెట్ జట్లకు కూడా మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు ముగ్గురు ప్రత్యేకమైన హెడ్ కోచ్ కూడా ఉండడం జరుగుతూ ఉంది. అయితే టీమిండియా మాత్రం ఇలాంటి ధోరణికి ఇప్పుడిప్పుడే అలవాటు పడుతుంది. మొన్నటికి మొన్నటి టి20 ఫార్మాట్ కు సూర్య కుమార్ యాదవ్ ను.. టెస్ట్ వన్డే ఫార్మాట్లకు రోహిత్ శర్మని కెప్టెన్ గా కొనసాగించింది. అయితే మూడు ఫార్మాట్లకు ఒకే హెడ్ కోచ్ ఉండేలా చూసుకుంది. కానీ ఇప్పుడు బీసీసీఐ ఈ విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది అన్నది తెలుస్తుంది. వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు హెడ్ కోచ్లను నియమించాలని బిసిసిఐ ఆలోచనలు ఉందట. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా భారత్ ఓడి పోతే టెస్టులకు టి20 లకు వన్డేలకు వేరువేరుగా హెడ్ కోచ్లను నియమించాలని భావిస్తున్నట్లు ఒకటాక్ ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. కాగా భారత క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు వైట్ బాల్ రెడ్ బాల్ జట్లకు బీసీసీఐ వేరువేరు ప్రత్యేకమైన హెడ్ కోచ్ లను ఎన్నడూ నియమించలేదు అని చెప్పాలి. మరి ఇప్పుడు ఏం జరగబోతుందో చూడాలి.



# గంభీర్‌పై బీసీసీఐకి ఫిర్యాదు చేసిన ప్లేయర్లు!

టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్‌కు మరో సమస్య ఎదురైంది. భారత జట్టులో కొందరు ఆటగాళ్లు గౌతమ్ గంభీర్ అభిప్రాయాలు, వ్యూహాలతో ఏకీభవించట్లేదు. ఈ విషయంపై బీసీసీఐకి ఫిర్యాదు కూడా వెళ్లింది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోరపరాజయానికి గంభీర్‌ను బాధ్యుడిని చేస్తున్న తరుణంలో.. ఈ కొత్త అలజడి అతని కోచ్ పదవికే ఎసరు పెట్టేలా ఉంది. భారత జట్టుకు వైట్ బాల్-రెడ్ బాల్‌కు వేర్వేరుగా కోచ్‌లను నియమించే యోచనలో బీసీసీఐ ఉంది. 91 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలో స్వదేశంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియా వైట్ వాష్‌కు గురైన సంగతి తెలిసిందే. కివీస్‌తో టెస్టు సిరీస్‌ను 0-3తో కోల్పోయి ఈ అపకీర్తి మూటగట్టుకుంది. ఈ ఘోర పరాభవంపై బీసీసీఐ సుదీర్ఘంగా ఆరు గంటల పాటు సమీక్ష నిర్వహించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గంభీర్, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అగార్కర్‌ను బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా ప్రశ్నలు సంధించారు. రెండో టెస్టులో విఫలమైనప్పటికీ మూడో టెస్టులోనూ స్పిన్ పిచ్‌ను ఎందుకు సిద్ధం చేశారు? ఆ మ్యాచ్‌లో బుమ్రాను ఎందుకు తప్పించారు? ఇక ఆస్ట్రేలియా పర్యటనకు ప్రణాళికలు ఏంటి? అని గంభీర్-రోహిత్‌ను బీసీసీఐ ప్రశ్నించింది. అయితే సమీక్షతో సంబంధం లేకుండా గంభీర్‌పై బీసీసీఐకి భారత జట్టులోని కీలక ఆటగాళ్లు ఫిర్యాదు చేశారని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఆటగాళ్ల పేర్లను పేర్కొనకుండా జట్టులోని ప్రధాన సీనియర్లు అని తెలిపాయి. జట్టు వ్యూహాల్లో గంభీర్‌తో విభేదాలు వస్తున్నట్లు సీనియర్లు పేర్కొన్నారని రాసుకొచ్చాయి. కాగా, గౌతమ్ గంభీర్‌కు నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని బీసీసీఐ చివరి అవకాశంగా ఇచ్చినట్లు తెలుస్తోంది. కంగారూల గడ్డపై ఆస్ట్రేలియాను ఓడించకపోతే గంభీర్‌ను కోచ్‌గా టెస్టు ఫార్మాట్ నుంచి తప్పించాలని భావిస్తోంది. గంభీర్ స్థానంలో ఎన్సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్‌ను నియమించాలని యోచిస్తోంది. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో భారత్ విఫలమైతే కోచ్‌తో పాటు సీనియర్ల ఆటగాళ్లపై వేటు విధించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం.

# గజన్‌ఫర్ స్పిన్ మంత్రజాలం

## బంగ్లాదేశ్ నడ్డి విరిచిన డేంజరస్ స్పిన్నర్..



శారజాలో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై అఫ్గానిస్తాన్ 92 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. 18 ఏళ్ల యువ క్రికెటర్ అల్లా గజన్‌ఫర్ 6 వికెట్లు పడగొట్టి ఈ విజయానికి కీలక పాత్ర పోషించాడు.

అతను కేవలం 6.3 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 6 వికెట్లు తీయడం విశేషం. అతని అద్భుత బౌలింగ్‌తో బంగ్లాదేశ్ మిడిల్ ఆర్డర్, లోవర్ ఆర్డర్ కుప్పకూలిపోయింది. అల్లా గజన్‌ఫర్ స్పిన్ మంత్రజాలం రెండు భాగాలుగా విడిపోయింది. కానీ అతని చివరి 2.3 ఓవర్లు బంగ్లాదేశ్‌కు కష్టకాలం మొదలుపెట్టాయి. ఈ 14 బంతుల్లో అతను 5 వికెట్లు పడగొట్టడంతో బంగ్లాదేశ్ 132/3 నుంచి కేవలం 143 పరుగులకు ఆలౌటైంది. ఈ అనూహ్య పతనంలో బంగ్లాదేశ్ చివరి 7 వికెట్లను కేవలం 4 ఓవర్లలో 11 పరుగులకు కోల్పోయింది. అల్లా గజన్‌ఫర్ అద్భుత ప్రదర్శనతో అఫ్గానిస్తాన్ అద్భుత విజయాన్ని సాధించింది. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య వన్డే మ్యాచ్‌లో అల్లాహ్ ఘజనఫర్ యువ ఆఫ్‌స్పిన్నర్ అద్భుతమైన ప్రదర్శనకు అందరూ ఆశ్చర్యపోయారు. ఆయన తీసిన 6 వికెట్లు అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన వన్డే మ్యాచ్‌ల చరిత్రలో ఒక కొత్త రికార్డు. ఇంతకు ముందు ఈ రికార్డు బంగ్లాదేశ్‌కు చెందిన షకిబ్ అల్ హసన్ పేరిట ఉంది. ఆయన 2019 వరల్డ్ కప్‌లో సౌతాంప్టన్‌లో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్లు తీసి ఈ రికార్డును సృష్టించారు. అఫ్గానిస్తాన్ తరఫున మొహమ్మద్ నబి బంగ్లాదేశ్‌కు చెందిన నజ్ముల్ హొస్సెయిన్ షాంటోను 47 పరుగులకు అవుట్ చేసిన తర్వాత, అల్లాహ్ ఘజనఫర్ బౌలింగ్‌కు వచ్చారు. ఆయన వెంటనే మెహిదీ హసన్‌ను అవుట్ చేసి బంగ్లాదేశ్ జట్టుపై ఒత్తిడి పెంచారు. ఆ తర్వాత ఆయన ముష్ఫిఖుర్ రహీమ్‌ను స్టంపింగ్ ద్వారా, రిషాద్ హొస్సెయిన్‌ను ఎల్బీడబ్ల్యూగా, తస్కిన్ అహ్మద్‌ను గోల్డెన్ డక్‌గా అవుట్ చేసి బంగ్లాదేశ్ జట్టును కుంగదీశారు. చివరగా షరీఫుల్ ఇస్లాంను అవుట్ చేసి తన వికెట్ల సంఖ్యను ఆరుకు చేర్చారు. అల్లాహ్ ఘజనఫర్ అఫ్గానిస్తాన్ క్రికెట్ జట్టుకు ఒక కొత్త ఆశగా మారుతున్నాడు. ఎత్తైన శరీరం, కుడి చేతితో విసరే ఆఫ్‌స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యేకత కలిగిన అల్లా గజన్‌ఫర్, 2024 మార్చిలో అయర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. ఆరు మ్యాచ్‌లలో 10 వికెట్లు తీశాడు. బంగ్లాదేశ్‌పై తాను చేసిన అద్భుత ప్రదర్శన అతని కెరీర్‌లో ఒక మలుపు. అతను అఫ్గానిస్తాన్ క్రికెట్ జట్టు భవిష్యత్‌లో టాలెంటెడ్ స్టార్ గా మారే అవకాశం ఉంది.

# అవును నిజమే.. భయపడ్డా!



తొడ కండరాల గాయం నుంచి కోలుకున్న ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ పునరాగమనం చేయబోతున్నాడు. రెండు నెలలకు పైగా జట్టుకు దూరమైన ఈ డాషింగ్ బ్యాటర్ వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌తో పునరాగమనం చేయనున్నాడు. కరీబియన్ జట్టుతో తొలి టీ20కి ముందు బట్లర్ మాట్లాడుతూ ఓ ఆసక్తికర విషయం పంచుకున్నాడు. టీ20 వరల్డ్ కప్ సెమీ ఫైనల్లో భారత జట్టు చేతిలో ఓటమి అనంతరం తనపై వేటు పడుతుందని, కెప్టెన్సీ కూడా పోతుందని భయపడ్డానని బట్లర్ అన్నాడు.'ఒకానొక దశలో బోర్డు, సెలెక్టర్లు నన్ను కెప్టెన్‌గా తప్పిస్తారేమోనని భయపడ్డాను. టీ20 వరల్డ్ కప్ ముగిశాక నాపై వేటు పడడం ఖాయం అనిపించింది. ఎందుకంటే.. ఇంగ్లండ్ వన్డే, టీ20 జట్టు వైఫల్యానికి కారణాలపై టీమ్ డైరెక్టర్ రాబిన్ కీ చాలా లోతుగా అధ్యయనం చేశాడు. ఆ సమయంలో నాకు భయం వేసింది. ఇంకేముంది నన్ను కెప్టెన్‌గా తొలగిస్తారు? అని మనసులో చాలా ఆందోళన చెందాను' అని బట్లర్ వివరించాడు. పొట్టి వరల్డ్ కప్ అనంతరం టీమ్ డైరెక్టర్ రాబిన్ కీతో చాలాసేపు మాట్లాడానని బట్లర్ చెప్పాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో ఇంగ్లండ్‌ను సమర్థంగా నడిపించగల కెప్టెన్ నేను అని, ఆ నమ్మకం నాకు ఉందని రోబికి తెలిపాను. అందుకు ఆయన కూడా అవును అన్నట్టు తలూపాడు. రాబోయే రోజుల్లో ఇంగ్లండ్‌ను విజయాల బాట పట్టించి.. పూర్వ వైభవం తీసుకురాగల సామర్థ్యం నాకుందని రాబిన్ అనుకున్నాడు' అని బట్లర్ వెల్లడించాడు. వెస్టిండీస్, ఇంగ్లండ్‌ల మధ్య ఐదు టీ20ల సిరీస్ నవంబర్ 10న మొదలవ్వనుంది.



# ఆస్ట్రేలియా చేతిలో భారత్‌కు మరో ఓటమి!

ఆస్ట్రేలియా పర్యటనను భారత్-ఏ జట్టు పేలవంగా ముగించింది. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన రెండో అనధికారిక టెస్టులోనూ ఓటమిపాలైంది. ఆరు వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. 168 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా నాలుగు వికెట్లు కోల్పోయి 47.5 ఓవర్లలో ఛేదించింది. సామ్ కొనస్టాస్ (73 నాటౌట్‌బీ 128 బంతుల్లో, 7 ఫోర్లు, 1 సిక్సర్), వెబ్‌స్టర్ (46 నాటౌట్‌బీ 66 బంతుల్లో, 6 ఫోర్లు) సత్తాచాటారు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ రెండు వికెట్లు, ముకేశ్ కుమార్, తనుష్ కొటియన్ తలో వికెట్ తీశారు. అయితే ఛేదనలో ఆస్ట్రేలియా తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు కోల్పోయింది. మార్కస్ హారిస్, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్‌లను ప్రసిధ్ కృష్ణ గోల్డెన్ డకౌట్ చేశాడు. కొద్దిసేపటికి ముకేశ్, తనుష్ కూడా వికెట్లు పడగొట్టడంతో ఆసీస్ 73 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. అయితే ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన వెబ్‌స్టర్‌తో కలిసి సామ్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. వీరిద్దరు సాధికారికంగా ఆడుతూ ఆసీస్‌ను విజయతీరాలకు చేర్చారు. అంతకుముందు 73/5 ఇవాళ ఆటను ఆరంభించిన భారత్-ఏ జట్టు 77.5 ఓవర్లలో 229 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (68బీ 122 బంతుల్లో, 5 ఫోర్లు) మరోసారి జట్టును ఆదుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో అర్ధశతకంతో సత్తాచాటాడు. తనుష్ కొటియన్ (44బీ 84 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్), ప్రసిధ్ కృష్ణ (29బీ 43 బంతుల్లో, 5 ఫోర్లు) కీలక పరుగులు చేశారు. కాగా, భారత్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (80) పోరాడాడు. నీజర్ నాలుగు వికెట్లు, వెబ్‌స్టర్ మూడు వికెట్లు తీశారు. ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 223 పరుగులు చేసింది. ప్రసిధ్ కృష్ణ నాలుగు వికెట్లు, ముకేశ్ కుమార్, ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లతో పడగొట్టారు. మార్కస్ హారిస్ (70) టాప్ స్కోరర్.

## 'హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించం': తేల్చేసిన పీసీబీ చీఫ్

ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీపై నెలకొన్న అనిశ్చితికి తెరపడడం లేదు. హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ జరుగనుందని, భారత జట్టు మ్యాచ్‌లకు దుబాయ్ వేదిక కానుందనే ప్రచారం జోరందుకుంది. దాంతో, చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఒకింత గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ స్పందించాడు. ఎట్టిపరిస్థితుల్లోనూ హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ జరిపేందుకు అంగీకరించబోమని నఖ్వీ తేల్చిపారేశాడు. అయితే.. ఈ విషయంపై మా బోర్డు సభ్యులతో నేను మాట్లాడాను. టోర్నీలో పాల్గొనేందుకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాత పూర్వకంగా మాకు సమర్పించాలి అని బీసీసీఐకి ఇప్పటికే మేము స్పష్టం చేశాం. ప్రస్తుతానికైతే హైబ్రిడ్ మోడల్‌పై ఎవరూ చర్చించడం లేదు. మేము హైబ్రిడ్ మోడల్‌కు అస్సలు అంగీకరించం. దుబాయ్‌లో టీమిండియా మ్యాచ్‌లు జరుగుతాయి అనే వార్త భారత మీడియా సృష్టి మాత్రమే. ఎందుకంటే.. ఇప్పటివరకూ అటు ఐసీసీ నుంచి గానీ ఇటు బీసీసీఐ నుంచిగానీ మాకు ఎలాంటి సమాచారం అందలేదు' అని నఖ్వీ తెలిపాడు.

# నూతన హమాలీ సంఘానికి సన్మానం

- హమాలీ కార్మికులందరికీ ఇన్సూరెన్స్ చేయిస్తాం
- డిసిసి అధికార ప్రతినిధి మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి

కడ్తాల్ నవంబర్ 09 (జనంసాక్షి) :
కడ్తాల్ మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన మండల హమాలి కార్యవర్గానికి డిసిసి అధికార ప్రతినిధి మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ విగ్రహం ఆవరణలో వారికి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హమాలి సంఘం సభ్యులకు తన సొంత డబ్బులతో ఇన్సూరెన్స్ చెపిస్తాననీ ఏ సమస్య



వచ్చినా మీకు నెను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. హమాలీ సంఘం మండల అధ్యక్షుడిగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా పెంటయ్య, ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య, పార్వతి, జనార్దన్, కృష్ణయ్య, బీ.జంగయ్య, కోశాధికారిగా వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా వెంకటేష్, జంగయ్య, సలహాదారులుగా రమేష్, మల్లేష్, పెంటయ్య, లింగయ్య, కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల్ మాజీ కోఆప్షన్ సభ్యులు జంగీర్ బాబా, రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు హన్మనాయక్, మాజీ వార్డు సభ్యులు మంకీ శ్రీను, రాయికంటి బీక్షాపతి, ముత్తి కృష్ణ, బోసు రవి, ఎర్రోళ్ల శ్రీకాంత్, క్యామ రాజేష్, కర్రోళ్ళ రమేష్, తుప్పరి మహేష్, సత్యం, వెంకటేష్, హమాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఖానాపురం హవేలీ సిపిఎం మండల మహాసభ

## తిరిగి కార్యదర్శిగా ఎన్నికైన దొంగల తిరుపతిరావు

ఖమ్మం టౌన్, (జనం సాక్షి):
ఖానాపూరం హవేలీ 8వ మండల మహాసభ సందర్భంగా 2005లో మణుగూరులో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభలకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆరుగురు అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన స్థూపాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆవిష్కరించారు. అనంతరం స్తూపం వద్ద పార్టీ జెండాని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గ వీటిసరళ ఆవిష్కరించారు అక్కడి నుండి ప్రదర్శనతో టేకులపల్లి గ్రామంలో జరిగిన మహాసభ ప్రాంగణానికి మహాసభ ప్రారంభ సూచకక పార్టీ జెండాని సీనియర్ నాయకులు పెద్ది నాగయ్య ఆవిష్కరించారు అనంతరంఅమర పోయిన శివరాం ప్రసాద్ నగర్ లో జరిగింది ప్రారంభ సభకు అధ్యక్ష వర్గంగా అమరబోయిన అంజని జట్ల ఆనందరావు కొంగరి నవీన్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు ఈ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాక నల్లధనం మొత్తం బయటికి తీస్తానని ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు జండన్ ఖాతా ద్వారా ఎకౌంట్లో వేస్తానన్నాడు రెండోసారి అధికారంలోకి వచ్చాక నల్లధనం వెలికితీయ పోక దేశ సంపదను దోచుకున్న బడా పెట్టుబడిదారులకు కాపాడే ప్రయత్నం చేశాడు మతం పేరుతో కల్లోలాలు సృష్టించి దేశంలో హిందూ మతోన్మాదాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయం చేస్తుంది అన్నారు మూడోసారి జరిగిన ఎన్నికల్లో అయోధ్యలో రామ్ మందిరం అడ్డం పెట్టుకొని ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు తిరస్కరించి అక్కడ బిజెపి అభ్యర్థిని ఓడించడం జరిగింది అన్నారు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఆరు గారెంటీలు అమలు చేస్తానని వాగ్దానం చేసింది కానీ చేసిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిగా అమలు చేయడంలో విఫలమైంది కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదు కులగరణ పేరుతో ప్రజల సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. అనంతరం కార్యదర్శి నివేదికను పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతరావు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు య శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు వై విక్రం జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య ఎర్ర శ్రీనివాసరావు రాళ్లపల్లి కృష్ణ బండారు రమేష్ పారుపల్లి ఝాన్సీ, నవీన్ రెడ్డి ఎంఏ జబ్బార్, స్థానిక నాయకులు పార్టీ మండల కమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ నూతన కమిటీని 20 మందిని ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా దొంగల తిరుపతిరావుని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో త్వరలో జరగబోయే డివిజన్ మహాసభకు 56 మంది ప్రతినిధులను ఎంపిక చేయడం జరిగింది.

# వెంకట్ రెడ్డి కాలనీలో అధికారుల హల్‌చల్

- నక్షలో లేని నాలాను కొత్తగా నిర్మిస్తామని దబాయింపు
- ప్రశ్నించిన పాపానికి హైడ్రాతో కూల్చివేస్తామని హెచ్చరికలు

శేరిలింగంపల్లి నవంబర్ 09 (జనంసాక్షి) :

*అధికారులంటే రాజ్యాంగబద్ధంగా పరిపాలనలో భాగస్వాములవుతూ అటు ప్రభుత్వానికి... ఇటు ప్రజలకు మధ్య సమన్వయాన్ని కుదిర్చే వారధిగా ఉండడం పరిపాటి. అయితే శేరిలింగంపల్లిలో అనాదిగా అధికారులు సొంత ఎజెండాతో ముందుకు వెళ్తూ అయినవారికి విస్తళ్లలో, కాని వారికి కంచాలలో అన్న నానుడిని తలపించేలా ప్రత్యేక విధివిధానాలను అవలంబిస్తుంటారనేది అందరికీ తెలిసిందే. కాగా 'ప్రత్యేక అధికారులు' విభాగంలో ప్రత్యేకించి జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులు ముందు వరసలో ఉండడం విశేషం.*





**వెంకట్ రెడ్డి కాలనీలో అధికారుల హల్‌చల్...**


శేరిలింగంపల్లి డివిజన్ పరిధి వెంకట్ రెడ్డి కాలనీలో శనివారం శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు హల్‌చల్ చేశారు. మధ్యాహ్నం సమయంలో కాలనీ పరిధిలోని సాయి కీర్తన, సాయి మెన్షన్ అపార్ట్మెంట్‌ల మధ్య నుండి ఉన్నఫలంగా నాలాను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అపార్ట్మెంట్ వాసులను పిలిచి చెప్పడంతో అవాక్కవ్వడం వారివంతయ్యింది. అకస్మాత్తుగా వచ్చి రెండు అపార్ట్మెంట్ల మధ్యలోనుండి నాలాను ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం హిటాచి వెహికల్ ను సైతం సిద్ధం చేసుకున్నామని ఇంజనీరింగ్ అధికారులు ఏఈ తదితరులు మరింత గట్టిగా స్పష్టం చేయడంతో బెంబేలెత్తిన ఫ్లాట్ల యజమానులు బిల్డర్ అపార్ట్మెంట్లను నిర్మించినప్పుడు అధికారికంగా తీసుకున్న ప్లాన్‌లో ఎక్కడ అంత విశాలమైన నాలా లేదని, ఇప్పుడెందుకు నాలాను నిర్మించాల్సిన అవసరం ఏర్పడిందని అధికారులను ప్రశ్నించడంతో అపార్ట్మెంట్ వాసులపై అంతెత్తు లేచిన అధికారులు మమ్మల్ని ప్రశ్నిస్తారా... జిహెచ్ఎంసి అధికారులను అడిగేంత ఉందా మీకు అంటూ ఆవేశానికి లోనయ్యారు. ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న తమ ఫ్లాట్‌లను, ప్రహరీ గోడను బలవంతంగా తొలగించి వర్షపు నీటి మళ్లింపు కోసం నాలాను నిర్మించడం ఏమిటని వారు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

**హైడ్రాను పిలిపించి కూల్చివేతలు చేయిస్తాం... హెచ్చరించిన అధికారులు**

తమ ప్రభుత్వ అధికారులమని, ఇక్కడ నాలాను ఏర్పాటు చేయాల్సిన విషయం మాకు తెలుసని, సహకరిస్తే కొద్ది మొత్తం మాత్రమే కూల్చివేయడం జరుగుతుందని... కాదు, కూడదంటే హైడ్రాకు ఫిర్యాదు చేసి రెండు అపార్ట్మెంట్లను కూల్చివేస్తామని హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని సాయి కీర్తన, సాయి మెన్షన్ అపార్ట్మెంట్ ఫ్లాట్ల ఓనర్లు వాపోతున్నారు. వర్షపు నీరు వెళ్లడానికి చిన్న సైజు నాలా ఉన్న మాట వాస్తవమేనని, దానిని నిర్మించుకోవడానికి తమకేమీ అభ్యంతరం లేదని, అపార్ట్మెంట్ల వెనకవైపు కొంత స్థలం ఉందని, వీలైతే ఇబ్బంది లేకుండా అటువైపు నుంచి వర్షపు నీరు వెళ్లడానికి జిహెచ్ఎంసి అధికారులు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని, కానీ బలవంతంగా అపార్ట్మెంట్ గోడలను బద్దలు కొట్టి నాలాను నిర్మిస్తాం, కాదంటే హైడ్రాను పిలిచి బిల్డింగులనే ఖతం చేస్తాం అనే స్థాయిలో బెదిరింపులకు దిగడం, కించపరిచే విధంగా మాట్లాడుతూ మనోభావాలను దెబ్బతీయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తు న్నారు. అధికారులు ఇరువైపులా సమన్యాయంగా వ్యవహరించాలని, ప్రజలకు మేలు చేకూర్చేలా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేస్తున్నారు.

# స్వయం శక్తితో జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు : ఎమ్మెల్యే అరికపూడి


శేరిలింగంపల్లి, నవంబర్ 09 (జనంసాక్షి) :
జీవితంలో ఎదగాలన్న తపన ఉంటే స్వయం శక్తితో సైతం ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధి కెఎస్ఆర్ ఎనక్లేవ్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వాష్ అండ్ గో కార్ డిటలింగ్ స్టూడియో ను శనివారం ఆయన మియాపూర్ ఏసిపి నర్సింహ రావుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా సరే జీవితంలో ఉన్నతంగా రాణించాలన్న కళ ఉన్నప్పుడు వ్యక్తిగతంగా ఒక నిర్దిష్ట ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలుచేసి విజయవంతం కావచ్చని, తద్వారా జీవితంలో అత్యున్నత శిఖరాలకు చేరుకోవడానికి ఆస్కారం లేకపోలేదని తెలిపారు. కష్టపడడం అలవాటు చేసుకుంటే అవకాశాలు వాటంతటవే పుట్టుకొస్తాయని, సమయానుకూలంగా ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళితే తప్పకుండా విజేతలుగా నిలిచి మరికొందరి జీవితాలకు ఉపాధిని కల్పించే వెలుగునివ్వచ్చని ఎమ్మెల్యే అరికపూడి అభిప్రాయపడ్డారు. ప్రస్తుత యువత సమాజంలో



విస్తృత ఉపాధి అవకాశాల ద్వారా ఉన్నత పౌరులుగా జీవితంలో స్థిరపడాలని, నలుగురికి ఆదర్శంగా నిలవడం లోని జీవిత పరమార్థం దాగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, కార్ షెడ్ వర్క్ షాప్ నిర్వహకులు సౌజన్య, నాయకులు అన్వర్ షరీఫ్, దాత్రి నాథ్ గౌడ్, కనికి రెడ్డి, ఖాజా, రామారావు, చంద్రశేఖర్, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# కుటుంబ సర్వేలో లోటు పాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్ గౌతం

శామీర్ పేట్ (జనంసాక్షి):
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమ రేటర్లు నిర్దేశిత ప్రొఫార్మాల నమోదులో కోడింగ్‌ను అత్యంత జాగరుకతతో నింపాలని, ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలలో ప్రత్యేకించి కోడింగ్ ను సూపర్ వైజర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని మేడ్చల్ మల్కాజిగిరి జల్లా కలెక్టర్ గౌతం పొట్రు అన్నారు. శనివారం నుండి ప్రారంభమైన ఇంటింటి సమగ్ర సర్వేలో భాగంగా శామీర్ పేట్ మండలంలోని ఆలియాబాదు, లాల్ గడి మలక్ పేట్‌లో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా



కలెక్టరు గౌతం మాట్లాడుతూ.. ఏవిధంగా ప్రొఫార్మాలను నింపుతు న్నారని ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రొఫార్మాలలో నిర్దేశించిన చోట పుస్తకంలో ఇచ్చిన విధంగా కోడింగ్‌లను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. మొదటిరోజు కాబట్టి కొంత నిదానంగా తప్పులు జరుగకుండా జాగ్రత్తగా ప్రొఫార్మాలను పూరించేలా ఎన్యుమరేటర్లకు సూచించాలని ఎంపిడిఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మమతాబాయి, కార్యదర్శులు, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
10 నవంబర్ 2024

# మాట తప్పిన ఇథనాల్ యాజమాన్యం

## గుట్టుచప్పుడు కాకుండా స్తంభాలు పాతే యత్నం

**చుట్టుపక్కల రైతులు చూసి గ్రామస్తులకు సమాచారం**

**వందలాది మంది చేరుకుని పనుల అడ్డగింత**

**ప్రజల సానుకూలత లేనిదే ప్రారంభించొద్దని తహసీల్దార్ ఆదేశాలు**

**సమస్యపై సీఎం రేవంత్ రెడ్డికి ఫ్యాక్స్ చేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**





**గద్వాల/రాజోలి, నవంబర్ 9 (జనంసాక్షి) :**

**ప్రజల నుంచి సానుకూలత వచ్చేవరకూ పనులు చేయబోమని చెప్పిన ఇథనాల్ ఫ్యాక్టరీ కంపెనీ మాటతప్పింది. ప్రజలు, రైతులు లేని సమయంలో గుట్టుచప్పుడు కాకుండా స్తంభాలు పాతడానికి ప్రయత్నించింది. చుట్టుపక్కల పొలాల్లోని రైతులు ఈ విషయాన్ని గమనించి గ్రామస్తులకు, ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సమితి సభ్యులకు చేరవేయడంతో హుటాహుటిన వందలాది మంది చేరుకుని పనులను అడ్డుకున్నారు. అధికారుల ఆదేశాలు ఉన్న తర్వాత పనులెలా ప్రారంభిస్తారని నిలదీశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమకు నష్టంచేసే ఈ ఇథనాల్ ఫ్యాక్టరీని ఇక్కడ నిర్మించరాదని తేల్చిచెప్పారు.**



జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పదుల సంఖ్యలో గ్రామాలు ఉద్యమం చేస్తున్న విషయం విధితమే. పెద్దఎత్తున ఎగిసిన వారి తిరుగుబాటు నేపథ్యంలో పనులు చేయబోమని చెప్తూనే ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కుటిల బుద్ధి బయటపెట్టుకుంది. గుట్టుచప్పుడు కాకుండా పోల్స్ పాతడానికి శనివారం అక్కడికి చేరుకుంది. స్థానిక రైతుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు, రైతులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. అక్కడికి తీసుకొచ్చిన వాహనాలకు అడ్డుగా నిలిచారు. రోడ్డుపైనే బైటాయించి ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేక నినాదాలు చేశారు. పనులు ఆపినట్టే ఆపి గుట్టుచప్పుడు కాకుండా మొదలు పెట్టేందుకు యత్నిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రాణాలైనా అడ్డుపెడతాం కానీ.. ఫ్యాక్టరీ పనులు ప్రారంభిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. దీంతో పెద్ద ధన్వాడ గ్రామంలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో రాజోలి మండల తహసీల్దార్ జోక్యం చేసుకుని ఫ్యాక్టరీ నిర్వాహకులకు ఫోన్ చేశారు. ప్రజల నుంచి సానుకూలత వచ్చేదాకా పనులు చేయవద్దని సూచించారు. లేదంటే కంపెనీకి ఉన్న అనుమతి పత్రాలు తీసుకురావాలన్నారు. ఈ విషయమై మొదట్లోనే తహసీల్దార్ సూచించినా ఇప్పటివరకు ఫ్యాక్టరీకి సంబంధించిన ఎలాంటి పత్రాలూ తీసుకురాకపోవడం పట్ల ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభిస్తున్న విషయం తెలుసుకుని రాజోలి, అయిజ మండలంలోని పలు గ్రామాలు మళ్లీ ఆందోళన బాటపట్టేందుకు సిద్ధమయ్యాయి.

### ఇథనాల్ ఫ్యాక్టరీపై సీఎం రేవంత్ రెడ్డికి ఫ్యాక్స్



పచ్చని పల్లెల్లో ఫ్యాక్టరీల పేరుతో చిచ్చుపెడితే చూస్తూ ఊరుకోమని అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు అన్నారు. పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మించనున్న ప్రదేశాన్ని ఆయన శనివారం ఉదయం పరిశీలించారు. రైతుల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మించడం వల్ల చుట్టూ పక్కల గ్రామాల్లో వాతావరణ మార్పులు చోటుచేసుకుంటాయని, ప్రజల ఆరోగ్య పరిస్థితుల్లో తేడాలొస్తాయని అన్నారు. ప్రజలు వద్దని ఇంత వ్యతిరేకత వస్తుంటే ఫ్యాక్టరీ ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. ఫ్యాక్టరీ నిర్మాణం, ప్రజా ఉద్యమం, గ్రామాల వ్యతిరేకతను తెలియచేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి ఫ్యాక్స్ పంపామని తెలిపారు. ఈ ఫ్యాక్టరీ వల్ల పెద్ద ధన్వాడ చుట్టుపక్కల గ్రామాలు ఇబ్బంది పడటమే కాకుండా, సమీపాన ఉన్న తుంగభద్ర నది కలుషితమై తాగునీరు కూడా కలుషితమవుతుందన్నారు. దీనివల్ల ప్రజలకు వివిధ రకాల ఇబ్బందులు ఎదురవుతాయని, ఇబ్బందులు కలిగితే చూస్తూ ఊరుకోమని, పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యేతో పాటుగా పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, నసనూర్, మాన్‌దొడ్డి, తుమ్మిళ్ల, తనగల, చిన్న తాండ్రపాడు, పచ్చర్ల, కేశవరం తదితర గ్రామాల రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## రేపు వేములవాడలో రంగవల్లి విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం

**వేములవాడ, నవంబర్ 9 (జనంసాక్షి) :** కామ్రేడ్ రంగవల్లి 25వ వర్ధంతి సందర్భంగా నవంబర్ 11న వేములవాడనంది కమాన్ వద్ద రంగవల్లి విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. న్యాయవాది, హక్కుల కార్యకర్త లక్ష్మీదేవి ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయాన్ని ప్రారంభించనున్నారు. లత అమరుల స్మృతి గీతాన్ని ఆవిష్కరించనున్నారు. ఆచార్య కట్టా భగవంతరెడ్డి, ఓయూ ప్రొఫెసర్ కాశీం స్మారకోపన్యాసాలు ఇవ్వనున్నారు. అనంతరం అరుణోదయ విమలక్క అధ్యక్షతన జరిగే విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవ సభలో స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు సందేశమిస్తారు. అలాగే అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పాటల కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం

**అమరావతి, నవంబర్9 (జనంసాక్షి) :** నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో రానున్న 36 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 2 రోజుల్లో పశ్చిమ దిశగా తమిళనాడు, శ్రీలంక తీరాల మీదుగా ఈ ఆవర్తనం కొనసాతుందని పేర్కొంది. ఈ ప్రభావంతో ఈ నెల 12, 13, 14 తేదీల్లో ఏపీలోని రాయలసీమ, దక్షిణకోస్తా జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు, మిగతా ప్రాంతాల్లో తేలిక పాటి జల్లులు కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# సీడ్స్, ఫెస్టిసైడ్స్ కల్తీదారులపై ఉక్కుపాదం మోపాలి

- రైతులకు ముఖ్యమైనవి నేల, నాణ్యమైన విత్తనాలు, సాగు నీరు, పెస్టీసైడ్స్, మార్కెటింగ్
- రైతులకు వ్యవసాయ అధికారులు అండగా నిలువాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి
- నూతనంగా రిక్రూట్ అయిన 143 మంది వ్యవసాయ అధికారుల శిక్షణ ముగింపు




**హైదరాబాద్, నవంబర్ 9 (జనంసాక్షి) :** విత్తనాలు, క్రిమిసంహారక మందులు కల్తీ చేసే కంపెనీలు, వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో జరిగిన నూతనంగా రిక్రూట్ అయిన వ్యవసాయ అధికారుల శిక్షణ ముగింపు సమావేశంలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రైతులకు ముఖ్యమైనవి సారవంతమైన నేల, నాణ్యమైన విత్తనాలు, సాగు నీరు, నాణ్యమైన క్రిమి సంహారక మందులు, మార్కెటింగ్ అని, వ్యవసాయ అధికారులు (ఏఓ) రైతులకు అండగా నిలవాలని సూచించారు. నేల సారం పెరిగేలా ఏ.ఓ. లు చర్యలు తీసుకోవాలని, అందుకు వర్మి కంపోస్టులో రైతులకు ప్రోత్సహించాలని చిన్నారెడ్డి తెలిపారు. వ్యవసాయం లేకుండా సంస్కృతి లేదని, వ్యవసాయం చేసే రైతులకు సేవా చేయడం అంటే భగవంతునికి చేసినట్లేనని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కూరగాయల కొరత ఉందని, కూరగాయలు, పండ్ల ఉత్పత్తుల కోసం కూడా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ లో పాల సరఫరా డిమాండ్ కు అనుగుణంగా లేవని, ప్రతి రోజూ ఒక లక్ష లీటర్ల పాల సరఫరా కొరత ఉందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. పాడి, పంటలపై వ్యవసాయ అధికారులు దృష్టిని పెట్టాలని చిన్నారెడ్డి ఏ.ఓ. లకు సూచించారు. వర్షాభావ ప్రాంతాల్లో వాటర్ షెడ్ కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించాలని కూడా ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న వ్యవసాయ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలని చిన్నారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండ రెడ్డి, సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ విభాగము హెడ్ కెప్టెన్ పాండురంగా రెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బీ. గోపి, శిక్షణ కోర్సు ఇన్చార్జి ఉషారాణి, వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ బొమ్మిరెడ్డి కృపాకర్ రెడ్డి, వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంత ఉన్నతాధికారి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారెడ్డితో ఏఈఓల భేటీ

**తరచూ సమ్మె సందర్భంగా భేటీకి ప్రాధాన్యత**

పని ఒత్తిడి, వ్యవసాయ ఉన్నతాధికారుల వైఖరి వల్ల ఇటీవల కొంత కాలంగా తరచూ సమ్మె బాట పడుతున్న వ్యవసాయ విస్తరణ అధికారుల ( ఏ.ఈ.ఓ ) సంఘం ప్రతినిధులు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి తో సమావేశమయ్యారు. శనివారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లోని ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ ఛాంబర్ లో చిన్నారెడ్డితో ఏ.ఈ.ఓ. లు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ప్రభుత్వంపై తమకు ఎలాంటి కోపతాపాలు లేవని, క్షేత్ర స్థాయిలో తమకు ఉన్న పని భారాన్ని అర్థం చేసుకుని, క్రాప్ డిజిటల్ సర్వే పనుల్లో మరొకరిని తమకు సహాయంగా నియమించాలని ఏ ఈ ఓ సంఘం ప్రతినిధులు చిన్నారెడ్డిని కోరారు. గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా స్వయం సహాయక సంఘాల ఉద్యోగిని క్రాప్ డిజిటల్ సర్వే పనులకు తమకు చేదోడుగా ఉండేలా చూడాలి అని ఏ ఈ ఓ లు చిన్నారెడ్డి ని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చిన్నారెడ్డి వారికి తెలిపారు. త్వరలో మరికొంత మంది ఏ ఈ ఓ లతో భేటీ అవుతామని, అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకు సాగుతామని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ భేటీలో వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ బొమిరెడ్డి కృపాకర్ రెడ్డి, వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంత ఉన్నతాధికారి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఏ ఈ ఓ సంఘం ప్రతినిధులు ఆనంద్, వెంకటేష్, రాజు, వెంకన్న, సురేష్, రాధమ్మ, రాజేశ్వరి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే

# దేశానికే ఆదర్శం

- ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టండి
- సర్వేకు సహకరించండి
- క్షేత్రస్థాయిలో సిబ్బంది వెంట స్థానిక నాయకులు ఉండి అనుమానాలను నివృత్తి చేయండి.
- 51వ డివిజన్లో ఇంటింటి సర్వే తీరును పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 09 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శమని, ఈ సర్వే వల్ల ప్రజల స్థితి గతులతో పాటు దామాషా ప్రకారం అన్ని రకాలుగా లబ్ది చేకూరే అవకాశం ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని 51వ డివిజన్ లో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వేపై ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. సూపర్ వైజర్లకు ఎన్యూమరేటర్లకు స్థానిక నాయకులు అందుబాటులో ఉండి ప్రతి పక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ సర్వేపై ప్రజలకు ఎలాంటి అపోహలు లేకుండా చూడాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి రాజకీయ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. సర్వేపై కొందరు చేసే దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దన్న సింగ్, ఎండి తాజోద్దీన్ , కుర్ర పోచయ్య, నిహాల్ అహ్మద్, కొట్టె ప్రభాకర్, కాంపెల్లి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ విద్యార్థికి రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో

# మాడ్యూల్ ఛాంపియస్ అవార్డు



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 09 (జనంసాక్షి) :** అబాకస్ వలన చాలా లాభాలు ఉన్నాయని, మేధస్సును పెంపొందించే గొప్ప ప్రక్రియగా పరిగణించడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థి అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గణితంలో అబాకస్ కు చాలా ప్రత్యేకత ఉన్నదని అబాకస్ ద్వారా గణితాన్ని చాలా సులభంగా నేర్చుకోవడమే కాకుండా దానిలో నైపుణ్యం పెంపొందించుకోవచ్చని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరు ప్రాథమిక దశ నుండి అబాకస్ నేర్చుకొని దానిలో ప్రావీణ్యం పొంది గణితంలో నిష్ణాతులు కావాలని సూచించారు. దేశ విదేశాల్లో సైతం అబాకస్ కు చాలా డిమాండ్ ఉందని తెలిపారు. విద్యార్థులకు గణిత శాస్త్రాన్ని సులభతరం చేయడానికి పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వారిని అబాకస్లో గొప్పగా తీర్చిదిద్దుతున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో హైదరాబాదులోని ప్రముఖ అబాకస్ అకాడమీ వారు నిర్వహించినటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బండారి. స్నితిక్, 6వ తరగతి అసమాన ప్రతిభతో మాడ్యూల్ ఛాంపియన్ గా గెలుపొందడం, అతి తక్కువ సమయంలో గొప్ప అవార్డు గెలుచుకున్న సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో చోరీ

**అపహరణకు గురైన సెల్‌ఫోన్**

**హైదరాబాద్, నవంబర్9 (జనంసాక్షి) :** మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో దొంగలు బీభత్సం సృష్టించారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిశ్రీధర్ బాబు ఉంటున్నారు. దీపావళి రోజున సెల్‌ఫోన్ చోరీకి గురైనట్లు గుర్తించారు. కాగా ఈ సంఘటనపై వెంటనే శ్రీధర్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన సెల్‌ఫోన్ వెతికి పెట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. మంత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి దగ్గరలో ఉండే సీసీ కెమెరాలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ చోరీ విషయం బయటకు రావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మంత్రికే రక్షణ లేకపోతే తమ పరిస్థితి ఏంటని పోలీసులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే నెల రోజుల క్రితం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో చోరీ జరగడంతో చర్చనీయాంశంగా మారింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ కలకలం రేపింది. ఇంటి వాచ్‌మన్ తన స్నేహితుడితో కలసి దొంగతనానికి పాల్పడి పారిపోగా.. పశ్చిమ బెంగాల్‌లో వారిని పట్టుకున్నారు.

## సమగ్ర సర్వేలో సిబ్బందికి చెడు అనుభవాలు

**ఎన్యుమరేటర్లపైకి కుక్కలు వదిలిన యజమాని**

**హైదరాబాద్, నవంబర్ 9 (జనంసాక్షి) :** కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న సిబ్బందిలో కొందరికి చెడు అనుభవాలు ఎదురవుతున్నాయి. కొందరు ఎన్యూమరేటర్లను ఇండ్లలోకి రాకుండా పలువురు దుర్భాషలాడుతున్నారు. ఐడీ కార్డులు లాక్కొని ఫొటోలు తీసుకుంటున్నారని వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించడం లేదంటున్నారు. ఇక హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఓ ఇంట్లో సర్వేకి వెళ్లిన మహిళా ఎన్యూమరేటర్లపై కుక్కలను వదిలారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అపురూప, రమ్యశ్రీ.. అరోరా కాలనీలో కుటుంబ వివరాలు నమోదుచేయడానికి ఓ ఇంట్లోకి వెళ్లారు. అయితే వారిని దుర్భాషలాడిన ఇంటి యజమాని, వారిపైకి కుక్కలను వదిలాడు. దీంతో భయాందోళనకు గురైనవారు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీనిపై విచారణ జరిపి సదరు యజమానిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370